
# సూర్య

జాతీయ తెలుగు దినపత్రిక

తెలుగు

CIRCLEATED IN KURNOOL HYDERABAD AMARAVATHI, TIRUPATI, SPSR NELLORE PRAKASHAM, YSR KADAPA, PRAKASAM,ANANTAPUR ,VIJAYAWADAGUNTUR ,VISAKHAPATNAM,EASTGODAVARI, | ఎడిటర్ : యన్.మహేశ్వరరెడ్డి | ఆదివారం 23 మార్చి, 2025 | సంపుటి : 04 / సంచిక : 50/ పేజీలు : 8 / వెల : రూ.5/-

డెత్ స్పాట్లుగా మారుతున్న సాగునీటి ప్రాజెక్టులు



## వర్గీకరణపై చంద్రబాబుకు, జగన్‌కు..
# ఆకాశానికి, భూమికి ఉన్నంత తేడా

: మందకృష్ణ మాదిగ

ఎస్సీ వర్గీకరణను మాజీ ముఖ్యమంత్రి జగన్ సమర్థిస్తున్నారో లేదో చెప్పాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ప్రశ్నించారు. వైకాపాలో మాలల ఆధిపత్యం కోసం మాదిగలను అణగదొక్కుతున్నారని ఆరోపించారు. మాజీ మంత్రి ఆదిమూలపు సురేశ్ మాటలే దీనికి నిదర్శనమన్నారు. ఎస్సీ వర్గీకరణలో చంద్రబాబు, జగన్‌కు ఆకాశానికి, భూమికి ఉన్నంత తేడా ఉందని వ్యాఖ్యానించారు.

2

## తెలంగాణ కమల దళపతిపై...
# కొనసాగుతన్న రచ్చ..

తెలంగాణ బీజేపీలో అధ్యక్ష పదవిపై గతంలో ఎన్నడూ లేనంత రచ్చ జరుగుతుంది. కొత్త అధ్యక్షుడి ఎంపిక కోసం జాతీయ నాయకత్వానికే కొన్ని కండీషన్స్ పెట్టారు కొందరు నేతలు. ప్రెసిడెంట్ ఎంపికలో హైకమాండ్ నిర్ణయమే ఫైనల్ అంటున్నారు మరికొందరు నేతలు. ప్రస్తుతం బీజేపీ అధ్యక్ష పదవి రేసులో ఈటల రాజేందర్, డీకే అరుణ, రాంచందర్ రావు పేర్లు బలంగా వినిపిస్తున్నాయి.



## ఆర్థిక శాఖపై చంద్రబాబు సమీక్ష..
# అధికారులకు కీలక సూచనలు

**కేంద్ర పథకాలు, ఢిల్లీ నుంచి రావాల్సిన నిధులపై అధికారులను అడిగి తెలుసుకున్నా సీఎం**

- కేంద్ర ప్రభుత్వ పరిధిలోని వివిధ శాఖల నుంచి రాష్ట్రానికి రావాల్సిన నిధులు వెంటనే వచ్చేలా కార్యాచరణ
- సకాలంలో నిధులు విడుదలయ్యేలా చూడాలి.. కేంద్ర పథకాలకు సంబంధించి 5 శాఖల నుంచి నిధులు రావాలి
- ఆర్థిక సంవత్సరం ముగిసేలోగా రాష్ట్రానికి నిధులు తెచ్చుకోవాలి

**అమరావతి :** ఆర్థిక శాఖపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. ఆర్థిక సంవత్సరం ముగుస్తున్నందున రాష్ట్ర ఆర్థిక స్థితిగతులపై సంబంధిత అధికారులతో సీఎం చర్చించారు. కేంద్ర పథకాలు, ఢిల్లీ నుంచి రావాల్సిన నిధులపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. కేంద్ర ప్రభుత్వ పరిధిలోని వివిధ శాఖల నుంచి రాష్ట్రానికి రావాల్సిన నిధులు వెంటనే వచ్చేలా కార్యాచరణ రూపొందించాలని అధికారులకు సూచించారు. సకాలంలో నిధులు విడుదలయ్యేలా చూడాలన్నారు. కేంద్ర పథకాలకు సంబంధించి 5 శాఖల నుంచి నిధులు రావాల్సి ఉందని ఈ సందర్భంగా అధికారులు సీఎం దృష్టికి తీసుకెళ్లారు. ఆర్థిక సంవత్సరం ముగిసేలోగా రాష్ట్రానికి నిధులు తెచ్చుకోవాలన్నారు.

## కర్నూలు జిల్లాలోని పూడిచర్లలో పంట కుంట నిర్మాణానికి
# పవన్ కళ్యాణ్ భూమి పూజ

**సభలో ప్రసంగిస్తుండగా ఫ్యాన్స్ చేసిన ఓజీ సౌండ్.. రీసౌండ్ ఇచ్చింది..**

- ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధిలో అగ్రగామిగా నిలబెట్టేందుకు ప్రయత్నిస్తున్నానని చెప్పారు పవన్ కల్యాణ్..
- ఒరిజినల్ గ్యాంగ్ స్టర్ కాదు.. డెవలప్‌మెంట్ గేర్‌లో ఏపీ ఎలా దూసుకుపోతుందో చూడాలి
- అభివృద్ధి కార్యక్రమాలపై తాను ఫోకస్ చేస్తుంటే.. ఫ్యాన్స్ ఇంకా ఓజీ మూడ్‌లోనే ఉండిపోవడం తనకు నచ్చలేదు
- పవన్ తన అభిమానుల మనసు నొచ్చుకోకుండా సున్నితంగా నవ్వుతూ తన మనసులోని మాట చెప్పారు
- మీతో పెట్టుకోలేం.. మీకో నమస్కారం అనేశారు పవన్ కల్యాణ్...

**సభలో ఓజీ ఓజీ అంటూ అభిమానుల అరుపులు.. పవన్ రెస్పాన్స్ ఇదే..**

మీకో దండం నాయనా.. మీకు నమస్కారం పెట్టడం తప్ప ఏం చేయలేకపోతున్నా అంటూ అభిమానులకు నవ్వుతూనే చురకలంటించారు డిప్యూటీ సీఎం పవన్. కర్నూలు జిల్లా ఓర్వకల్లు మండలం పూడిచర్ల గ్రామంలో ఈ సీన్ జరిగింది. పూర్తి వివరాలు తెలుసుకుందాం పదండి.. ..2వ పేజీలో

కర్నూలు జిల్లా పర్యటనలో పవన్ కల్యాణ్‌కు కాస్త ఇబ్బంది కలిగించారు ఆయన అభిమానులు. సమయం, సందర్భంతో పనిలేకుండా ఓజీ ఓజీ అని నినాదాలు చేశారు. పవన్ కల్యాణ్ కనిపిస్తే చాలు.. ఆయన అభిమానులకు పూనకాలొస్తాయి.. గతంలో పవన్.. పవన్ అని అరిచేవారు. ఓజీ సినిమా షూటింగ్ మొదలైనప్పటి నుంచి కల్యాణ్ ఎక్కడ కనిపించినా ఓజీ

# మీ ఫ్యాన్స్ నన్ను ర్యాగింగ్ చేశారు

**: ఎంపీ బైరెడ్డి శబరి వ్యాఖ్యలకు పవన్ నవ్వులు**

- తాను ఎంబీబీఎస్ చదివే రోజుల్లో పవన్ ఫ్యాన్స్ తనను ర్యాగింగ్ చేశారు
- ఆమె మాటలకు వేదికపైనున్న పవన్ సైతం చిరునవ్వులు చిందించారు
- పంట కుంటల భూమి పూజ కోసం డిప్యూటీ సీఎం కర్నూలు జిల్లా ఓర్వకల్లు మండలం పూడిచర్లలో పర్యటన

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అభిమానులపై నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తాను ఎంబీబీఎస్ చదివే రోజుల్లో పవన్ ఫ్యాన్స్ తనను ర్యాగింగ్ చేశారని సరదాగా వ్యాఖ్యానించారు. ఆమె మాటలకు వేదికపైనున్న పవన్ సైతం చిరునవ్వులు చిందించారు. పంట కుంటల భూమి పూజ కోసం డిప్యూటీ సీఎం కర్నూలు జిల్లా ఓర్వకల్లు మండలం పూడిచర్లలో పర్యటించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో పవన్ ఎదుట బైరెడ్డి శబరి గతాన్ని గుర్తు చేసుకున్నారు. జన సైనికులు నిజంగా చాలా గట్టివారని పవన్ అన్నారు. వారు తెగించి పని చేసి కూటమికి అఖండ



విజయాన్ని అందించారని ఆయన సమాధానం ఇచ్చారు.



## జైలు నుంచి విడుదలైన
# పోసాని కృష్ణమురళి

**గుంటూరు:** వైకాపా నేత, సినీ నటుడు పోసాని కృష్ణ మురళి గుంటూరు జిల్లా జైలు నుంచి విడుదల య్యారు. పోసాని కృష్ణమురళికి ..2వ పేజీలో




## 357 బెట్టింగ్ యాప్స్, వెబ్‌సైట్స్
# నిలిపివేసిన DGGI..

**ఇటు సన్నీ యాదవ్‌పై లుకౌట్ నోటీస్**

జనం ప్రాణాలతో చెలగాటమా? ఇంత మంది చావులకు కారణమవుతారా? అంటూ బెట్టింగ్ యాప్స్‌పై కేంద్రం సీరియస్ అయ్యింది. ఆన్‌లైన్ మనీ గేమింగ్ ప్లాట్‌ఫామ్స్‌ను బ్లాక్ చేసింది. మరోవైపు బయ్యా సన్నీ యాదవ్ సూర్యాపేట పోలీసులు లుక్ ఔట్ సర్క్యులర్ జారీ చేశారు. ఇదంతా ఇలా జరుగుతుండగానే కరీంనగర్‌లో మరో విషాదం చోటుచేసుకుంది.

బెట్టింగ్ యాప్స్.. గల్లీ టు ఢిల్లీ దడ పుట్టిస్తున్నాయి. పెట్టుబడులు పెట్టండి అంటూ యాడ్స్ ఇచ్చి సెలబ్రిటీలు డబ్బులు సంపాదిస్తుంటే ఈ యాప్స్ మాత్రం అనేక కుటుంబాల్లో విషాదం నింపుతున్నాయి. ఈ క్రమంలో కేంద్రం చర్యలకు దిగింది. ఆన్‌లైన్ మనీ గేమింగ్ యాప్స్, వెబ్‌సైట్స్‌పై కొరడా ఝులిపించింది. ఆన్‌లైన్ మనీ గేమింగ్ ప్లాట్‌ఫామ్స్‌ను బ్లాక్ చేసింది డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ జీఎస్టీ ఇంటెలిజెన్స్-DGGI. చట్టవిరుద్ధమైన, ఆఫ్‌షోర్ ఆన్‌లైన్ మనీ గేమింగ్ ఎంటిటీల 357 వెబ్‌సైట్‌లు, %ఖ=ా%లను నిషేధించింది. గేమింగ్ సంస్థలకు చెందిన 2,400 బ్యాంక్ ఖాతాలను సీజ్ చేసి 126 కోట్ల రూపాయలను ఫ్రీజ్ చేసింది. అదే సమయంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించింది, ఆఫ్‌షోర్ ఆన్‌లైన్ మనీ గేమింగ్ ప్లాట్‌ఫామ్స్ వాడొద్దని హెచ్చరించింది. గేమింగ్ ప్లాట్‌ఫామ్స్‌తో లింక్ చేసి ఉన్న 166 మ్యూల్ ఖాతాలను బ్లాక్ చేసింది, ఇప్పటి ..2వ పేజీలో

## ప్రజలకు ఉపాధి, ఆర్థిక స్థిరత్వం కల్పించాలనేది...
# కూటమి ప్రభుత్వం లక్ష్యం..!!

**గత ప్రభుత్వంలో గ్రామ పంచాయతీలను పట్టించుకున్న పాపాన పోలేదు**

- కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అన్ని వ్యవస్థలను పటిష్ఠం చేస్తున్నాం
- సీఎం చంద్రబాబు నాయకత్వానికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు
- జిల్లా పూడిచర్లలో పంట కుంట నిర్మాణానికి పవన్ భూమిపూజ
- రాష్ట్ర వ్యాప్తంగా 1.55 లక్షల పంట కుంటల నిర్మాణానికి శ్రీకారం చుట్టాం
- బలమైన, అనుభవజ్ఞులైన సీఎం ఉండబట్టే పల్లె పండుగ విజయవంతమైంది
- "గెలుపులోనే మనుషులను లెక్కించం.. కష్ట సమయంలోనూ ఎలా ఉన్నారనే చూస్తాం
- కష్ట సమయంలో బలంగా నిలబడినందునే విజయం సాధించాం
- ఈ విజయం రాష్ట్ర ప్రజలు, యువత, మహిళలకు దక్కుతుంది
- కర్నూలు జిల్లాలో రూ.75 కోట్లతో 117 కిలోమీటర్ల సీసీ రోడ్ల నిర్మాణం చేశాం
- జాతీయ ఉపాధిహామీ పథకంలో భాగంగా 98 శాతం రోడ్ల నిర్మాణం పూర్తయింది
- నీటిని నిల్వ చేసుకోగలిగితే ఎలాంటి సమస్య ఉండదు
- వర్షాలు రాగానే పంట కుంటలు నిండేలా ప్రణాళికలు చేస్తాం
- గత ప్రభుత్వంలో గ్రామ పంచాయతీలను పట్టించుకున్న పాపాన పోలేదు
- కూటమి ప్రభుత్వ హయాంలో ఉపాధి హామీ కింద సొంత గ్రామాల్లోనే పనులు కల్పించాం
- ఉపాధిహామీ కింద ఇప్పటి వరకు రూ.9,597 కోట్లు ఖర్చు చేశాం
- వంద మందికిపైగా నివసిస్తున్న గిరిజన గ్రామాల్లో రహదారి సౌకర్యం కల్పించాం
- విద్యుత్, తాగునీరు వంటి మౌలిక వసతులకు నిధులు కేటాయించాం
- ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్


..2వ పేజీలో



**పూడిచర్ల:** సీఎం చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అన్ని వ్యవస్థలను పటిష్ఠం చేస్తున్నామని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. ఆయన నాయకత్వానికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలిపారు. కర్నూలు జిల్లా పూడిచర్లలో పంట కుంట నిర్మాణానికి పవన్ భూమిపూజ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 1.55 లక్షల పంట కుంటల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. బలమైన, అనుభవజ్ఞులైన సీఎం ఉండబట్టే పల్లె పండుగ విజయవంతమైందన్నారు. "గెలుపులోనే మనుషులను లెక్కించం.. కష్ట సమయంలోనూ ఎలా ఉన్నారనే చూస్తాం. కష్ట సమయంలో బలంగా నిలబడినందునే విజయం సాధించాం. ఈ విజయం రాష్ట్ర ప్రజలు, యువత, మహిళలకు దక్కుతుంది. కర్నూలు జిల్లాలో రూ.75 కోట్లతో 117 కిలోమీటర్ల సీసీ రోడ్ల నిర్మాణం చేశాం. జాతీయ ఉపాధిహామీ పథకంలో భాగంగా 98 శాతం రోడ్ల నిర్మాణం

# 357 బెట్టింగ్ యాప్స్, వెబ్‌సైట్స్ నిలిపివేసిన DGGI..

**(మొదటిపేజి తరువాయి)** వరకు ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేశాం, విచారణ కొనసాగుతుందని DGGI ప్రకటించింది. ఇదిలా ఉంటే బెట్టింగ్ యాప్ ప్రమోషన్ల కేసులో సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెర్ బయ్యా సన్నీ యాదవ్‌పై పోలీసులు లుక్ ఔట్ సర్క్యులర్ జారీ చేశారు. సన్నీ యాదవ్‌పై ఈ నెల 5న సూర్యాపేట జిల్లా నూతనకల్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. సన్నీ యాదవ్ వాఘా సరిహద్దు నుంచి పాకిస్తాన్ వెళ్లినట్లుగా అనుమానిస్తున్నారు. ఏ మార్గంలో ఇండియాకి వచ్చినా సన్నీని అరెస్ట్ చేస్తామని సూర్యాపేట డీఎస్పీ ప్రకటించారు. ఈ పరిణామాల క్రమంలో సన్నీ యాదవ్ హైకోర్టును ఆశ్రయించాడు. నూతనకల్ పీఎస్‌లో నమోదైన కేసులో ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని పిటిషన్ దాఖలు చేశాడు. ఆన్‌లైన్ గేమ్స్‌పై ఇంత చర్చ జరుగుతుండగానే కరీంనగర్ జిల్లాలో మరో విషాదం




చోటుచేసుకుంది. గేమ్స్ ఆడి అప్పుల పాలైన బీటెక్ విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నాడు. తిమ్మాపూర్ మండలం మన్నెంపల్లి గ్రామానికి చెందిన నిఖిల్ రావు హైదరాబాద్‌లో బీటెక్ చదువుతున్నాడు. ఆన్‌లైన్ గేమ్స్‌కు బానిసైన నిఖిల్ అప్పులు చేశాడు. గతంలో ఈ గేమ్స్ ఆడి పెద్ద మొత్తంలో నష్టపోతే తల్లిదండ్రులు హెచ్చరించారు. అయినా నిఖిల్‌లో మార్పు రాలేదు. మరోసారి పేరెంట్స్ దగ్గర ముఖం చెల్లదని గ్రహించిన నిఖిల్ వ్యవసాయ బావిలో పడి ఆత్మహత్య చేసుకున్నాడు. బిడ్డను కోల్పోయిన తల్లిదండ్రులు కన్నీటి పర్యంతమవుతున్నారు. మరోవైపు బెట్టింగ్ యాప్ ప్రోత్సహిస్తున్న వారిపై జనసేన విద్యార్థి విభాగం ఓయు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. జబర్దస్త్ వర్ష, హర్ష సాయిపై కంప్లైంట్ చేసింది. బెట్టింగ్ యాప్‌లతో చావులకు కారణమైన వారిపై చట్ట రీత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసింది.

### ప్రజలకు ఉపాధి, ఆర్థిక స్థిరత్వం కల్పించాలనేది

## కూటమి ప్రభుత్వం లక్ష్యం

**(మొదటిపేజి తరువాయి)** పూర్తయింది. నీటిని నిల్వ చేసుకోగలిగితే ఎలాంటి సమస్య ఉండదు. వర్షాలు రాగానే పంట కుంటలు నిండేలా ప్రణాళికలు చేస్తాం. గత ప్రభుత్వంలో గ్రామ పంచాయతీలను పట్టించుకున్న పాపాన పోలేదు. వాటిని పూర్తిగా నిర్వీర్యం చేశారు. కూటమి ప్రభుత్వ హయాంలో ఉపాధి హామీ కింద సొంత గ్రామాల్లోనే పనులు కల్పించాం. ఉపాధిహామీ కింద ఇప్పటి వరకు రూ.9,597 కోట్లు ఖర్చు చేశాం. ప్రజలకు ఉపాధి, ఆర్థిక స్థిరత్వం కల్పించాలనేది కూటమి ప్రభుత్వం లక్ష్యం. వంద మందికిపైగా నివసిస్తున్న గిరిజన గ్రామాల్లో రహదారి సౌకర్యం కల్పించాం. విద్యుత్, తాగునీరు వంటి మౌలిక వసతులకు నిధులు కేటాయించాం" అని పవన్ అన్నారు.

### కర్నూలు జిల్లాలోని పూడిచర్లలో పంట కుంట నిర్మాణానికి

## పవన్ కళ్యాణ్ భూమి పూజ

**(మొదటిపేజి తరువాయి)** ఓజీ అంటూ హోరెత్తిస్తున్నారు అభిమానులు. కర్నూలు జిల్లాలోని పూడిచర్లలో పంట కుంట నిర్మాణానికి పవన్ కళ్యాణ్ భూమి పూజ చేశారు. అనంతరం సభలో ప్రసంగిస్తుండగా ఫ్యాన్స్ చేసిన ఓజీ సౌండ్.. రీసౌండ్ ఇచ్చింది. తాను డిప్యూటీ సీఎంను అని.. ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధిలో అగ్రగామిగా నిలబెట్టేందుకు ప్రయత్నిస్తున్నానని చెప్పారు పవన్ కళ్యాణ్. ఒరిజినల్ గ్యాంగ్ స్టర్ కాదు.. డెవలప్‌మెంట్ గేర్‌లో ఏపీ ఎలా దూసుకుపోతుందో చూడాలన్నారు ఉప ముఖ్యమంత్రి. తనకు ఇంతటి విజయాన్ని అందించినందుకు ధన్యవాదాలు చెబుతూనే.. రాష్ట్ర భవిష్యత్ ప్రధానం అన్న సూచన చేశారు. అభివృద్ధి కార్యక్రమాలపై తాను ఫోకస్ చేస్తుంటే.. ఫ్యాన్స్ ఇంకా ఓజీ మూడ్‌లోనే ఉండిపోవడం తనకు నచ్చలేదన్నారు పవన్. అయితే పవన్ తన అభిమానుల మనసు నొచ్చుకోకుండా సున్నితంగా నవ్వుతూ తన మనసులోని మాట చెప్పారు పవన్. మీతో పెట్టుకోలేం.. మీకో నమస్కారం అనేశారు పవన్ కళ్యాణ్.

### జైలు నుంచి విడుదలైన

## పోసాని కృష్ణమురళి

**(మొదటిపేజి తరువాయి)** షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేస్తూ గుంటూరు ఆరో అదనపు జూనియర్ సివిల్ కోర్టు ఇన్‌ఛార్జి జడ్జి జి.స్పందన శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే గుంటూరు జిల్లా జైలు నుంచి అధికారులు



పోసానిని విడుదల చేశారు. సీఎం చంద్రబాబు ఫొటోలను మార్ఫింగ్ చేసి, ఆయనతో పాటు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌ను కూడా దుర్భాషలాడుతూ పోసాని గతంలో తీవ్ర వ్యాఖ్యలు చేశారు. దీనిపై సీఐడీ పోలీసులు ఆయనపై క్రిమినల్ కేసు నమోదు చేశారు. కర్నూలు జైలు నుంచి పీటీ వారెంట్‌పై తీసుకువచ్చి గుంటూరు కోర్టులో హాజరుపరచగా న్యాయమూర్తి రిమాండ్ విధించారు. అప్పటి నుంచి ఇక్కడి జిల్లా జైల్లో ఉన్న పోసాని పిటిషన్ దాఖలు చేయడంతో జడ్జి బెయిల్ మంజూరు చేశారు. రూ.2 లక్షల విలువతో ఇద్దరు వ్యక్తులు జామీను ఇవ్వాలని, జైలు నుంచి విడుదలైన అనంతరం దేశం విడిచి వెళ్లరాదని, కేసు గురించి ఎక్కడా ప్రకటనలు చేయరాదని షరతులు విధించారు. నాలుగు వారాలపాటు ప్రతి మంగళ, గురువారాల్లో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల్లోపు మంగళగిరిలోని సీఐడీ పోలీస్టేషన్‌లో హాజరుకావాలని తెలిపారు. సాక్షులపై ఎలాంటి ప్రభావం చూపరాదని, కేసు దర్యాప్తునకు సహకరించాలని ఆదేశించారు.

### తీవ్ర విషాదం.. పదో తరగతి పరీక్ష రాసేందుకు వెళ్లి

## ప్రాణాలు విడిచిన విద్యార్థి

**గచ్చిబౌలి నుంచి లింగపల్లి వైపు వెళ్తుండగా.. ఫ్లై ఓవర్ పై ప్రమాదవశాత్తు ఆర్టీసీ డబుల్ డెక్కర్ బస్ కింద పడిపోయారు. ఆ సమయంలో ప్రభాతి ఛత్రియ మీది నుంచి ఆర్టీసీ డబుల్ డెక్కర్ బస్సు వెళ్లింది. దీంతో విద్యార్థిని ప్రభాతి అక్కడికక్కడే తుదిశ్వాస విడిచింది. కాగా.. విద్యార్థిని సోదరుడు సుమన్‌కు తీవ్ర గాయాలయ్యాయి. ఇది గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు.**

హైదరాబాద్ నగరంలో తీవ్ర విషాద ఘటన చోటుచేసుకుంది. టెన్త్ క్లాస్ ఎగ్జామ్ రాసి ఇంటికి వెళ్తున్న విద్యార్థిని బస్సు చక్రాల కింద పడి స్పాట్‌లోనే దుర్మరణం పాలైంది.




గచ్చిబౌలి ఫ్లైఓవర్ మీద ఈ ఘటన జరిగింది. తెలంగాణలో మార్చి 21వ తేదీ నుంచి టెన్త్ ఎగ్జామ్స్ మొదలయ్యాయి. మార్చి 22, శనివారం సెకండ్ లాంగ్వేజ్ పరీక్ష షెడ్యూల్ ఉంది. %చీ+ూ% కాలనీలో నివాసం ఉంటున్న ప్రభాతి ఛత్రియ అనే పదో తరగతి విద్యార్థిని ఎగ్జామ్ ముగిసిన అనంతరం.. తన అన్న సుమన్ ఛత్రియతో కలిసి బైక్ ఇంటికి బయలుదేరింది. గచ్చిబౌలి నుంచి లింగపల్లి వైపు వెళ్తుండగా.. ఫ్లై ఓవర్ పై ప్రమాదవశాత్తు ఆర్టీసీ డబుల్ డెక్కర్ బస్ కింద పడిపోయారు. ఆ సమయంలో ప్రభాతి ఛత్రియ మీది నుంచి ఆర్టీసీ డబుల్ డెక్కర్ బస్సు వెళ్లింది. దీంతో విద్యార్థిని ప్రభాతి అక్కడికక్కడే తుదిశ్వాస విడిచింది. కాగా.. విద్యార్థిని సోదరుడు సుమన్‌కు తీవ్ర గాయాలయ్యాయి. ఇది గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. విద్యార్థిని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించిన పోలీసులు, గాయపడ్డ సుమన్‌ను సమీప ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదంతో అక్కడ భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది. సమాచారం తెలుసుకున్న పోలీసులు ట్రాఫిక్ క్లియర్ చేశారు. గాయపడిన సుమన్ ఛత్రియ పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. కళ్ల ముందే కూతురు మరణాన్ని తట్టుకోలేక కుటుంబ సభ్యుల తీవ్రంగా రోదిస్తున్నారు. ప్రభాతి ఛత్రియ డెడ్ బాడీని అక్కడి నుంచి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు రాయదుర్గం పోలీసులు. ఈ ప్రమాదానికి గల కారణాలు పూర్తిగా తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నారు పోలీసులు.

### వైకాపా కార్యకర్త పవన్‌కుమార్‌ను ప్రశ్నించిన

## పులివెందుల పోలీసులు


**పులివెందుల:** వైకాపా కార్యకర్త పవన్‌కుమార్‌ను పులివెందుల పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. శనివారం మధ్యాహ్నం నుంచి కడప సైబర్ క్రైం పీఎస్‌లో అతడిని విచారించారు. అనంతరం కడప నుంచి పులివెందులకు తీసుకెళ్లారు. మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో రెండో నిందితుడిగా ఉన్న సునీల్ యాదవ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పవన్ సహా ఐదుగురిపై పులివెందుల పోలీసులు కేసు నమోదు చేశారు. ఇటీవల విడుదలైన 'హత్య' సినిమాలో తనను, తన తల్లిని అవమానించే విధంగా చూపించారని, వివేకాను హత్య చేసిన సన్నివేశాలను 'అవినాష్ అన్న యూత్' పేరుతో వాట్సప్ గ్రూప్‌లో వైరల్ చేస్తున్నారని పవన్‌కుమార్‌పై ఫిర్యాదు చేశాడు. ఈ క్రమంలోనే అతడిని పులివెందుల పోలీసులు అదుపులోకి తీసుకొని ప్రశ్నించారు.

### తెలంగాణ కమల దళపతిపై

# కొనసాగుతన్న రచ్చ..

**తెలంగాణ బీజేపీలో అధ్యక్ష పదవిపై గతంలో ఎన్నడూ లేనంత రచ్చ జరుగుతుంది. కొత్త అధ్యక్షుడి ఎంపిక కోసం జాతీయ నాయకత్వానికే కొన్ని కండీషన్స్ పెట్టారు కొందరు నేతలు. ప్రెసిడెంట్ ఎంపికలో హైకమాండ్ నిర్ణయమే ఫైనల్ అంటున్నారు మరికొందరు నేతలు. ప్రస్తుతం బీజేపీ అధ్యక్ష పదవి రేసులో ఈటల రాజేందర్, డీకే అరుణ, రాంచందర్ రావు పేర్లు బలంగా వినిపిస్తున్నాయి.**

తెలంగాణ భారతీయ జనతా పార్టీకి కొత్త అధ్యక్షుడి ఎంపికపై అధిష్టానం కసరత్తు చేస్తోంది. అయితే ఎలాంటివారిని అధ్యక్షుడిగా ఎంపిక చేయాలన్న విషయంపై జాతీయ నాయకత్వానికి కీలక సూచనలు చేశారు బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్. అధ్యక్షుడి ఎంపిక బాధ్యతను రాష్ట్ర కమిటీకి అప్పగించవద్దని గోషా మహల్ ఎమ్మెల్యే అన్నారు. అలా చేస్తే అధ్యక్షుడు రబ్బర్ స్టాంప్‌గానే ఉంటారన్నారు. అందుకే కేంద్ర కమిటీనే ప్రెసిడెంట్‌ను ఎంపికచేయాలని రాజాసింగ్ కోరారు. కొత్త అధ్యక్షుడు సీక్రెట్ మీటింగ్లు పెట్టొద్దన్నారు. ధర్మం కోసం పనిచేసేవారికి ప్రాధాన్యతనివ్వాలన్నారు. బీజేపీ అధ్యక్ష పదవిపై కేంద్రమంత్రి బండి సంజయ్ కీలక వ్యాఖ్యలు



చేశారు. తాను అధ్యక్ష పదవి రేసులో లేనన్నారు. ప్రెసిడెంట్ పదవి వస్తుందని తాను సోషల్ మీడియాలో ప్రచారం చేసుకోనన్నారు. పార్టీ అధ్యక్షుడి ఎంపిక విషయంలో కేంద్రం ఎలా వ్యవహరిస్తుందో.. కార్యకర్తలు ఎలా ఉండాలో బండి సంజయ్ చెప్పారు. ఇదిలావుంటే, అధ్యక్షుడి ఎంపిక విషయంలో అధిష్టానం నిర్ణయమే ఫైనల్ అని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. గ్రూపులకు తావు లేకుండా అందరినీ కలుపుకుని పోయే నేత కోసం అధిష్టానం వడపోస్తుందని సమాచారం. ప్రస్తుతం బీజేపీ అధ్యక్ష పదవి రేసులో ఈటల రాజేందర్, డీకే అరుణ, రాంచందర్ రావు పేర్లు బలంగా వినిపిస్తున్నాయి. తాను రేసులో లేనని బండి సంజయ్ ప్రకటించడంతో మల్కాజిగిరి నేతల్లో ఒకరికి లైన్ క్లియర్ అయినట్టేనన్న ప్రచారం జరుగుతోంది. అయితే హైకమాండ్ లెక్కలు వేరే ఉంటాయంటున్నారు బీజేపీ నేతలు. రేసులో లేని నేతలకు సైతం పదవి దక్కే అవకాశం ఉందంటున్నారు. ఉగాది కల్లా కొత్త సారథి ఎవరో క్లారిటీ వస్తుందంటున్నారు కమలనాథులు.

### డెత్ స్పాట్లుగా మారుతున్న

## సాగునీటి ప్రాజెక్టులు

**సాగునీటి కోసం నిర్మించిన ప్రాజెక్టులు డెత్ స్పాట్లుగా మారుతున్నాయి. వీకెండ్స్‌లో అక్కడికు వెళ్లి నీటిలో దిగి, ప్రమాదవశాత్తూ కొంతమంది చనిపోతున్నారు. సెల్ఫీ పిచ్చి మరికొందరి ప్రాణాలు తీస్తోంది, ఇంకొందరు సూసైడ్ చేసుకుంటున్నారు. ఇలాంటి బడా రిజర్వాయర్ల దగ్గర తగిన జాగ్రత్తలు తీసుకోకపోవడంతో.. ప్రమాదాల సంఖ్య రోజురోజుకు పెరిగిపోతోంది.**

సిద్దిపేట జిల్లాలో నాలుగేళ్ల కిందట ప్రారంభించిన రంగనాయక సాగర్, కొండపోచమ్మ సాగర్ రిజర్వాయర్లలో తరచూ ఎదో ఒక ప్రమాదం జరుగుతోంది. ఈ నాలుగేళ్లలో



ఇప్పటివరకు 50 మందికి పైగా మృతి చెందారు. కొందరి విహార యాత్రలు, విషాద యాత్రలుగా ముగిస్తే, మరికొందరు పలు రకాల కారణాలతో ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. వీకెండ్‌లో ఇక్కడకు టూరిస్టులు ఎక్కువగా వస్తున్నప్పుడే ఇలాంటి ఘటనలు చోటు చేసుకుంటున్నాయి. కాళేశ్వరం ప్రాజక్టులో భాగంగా సిద్దిపేట శివార్లలోని చంద్లాపూర్ దగ్గర 3 టీఎంసీల సామర్థ్యంతో రంగనాయక సాగర్, మర్కుక్ మండల కేంద్రానికి సమీపంలో 15 టీఎంసీల సామర్థ్యంతో కొండపోచమ్మ సాగర్ రిజర్వాయర్లను నిర్మించారు. ఇవి హైదరాబాద్‌కు దగ్గరగా ఉండడంతో పాటు, రాజీవ్ రహదారికి సమీపాన ఉండడంతో వీటిని జనం ఎక్కువగా సందర్శిస్తున్నారు. రెండు నెలల క్రితం కొండపోచమ్మ సాగర్ ప్రాజెక్టులో హైదరాబాద్ కి చెందిన ఐదుగురు యువకులు మృతి చెందారు. వాళ్లు హైదరాబాద్ నుంచి బైక్స్‌పై వచ్చి ఇక్కడ గేట్ వేసి ఉండడంతో, రిజర్వాయర్ కట్టను దాటి నీళ్లున్న ప్రాంతానికి వెళ్లి మృత్యువాత పడ్డారు. రిజర్వాయర్ ప్రధాన మార్గంలో గేట్లను పెట్టినా, టూరిస్టులు వేరే మార్గాల గుండా వెళ్లి నీట మునిగిపోతున్నప్పుడు, వాళ్లను కాపాడే పరిస్థితి లేకుండా పోతోంది. ఇక రంగనాయక సాగర్ దగ్గర పరిస్థితి మరోలా ఉంది. రంగనాయక గుట్ట వెనుక వైపు ప్రాంతంలో నుంచి కొందరు నీటిలోకి దిగుతున్నారు. సెల్ఫీల పిచ్చితో కొందరు నీళ్లలోకి దిగి ప్రమాదాల బారిన పడుతున్నారు. మరికొందరికి ఇది సూసైడ్ స్పాట్‌గా మారిపోయింది. ఈ రిజర్వాయర్లలో ఎప్పుడూ నీళ్లు ఉండడంతో పాటు, లోపల పెద్ద పెద్ద గుంతలు ఉన్నాయి. ఆ విషయం తెలియక నీళ్లలో దిగినవాళ్లు మునిగిపోతున్నారు. వాళ్లను కాపాడడానికి వెళ్లినవాళ్లు కూడా మృత్యువాత పడుతున్నారు. ప్రమాదాల నివారణ కోసం ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేయడంతో పాటు రిజర్వాయర్ల చుట్టూ సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలంటున్నారు స్థానికులు. అలాగే గజ ఈతగాళ్లను కూడా అందుబాటులో ఉంచితే, ప్రమాదాలు చాలావరకు తగ్గుతాయంటున్నారు స్థానికులు.

### నూతన అక్రిడిటేషన్ పాలసీని

## వెంటనే ప్రకటించాలి

- ఎ.పి.యు.డబ్ల్యు.జే

**విజయవాడ మార్చి 22 సూర్య న్యూస్ :** జర్నలిస్టుల అక్రెడిటేషన్ నూతన విధానాన్ని ప్రభుత్వం వెంటనే ప్రకటించాలని ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ రాష్ట్ర కార్యవర్గ






సమావేశం డిమాండ్ చేసింది. విజయవాడ గాంధీనగర్ లోని ప్రెస్ క్లబ్ లో రాష్ట్ర కార్యవర్గ సమావేశం అధ్యక్షుడు ఐ.వి.సుబ్బారావు అధ్యక్షతన శనివారం జరిగింది.రాష్ట్రంలో జర్నలిస్టుల అక్రెడిటేషన్ మంజూరు విషయంలో జరుగుతున్న జాప్యంపై కార్యవర్గంలో చర్చ జరిగింది. పలు జిల్లాల ప్రతినిధులు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో నాలుగేళ్ల పాటు జర్నలిస్టులకు అక్రెడిటేషన్లు మంజూరు చేయలేదని, చివరికి అడ్డగోలు నిబంధనలతో జీవో జారీ చేసి , అర్హులైన సగం మందికి పైగా జర్నలిస్టులకు అక్రెడిటేషన్ నిరాకరించారని, జగన్ ప్రభుత్వం జారీ చేసిన జీవోని వెంటనే రద్దు చేయాలనీ డిమాండ్ చేశారు. అర్హులందరికీ అక్రెడిటేషన్ మంజూరయ్యేలా నూతన విధానాన్ని రూపొందించాలని వారు కోరారు. వెంటనే నూతన అక్రెడిటేషన్ విధానాన్ని ప్రకటించాలని కోరుతూ ఏప్రిల్ 7 వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా కలెక్టర్లకు వినతి పత్రాలు ఇవ్వాలని కార్యవర్గం జిల్లా శాఖలకు పిలుపు ఇచ్చింది. శాసనసభ సమావేశాల కవరేజీకి కొన్ని మీడియా సంస్థల ప్రతినిధులకు అవకాశం ఇవ్వకపోవడం సమంజసం కాదని , అన్ని సంస్థలకు అవకాశం కల్పించాలని సభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడుకు ఎ.పి.యు.డబ్ల్యు.జే. రాష్ట్ర కార్యవర్గ సమావేశం విజ్ఞప్తి చేసింది. శాసనసభలో మీడియా సలహా కమిటీ కూడా ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేసింది. ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ రాష్ట్ర మహాసభలు ఏప్రిల్ చివరివారంలో ఒంగోలులో నిర్వహించాలని రాష్ట్ర కార్యవర్గం నిర్ణయించింది.అధ్యక్షత వహించిన ఐ.వి సుబ్బారావు మాట్లాడుతూ అక్రిడిటేషన్ల కోసం ఇప్పటివరకూ యూనియన్ నాయకత్వం చేసిన కృషిని వివరించారు. అక్రెడిటేషన్ల రెండో విడత పొడిగింపులో సిఎం చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రత్యేక చొరవ తీసుకున్నారని వారికి ధన్యవాదాలు తెలిపారు.అక్రెడిటేషన్ గడు వులు పొడిగింపుల వల్ల వందలాదిమంది కొత్త జర్నలిస్టులు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చర్చలో పాల్గొన్న పలువురు సభ్యులు రాష్ట్ర వ్యాప్త ఉద్యమాన్ని చేపట్టాలని సూచించారు. ఆ సూచన మేరకు ఏప్రిల్ 7 వ తేదీన రాష్ట్రవ్యాప్త ఉద్యమం చేయడానికి సమావేశం తీర్మానించింది. వివిధ జిల్లాలనుంచి వచ్చిన ప్రతినిధులు వారి జిల్లాల సమస్యలను వివరించారు.రాష్ట్ర అధ్యక్షుడు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుల ఎన్నికలకు సంబంధించిన నివేదికను రాష్ట్ర ఎన్నికల అధికారి డి. సోమసుందర్ కార్యవర్గానికి నివేదించారు.రాష్ట్ర కౌన్సిల్ లో ఖాళీగా ఉన్న స్థానాలకు ఆయా జిల్లా కమిటీలు సిఫార్సు చేసిన వారిని ఆమోదించే అధికారం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులకు అప్పగిస్తూ సమావేశం తీర్మానించింది. ఏజెన్సీ ప్రాంతాల్లో పనిచేస్తున్న జర్నలిస్టులకు ప్రత్యేక సమస్యలు ఉన్నాయని, వాటి పరిష్కారానికి యూనియన్ నాయకత్వం ప్రత్యేకంగా దృష్టి సారించాలని ఐజేయు జాతీయ కార్యవర్గ సభ్యులు నల్లి ధర్మారావు కోరారు. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షులు సుబ్బారావు స్పందిస్తూ, ముందుగా ఈ కార్యక్రమం అల్లూరి సీతారామరాజు జిల్లా నుంచి ప్రారంభిస్తామని ప్రకటించారు. ఇటీవల క్యూబా రాజధాని హవానా లోని హవానా యూనివర్సిటీలో జరిగిన అంతర్జాతీయ మీడియా సెమినార్ ఆహ్వానం మేరకు మన దేశ జర్నలిస్టుల తరుపున హాజరైన ఐజేయు అధ్యక్షులు కె శ్రీనివాసరెడ్డిని అభినందిస్తూ సమావేశం ఒక తీర్మానాన్ని ఆమోదించింది. యూనియన్ రాష్ట్ర మహాసభల్లోనే అనుబంధ సంఘాల ఎన్నికలు కూడా పూర్తి చేయాలని సమావేశం తీర్మానించింది.ఈ సమావేశంలో ఐజేయు జాతీయ కార్యదర్శి డి.సోమసుందర్, జాతీయ కార్యవర్గసభ్యులు ఆలపాటి సురేష్ కుమార్, డాక్టర్ ఎం. ప్రసాద్ , ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టుల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఏచూరి శివ, విజయవాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కే జయరాజ్, కార్యదర్శి డి.నాగరాజు, ఏపీయూడబ్ల్యూజే కృష్ణా అర్బన్ జిల్లా అధ్యక్షులు చావా రవి, కార్యదర్శి దారం వెంకటేశ్వరరావు, ఏపీయూడబ్ల్యూజే డిప్యూటీ జనరల్ సెక్రటరీ బి.అక్కులప్ప, రాష్ట్ర కార్యదర్శులు ఎ .జయప్రకాశ్, ఎం. శ్రీరామమూర్తి, పీ.వీ.ఎస్.వి. శివప్రసాదరావు , పి. రామసుబ్బారెడ్డి కోశాధికారి ఎ.వి.శ్రీనివాసరావు తదితరులు మాట్లాడారు.

### మార్చి 31 తేదీ లోపల ఇంటి పన్నులు కొళాయి

# పన్నులు చెల్లించండి

: కమిషనర్ ప్రసాద్ గౌడ్



**డోన్ మార్చి 22 సూర్య న్యూస్** పట్టణంలోని తమకు సంబంధించిన ఇంటి పన్నులు కొళాయి పన్నులు ఖాళీ స్థలాల పన్నులు డోన్ మున్సిపాలిటీ నందు ఈనెల 31వ తేదీ లోపల చెల్లించి రసీదును పొందాలని డోన్ మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ గౌడ్ తెలిపారు. ఈనెల 31వ తేదీ లోపల పన్నులు చెల్లించని వారి ఇంటి పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్ని పన్నులను సకాలంలో ప్రజలు చెల్లించి మున్సిపాలిటీకి సహకరించాలని తెలిపారు.ఎండ తీవ్రతలు అధికంగా ఉన్న దృష్ట్యా ప్రజలు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి మీడియా ద్వారా ప్రజలకు తెలియజేశారు.

### ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్సీ టెక్నాలజీ ఉపయోగాల పై

# అవగాహన కార్యక్రమం

**నెల్లూరు మార్చి 22 సూర్య న్యూస్** నగరంలో ఉన్న రావుస్ కాలేజీ లో ప్రపంచాన్ని ముందుకు నడిపిస్తున్న ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్సీ టెక్నాలజీ ఉపయోగాలను ఇతర కాలేజీ



విద్యార్థులు తో పాటు కలిపి రావుస్ కాలేజీలో ఉన్న విద్యార్థులకు పలు సలహాలు సూచనలు అందించే కార్యక్రమానికి ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్ ఆంధ్రప్రదేశ్ స్టేట్ చీఫ్ జనరల్ సెక్రటరీ డాక్టర్ ఎల్ ఎన్ షేక్ ఇంతియాజ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశ భవిష్యత్తు యువత చేతిలో ఉందన్నారు. తమ భవిష్యత్తు ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్సీ టెక్నాలజీ వల్ల కలిగి ఉపయోగాలు భవిష్యత్తును ముందుకు నడిపించేందుకు ఈ టెక్నాలజీ అన్ని విధాలుగా ఉపయోగపడుతుందని విద్యార్థులకు అవగాహన కల్పించారు . విద్యార్థులు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పై మక్కువ చూపాలన్నారు రానున్న రోజుల్లో టెక్నాలజీ మరింతగా విస్తృతం అవుతుందని పాత పద్ధతులు పోయి పూర్తి స్థాయిలో టెక్నాలజీ ని వాడుకునే అవసరాలు ఉంటాయన్నారు ఈ కార్యక్రమంలో రాహుస్ కాలేజ్ చైర్మన్ డాక్టర్ వై కోటేశ్వరరావు మేనేజింగ్ డైరెక్టర్ వై శివ సకిత్ సీఈఓ శివారెడ్డి ప్రిన్సిపల్ పి సుందర్ తోపాటు కాలేజీ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

### ఆలూరు ప్రజలు సమస్యలు

# పరిష్కరించండి

**ఆలూరు మర్చి 22 సూర్య న్యూస్ :** సిపిఎం పార్టీ ఆలూరులో ప్రజా సమస్యలు పరిష్కరించాలని ప్రజా చైతన్య యాత్రలో భాగంగా ఆలూరు లోని వడ్డే కాలనీ గోవర్ధన



టాకీస్ ఏరియా శ్రీరామ గుడి ఏరియా లలో పర్యటించి అక్కడ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా ఆయా కాలనీల ప్రజలు సిపిఎం పార్టీ నాయకులు పిఎస్ రాధాకృష్ణ పి హనుమంతు కె.పి నారాయణస్వామి లకు ప్రజలు తమ కాలనీ సమస్యలను చెప్పడం జరిగింది ఈ సందర్భంగా వారు కాలనీ ప్రజలతో మాట్లాడుతూ పార్టీలు పాలకులు మారుతున్నారు తప్ప ఆలూరు ప్రాంతంలో ప్రజా సమస్యలు పరిష్కారం కావడం లేదని పాలకులు సంపాదనే ధ్యేయంగా పనిచేస్తున్నారని ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాటాలే శరణ్యమని వారు అన్నారు ప్రధానంగా ఆయా కాలనీలలో పది రోజులకు ఒకసారి నీళ్లు వస్తున్నాయని చెడిపోయిన బోరింగులు చేయమని ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడంలేదని కాలనీలో డ్రైనేజ్ పేరుకుపోయి దుర్గంధం గా మారిపోయిన నెలలు గడుస్తున్న డ్రైనేజీ కాలువలు పూడిక తీయడం లేదని దోములు విపరీతంగా ఉన్నాయని బ్లీచింగ్ పౌడర్ వేయడం లేదని ప్రజలు అనేక విష జ్వరాలతో బాధపడుతున్న పట్టించుకునే పరిస్థితిలో గ్రామపంచాయతీ అధికారులు సర్పంచు లేరని వారన్నారు ఇప్పటికైనా గ్రామపంచాయతీ అధికారులు సర్పంచు కళ్ళు తెరిచి ప్రజల సమస్యలపై దృష్టి సారించాలని లేకపోతే ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున పంచాయతీ కార్యాలయం ను దిబ్బదం చేస్తామని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కృష్ణ విటల్ వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

### అగ్నిప్రమాద బాధితులకు...

# లంకిశెట్టి ఫ్రెండ్స్ సర్కిల్ సహాయం

**మచిలీపట్నం మార్చి 22సూర్య న్యూస్ :** మచిలీపట్నం బైపాస్ రోడ్డు సమీపంలో మార్చి ఆరో తారీఖున జరిగిన అగ్ని ప్రమాదంలో సర్వస్వం కోల్పోయిన మూడు కుటుంబాలకు





శనివారం లంకిశెట్టి ఫ్రెండ్స్ సర్కిల్ కన్వీనర్ న్యాయవాది లంకిశెట్టి బాలాజీ చేయూత అందించారు.. మార్చి ఆరో తారీకు మధ్యాహ్నం రెండు గంటలకు బైపాస్ రోడ్డు పక్కన గల పేరిశెట్టి రామనాయుడు ఖాజా వెంకటేష్, చెర్రీపోతూ సింహాచలం ఇళ్ళు పూర్తిగా అగ్ని ప్రమాదంలో కాలిపోయాయి. మూడు కుటుంబాలు కట్టుబట్టలతో బయటపడ్డారు. సింహాచలం కుమార్తె మార్క్ లిస్ట్ కూడా కాలిపోయాయి.. కాగా లంశెట్టి ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో బాధిత కుటుంబాలకు 20 వేల రూపాయలు ఖరీదు చేసే బట్టలు, నిత్యవసర వస్తువులు, వంట సామాగ్రిని మూడు వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ప్రమాదంలో సర్వస్వం కోల్పోయిన మూడు పేద కుటుంబాలకు ప్రభుత్వ పరంగా పక్కా ఇల్లు నిర్మించి ఆదుకోవాలని జిల్లా కలెక్టర్కు బాలాజీ విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో మాజీ పబ్లిక్ ప్రాసిక్యూటర్ అడపా మురళి, న్యాయవాది కమ్మిలి విజయకుమార్ కొమిరిపాలెం శ్రీనివాస్ శీను తదితరులు పాల్గొన్నారు.

# వైద్య యంత్రాంగాన్ని కదిలించిన ఎమ్మెల్యే నల్లమిల్లి

**ఆఘమేఘాల పై స్పందించిన ప్రభుత్వం.... జిఎస్ఎల్ ఆసుపత్రి, స్వతంత్ర హాస్పిటల్ సహకారం**

**బలబద్రపురంలో పర్యటిస్తున్న 20 వైద్య బృందాలు..ఇంటింటికీ సర్వే చేసి వైద్య పరీక్షలు నిర్వహణ**



**బిక్కవోలు మార్చి 22సూర్య న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం బలబద్రపురం గ్రామంలో ప్రజలు క్యాన్సర్ వ్యాధి బారిన పడడంతో స్థానిక ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అసెంబ్లీలో ఆవేదన వ్యక్తం చేసిన విషయం విధితమే అయితే అంతటితో ఆగకుండా సంబంధిత శాఖ మంత్రులను వైద్యాధికారులను కదిలించి బలబద్రపురం గ్రామంలో చర్యలు తీసుకునే విధంగా చేశారు అందులో భాగంగా శనివారం బలబద్రపురం గ్రామంలో వైద్య బృందాలు ఇంటింటికి సర్వే చేసే కార్యక్రమాన్ని ప్రారం భించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామంలోని ప్రజలు గత రెండు సంవత్సరాలుగా క్యాన్సర్ వ్యాధి బారిన పడుతున్నారన్న విషయం వెలుగులోకి రావడం, అదే సమయంలో కిడ్నీ సంబంధిత వ్యాధులతో కూడా ప్రజలు ఇబ్బంది పడుతున్నారన్న సంగతి కూడా వెలుగులోకి వచ్చిందని నిన్నటి రోజున గ్రామంలోని నలుగురు చిన్న పిల్లలకు అతి అరుదైన కాలేయ సంబంధిత వ్యాధి రావడం అనేది ఆందోళన చెందవలసిన విషయమని వారిలో ఒక బాలుడికి లివర్ ట్రాన్స్ పర్టేషన్ జరిగిందని అతని తల్లిదండ్రులు రూ 75 లక్షలు ఖర్చు చేసారని మరో ముగ్గురు చిన్న పిల్లలు అదే రకమైన వ్యాధితో ఇబ్బంది పడుతున్నారని ఆ ఒక్క గ్రామంలో ఇన్ని రకాల వ్యాధులు ఎందుచేత ప్రబల్లుతున్నాయి? దీనికి కారణం జలకాలుష్యమా? వాయు కాలుష్యమా? లేక వేరే కారణం ఏదైనా ఉందా? అనేది గుర్తించాల్సిన భాధ్యత ప్రభుత్వంపై ఉంది. దీనికి మూల కారణం వెలికితీయాలనేది నా తపన అనిఈ విషయం నాకు తెలిసిన వెంటనే ప్రత్యేకమైన శ్రద్ధ వహించడం జరిగిందని ఈరోజు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అంతా బలభద్రపురంలో మెడికల్ క్యాంపు రన్ చేయడం జరుగుతా ఉంది. ఇరవై బృందాలుగా ఏర్పడి ఇంటింటికీ సర్వే చేసి వైద పరీక్షలు చేసి వ్యాధి నిర్ధారణ కోసం గ్రామంలో పర్యటనలు చేస్తున్నారని అంతేకాకుండా జిఎస్ఎల్ మెడికల్ కాలేజ్, స్వతంత్ర కేన్సర్ హాస్పిటల్ సహకారం కూడా కోరడం జరిగిందని ప్రభుత్వానికి కూడా ముగ్గురు ఆంకాలజిస్ట్ ల సపోర్ట్ ఇవ్వడం జరిగిందని జిఎస్ఎల్ హాస్పిటల్ వారి మొబైల్ కేన్సర్ స్క్రీనింగ్ టెస్ట్ వాహనాన్ని మొదటివారంలో నాలుగైదు రోజుల పాటు బలభద్రపురంలో ఉపయోగించడానికి నిర్ణయం తీసుకోవడం జరిగిందని. ప్రజలందరికీ సంపూర్ణంగా పరీక్షలు స్వతంత్ర హాస్పిటల్ ఆధ్వర్యంలో చేసేలా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు ఇవన్నీ వ్యాధి బారిన పడిన వారిని కాపాడటం కోసం తీసుకుంటున్న చర్యలు అయితే అసలు బలభద్రపురం మరియు చుట్టుప్రక్కల రెండు మూడు గ్రామాలు ఎందుకు ఈ వ్యాధి బారిన పడుతున్నాయో శోధించవలసిన అవసరం ఉందని నిన్న నేను పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఛైర్మన్తో మాట్లాడటం జరిగిందని వెంటనే వారు పొల్యూషన్ బోర్డు అధికారులను పంపించి జలకాలుష్యం, వాయు కాలుష్యం మరియు ఇతర కాలుష్యాలకు సంబంధించి అధ్యయనం చేయవలసిందిగా తగు ఆదేశాలిచ్చారని త్వరలోనే నిపుణుల కమిటీ వస్తుందని అన్ని విధాలుగా విచారణ చేసి నివేదికను ప్రభుత్వానికి ఇచ్చి ప్రభుత్వం ద్వారా నివారణ కోసం చర్యలు తీసుకోవడం జరుగుతుందని ప్రజల ఆందోళన చెందవలసిన అవసరం లేదని ఆయన అన్నారు అధికారులకు ఒక్కటే విజ్ఞప్తి చేస్తున్నా.. దయచేసి తప్పుడు నివేదికలు ఇవ్వకండనిసాక్షాత్తూ ఆ గ్రామంలో గత ఆరేడు మాసాల కాలంలో పది నుండి పన్నెండు కుటుంబాలలోని వ్యక్తులు కేన్సర్ తో మరణిస్తే స్వయంగా నేను వారి కుటుంబాలను పరామర్శించడానికి వెళ్ళడం జరిగిందని. మరి మీరు మూడే ఉన్నాయి ఆరే ఉన్నాయని నివేదికలు ఎలా ఇస్తారని ఆయన ప్రశ్నించారు.మీరు పీహెచ్సీ లలో లెక్కలు మాత్రమే తీసుకుని ప్రభుత్వానికి లెక్కలు చెప్పి ప్రైవేటు ఆసుపత్రిలలో చేరిన వారి



లెక్కలు వదిలేయడం ప్రభుత్వాన్ని తప్పుదారి పట్టించడం కాదా అని ఆయన ప్రశ్నించారు.నిన్న జిల్లా ఆరోగ్య శాఖ అధికారుల నివేదిక చూసి కమీషనర్ ఆశ్చర్యపోయి నాతో మాట్లాడటం జరిగిందని. వారికి అసలు సంగతి చెప్పి ప్రజలు అనుమానిస్తున్న సంఖ్య కాకపోయినా కనీసం యాభై మంది కేన్సర్ బారినా పడినా సరే అది కూడా పెద్ద సంఖ్యే అని తప్పనిసరిగా మనం చర్యలు తీసుకోవలసిన అవసరం ఉందని వారికి చెప్పడం జరిగిందన్నారు. వైద్య ఆరోగ్య శాఖా మంత్రి సత్య కుమార్ త్వరలోనే క్యాన్సర్ స్క్రీనింగ్ కి సంబంధించిన నోడల్ టీమ్ ని పంపుతానని హామీ ఇచ్చారని ఆఘమేఘాల మీద కూటమి ప్రభుత్వం సమస్యపై స్పందించింది. గత ప్రభుత్వ నిర్వాకంతో ఈ సమస్య పుట్టింది. దీన్ని సరిచేయడం కోసం నేడు మేము ముందుకు వచ్చామన్నారు ప్రజలందరూ దీనికి సహకరించాలి. పరీక్షలు చేయించుకోడానికి చిన్నతనంగా భావించవద్దని. సమాచారం గోప్యంగా ఉంచుతాం అని ప్రభుత్వం మీ వెంట ఉందని. ఎవరికి ఏ విధమైన వైద్య సహాయం అందించాలో ఆ విధంగా చర్యలు చేపడతాం అని. నేను వ్యక్తిగతంగానే ఈ విషయాన్ని ప్రత్యేక శ్రద్దతో పర్యవేక్షిస్తానని, ఏ అవసరం ఉన్నా వ్యక్తిగతంగా నేను హాజరై సహాయం అందిస్తానని ప్రజలకు ఆయన హామీ ఇచ్చారు.

### మంత్రి సవిత ఆదేశాలతో కె.ఎస్.ఎస్

# కమిటీలు ఏర్పాటు చేస్తున్నాం

**పట్టణ అధ్యక్షులు శ్రీరాములు యాదవ్,కూటమి నాయకులు**

**పెనుకొండ మార్చి 22 సూర్య న్యూస్ :** పెనుకొండ పట్టణంలో టిడిపి పట్టణ పార్టీ సమావేశంలో కుటుంబ సాధికార సారథి కమిటీ సభ్యులను బూత్ ల వారిగా నామినేటెడ్ చేయాలని టిడిపి



పట్టణ పార్టీ అధ్యక్షులు శ్రీరాములు నాయకులకు పిలుపునిచ్చారు.రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు పెనుకొండ శాసనసభ్యులు మంత్రి సవితమ్మ,సూచనలు మేరకు కె.ఎస్.ఎస్ కమిట లు (కుటుంబ సాధికార సారథి కమిటీ) దీనికి ఓటర్ లిస్టు ప్రకారం ప్రతి 60 మందిలో ఒక పురుషుడు, ఒక మహిళ ను సెలెక్ట్ చేయాలి,దీనికి ఫార్మాట్ ప్రకారం బూత్ ల వారీగా పూర్తీ చేయాలని వీటి విషయమై చర్చించడం జరిగింది.టిడిపి పట్టణ పార్టీ కార్యాలయంలో (అన్నా క్యాంటీన్) నందు పెనుకొండ పట్టణ పార్టీ సమావేశం నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు,నాగులూరు నారాయణస్వామి, మహిళా అధ్యక్షురాలు రమణమ్మ, కౌన్సిలర్ హనుమంతు,మాజీ సర్పంచ్ అశ్వర్థ నారాయణ, రఘువీర చౌదరి, కురబ రామాం జనేయులు, రామలింగ,త్రివేంద్ర, బాబుల్ రెడ్డి, నరేంద్ర ,షౌకత్,నజీర్, సుబ్రహ్మణ్యం, పులుగూర శ్రీనివాసులు, కురబ నంజుండ,లక్ష్మి దేవమ్మ, చెంద్రాయుడు సోము మల్లికార్జున గోపాల్, సాయి రమేష్ షమీవుల్లా, బండనూర్ గోపి ,మూర్తి,టీడీపీ నాయకులు, కార్యకర్తలు, వార్డు ఇన్ చార్జి లు, బూత్ ఇన్ చార్జి లు, టిడిపి కార్యకర్తలు హాజరయ్యారు.

# ఉడేగోళం చెరువులో ప్లాస్టిక్ ఏరివేత

**రాయదుర్గం మార్చి 22 సూర్య న్యూస్** స్థానిక కే టి ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని ఎన్సిసి యూనిట్, ప్రపంచ నీటి దినోత్సవం పురస్కరించుకొని, కళాశాలకు ఆనుకుని ఉన్న, ఉడేగోళం చెరువుని శుభ్రపరచడం జరిగింది. చెరువులో ఉన్న దుస్తులు మరియు ప్లాస్టిక్ వస్తువులను




ఒకచోట చేర్చి దూరంగా పారవేయడం జరిగింది, ఈ సందర్భంగా ఎన్సిసి ఏఎన్ఓ కిరణ్ జక్కల మాట్లాడుతూ. నీటి కుంటలు, నీటి చెరువులు మన దేశం యొక్క వారసత్వ సంపద అని, వాటిని కలుషితం కాకుండా కాపాడుకోవడం ప్రతి మానవుని యొక్క కర్తవ్యమని తెలిపారు. కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ డాక్టర్ కే. లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.నీటిని కాపాడుకోవడం ప్రతి ఒక్కరికి కర్తవ్యం అని భవిష్యత్తులో నీటి యుద్ధాలు జరిగే అవకాశం ఉందని నీటి యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు.

# స్థానిక అవసరాలకు ఇసుక ఉచితంగా ఇవ్వాలి

**అక్రమ ఇసుక రవాణా అరికట్టాలి...బీఅర్ఎస్ పార్టీ పార్టీ మాజీ ఎమ్మెల్యే రేగ కాంతారావు**

**పినపాక మార్చి 22 సూర్య న్యూస్ :** సీఎం రేవంత్ రెడ్డి మాటలకు చేతలకు పొంతన లేకుండ పోతోంది. ఇసుకా సురులపై ఉక్కుపాదం అంటూనే కింద కాంగ్రెస్ పార్టీ నాయకులతో అక్రమాలకు పాల్పడు తున్నారని బీ అర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే రేగ కాంతారావు శనివారం ఒక ప్రకటనలో ఆగ్రహం వ్యక్తం చేశారు. పొద్దుపోగానే వందలాది లారీలు అక్రమ ఇసుక రవాణా చేస్తున్నారని ధ్వజమెత్తారు. అధిక లోడ్ తో ఇసుక లారీ లు వెళ్లడం వలన రోడ్లు అంతా గుంటలమయమై అనేక మంది ప్రమాదాలకు గురై చనిపోతున్నారని అన్నారు.రహాదారులు పునర్ నిర్మాణ ప్రక్రియ చేసే పరిస్థితి కూడా లేదు, పినపాక కరకగూడెం మండలాలలో పెద్దవాగుపై గుండాల ఆళ్ళపల్లి పాల్వంచ మండలాలలో కిన్నెరసానిపై భద్రాచలం దుమ్ముగూడెం చర్ల వెంకటాపురం వాజేడు ఏటూరునాగారం మంగపేట పినపాక మణుగూరు మండలాలలో గోదావరి నదిలో ఇసుక దొంగలు అక్రమంగా ఇసుక రవాణా చేస్తుంటే పట్టించుకునే నాధుడే లేడని తెలిపారు. పై అధికారుల నుండి మౌఖికంగా ఇసుక లారీల విషయంలో పట్టించుకోవద్దని ఆదేశాలు రావడంతో పోలీస్ అధికారులు పట్టించుకునే పరిస్థితి లేదని అన్నారు. ఇక ఇదే అదునుగా కొంతమంది లంచ గొండి అధికారలు అవకాశాన్ని సొమ్ముచేసుకొనే విషయం లో యిష్టా రాజ్యాంగ లక్షల్లో వసూలు చేస్తూ దగ్గరుండి బోర్డర్ దాటిస్తున్నారని తెలిపారు. ఒక్క బూర్గంపహాడ్ మండల%శీ% లో ఏడు చోట్ల అక్రమ క్వారీలు పెట్టి రాత్రి వేళల్లో ప్రొక్లైనర్స్ పెట్టి దర్జాగా వ్యాపారం కొనసాగిస్తున్నారు. ఇందిరమ్మ పైలట్ ప్రాజెక్టు గా ఎంపిక చేసిన గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్లు మొదలే కాలేదు కానీ, ఇందిరమ్మ ఇండ్ల పేరుతో అక్రమ ఇసుక రవాణాకు



తహసీల్దార్లు అక్రమదారుల నుండి లక్షల్లో రూపాయలు మామూళ్లు వసూలు చేసుకొని లైసెన్స్ ఇస్తున్నారని ధ్వజమెత్తారు. ఆయా గ్రామాలలో బీ అర్ ఎస్ పార్టీ నాయకుల బృందం పర్యటనలు చేస్తే అక్కడ తట్టెడు ఇసుక లేదు. అక్రమార్కులకు రెడ్ కార్పెట్ పరిచే అధికారలు స్థానికంగా రైతులు, పేదలు, బాత్రూం, టాయిలెట్ చిన్న ఇండ్లు కట్టుకోవడానికి ట్రాక్టర్ పెట్టగానే, అడావుడి చేసి కేసుల పేరుతో పోలీస్ స్టేషన్ ల చుట్టూ ప్రదక్షణలు చేయిస్తున్నారు.లేదా పైకం ముట్టజెప్పనిదే వదిలేది లేదు లేదంటే కేసులు పెట్టి కోర్టుల చుట్టూ తిప్పుతున్నారు. ఇక కొంతమంది పోలీస్ అధికారులు, అక్రమార్కుల విషయంలో పైనుండి ఆదేశాలు జారీ చేశారని హుకుం జారీ చేస్తున్నారు.ఇంకొంతమంది అధికారులు అత్యుత్సాహం చూపెడుతున్నారని, ఎందుకు స్థానికులపై స్థానిక అవసరాలపై కాంగ్రెస్ అక్కసు కక్కుతోంది, నమ్మి



ఓట్లేసి గెలిపించినందుకా అని అన్నారు. కాంగ్రెస్ నాయకుల అక్రమాలను ప్రజల్లో దోషులుగా నిలబెట్టే వరకు ... స్థానిక అవసరాలకు ఇసుక ఉచితంగా ఇచ్చే వరకు, అక్రమ రవాణా, అధిక లోడ్ నివారించే వరకు బీ అర్ ఎస్ పార్టీ దశల వారి పోరాటాలు చేయడానికి పిలుపునిస్తున్నామని అన్నారు. అదేవిధంగా పదవ తరగతి పరీక్షలను దృష్టిలో పెట్టుకొని 22 వ తేదీ సాయంత్రం 4 గంటలకు అంబెద్కర్ సెంటర్లో అంబెద్కర్ కు రిప్రంటేషన్ ఇచ్చి రెండుగంటలపాటు అంబెద్కర్ ముందు దీక్ష కు పిలుపునిస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమానికి మండల అధ్యక్షులు నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు రైతులు స్థానిక పేదలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని రేగ కాంతారావు కోరారు.



సూర్య

ఆదివారం 23 మార్చి, 2025

## నేటి నుంచి నిర్మలగిరి...
# మేరీ మాత ఉత్సవాలు

**దేవరపల్లి మార్చి 22 సూర్య న్యూస్:** నేటి నుంచి నిర్మల్ గిరి మేరీమాత ఉత్సవాలు ప్రారంభం మార్చి 25 వరకు ఉత్సవాలు దేవరపల్లి మండలం గౌరీపట్నంనిర్మలగిరి



మేరీమాత మహోత్సవంలో శని వారం ప్రారంభమవుతుంది ఏలూరు పీఠాధిపతి పులిమేర జయ రావు నిర్మల్ గిరి మేరీ మాత పుణ్యక్షేత్రం డైరెక్టర్ ఫాదర్ జాన్ పీటర్ ఏర్పాట్లు పూర్తి చేశారు ఈనెల 16న పతాక ఆవిష్కరణ చేసి ఉత్సవ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు ఈ సందర్భంగా పీఠాధిపతి జయ రావు పులిమేరా దివ్యబలి పూజా కార్యక్రమం నిర్వహించారు22తేదీ నుండి 25తేదీ వరకు ఉత్సవాలకు భక్తుల సౌకర్యాలు అన్ని ఏర్పాట్లు చేశామని ఉ త్సవ కమిటీ సభ్యులు తెలిపారు మత సామరస్యానికి ప్రతీకైనా నిర్మల గిరి ఉత్సవాలు ఉభయ గోదావరి జిల్లాల నుండి కాకుండా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థాయిలో పీఠాధిపతులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటారు ఉత్సవాలలో ప్రతిరోజు పూజా కార్యక్రమాలు క్రైస్తవ భక్తి నాటకాలు భ క్తి పాటలతో ప్రార్థనలతో నిర్మలగిరి పుణ్యక్షేత్రము మారు మరుగుతూ భక్తులను ఆకర్షిస్తాదీ ఉత్సవాల సందర్భంగా నిర్మలగిరి పుణ్యక్షేత్రము రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరిస్తారు ఎటువంటి అవాంఛనీ సంఘటనలు జరగకుండా 2500 మంది వాల్టీలను పోలీసులను ఏర్పాటు చేస్తున్నారు సీసీ కెమెరాను కూడా ఏర్పాటు చేశారు క్షేత్రం డైరెక్టర్ జాన్ పీటర్ తెలిపారు కర్నూలు నెల్లూరు విజయవాడ నుండి పీఠాధిపతులు తదితర ప్రాంతాల నుండి వస్తున్నట్లు తెలిపారు.

## దాడికి యత్నించిన ఇసుకాసురులపై
# చర్యలు తీసుకోవాలి

**వేములపల్లి జర్నలిస్టులు రాము ,నాగయ్య**

**ట్రాక్టర్ తో చంపుతామని బెదిరింపులు...ఖాకీలు మమ్మల్ని ఏం చేయలేరు**

**వేములపల్లి మార్చి 22 సూర్య న్యూస్** మండల కేంద్రంలోని రావులపెంట గ్రామ సమీపంలోని పాలేరు వాగు నుంచి అక్రమ ఇసుక రవాణా జరుగుతున్న నేపథ్యంతో





పోలీసులు పట్టుకున్నారని సమాచారంతో ఘటన జరిగిన ప్రదేశంలో ఫోటోలు తీస్తుండగా ఇద్దరు వ్యక్తులు దాడికి ప్రయత్నించారని నమస్తే తెలంగాణ జర్నలిస్టు రాము నవ తెలంగాణ జర్నలిస్టు నాగయ్యలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నమ్మదగిన సమాచారం మేరకు మేము ఇద్దరం కలిసి అక్రమంగా ఇసుక రవాణా జరుగుతున్న ప్రదేశంలో ట్రాక్టర్ ఫోటోలు తీస్తుండగా ఇద్దరు వ్యక్తులు దాడికి పాల్పడడం జరిగిందని అన్నారు వారు ట్రాక్టర్ తో తొక్కి చంపుతామని బెదిరిస్తున్నారని ఆరోపించారు మమ్మల్ని ఏం చేయలేరు మీరేం చేస్తారని దుర్భాషలాడుతూ మీ అంతు చూస్తామని హెచ్చరించారు అకారణంగా మాపై దాడికి గురిచేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు ఇప్పటికీ వారి వల్ల మాకు ప్రాణహాని ఉందన్నారు ప్రాణహాని నుంచి విముక్తి కలిగించి రక్షించగలరని ఈ సందర్భంగా వారు పోలీసులను వేడుకుంటున్నారు.

## సేద్యపు నీటి కుంట పూజా కార్యక్రమానికి
# హాజరైన ఎమ్మెల్యే కోట్ల





**డోన్ మర్చి 22 సూర్య న్యూస్** మండలం లోని ఉడుములపాడు గ్రామం నందు నిర్వహించిన ఫారం పాండ్ సేద్యపు నీటి కుంట కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాశ్ రెడ్డి హాజరై కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రైతుల సాగునీటి సమస్యల పరిష్కారం,పశు వులకు నీటి దాహార్తిని తీర్చడం, ప్రజలకు నీటి సమస్యలను రాకుండా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని ఈ సేద్యపు నీటి కుంట ద్వారా వర్షపు నీటిని నిల్వ చేసుకోవడం, సంరక్షించుకోవడం జరుగుతుందని ఇలాంటి ప్రతి ఒక్కరికి ఉపయోగపడే కార్యక్రమాలు రాష్ట్ర ప్రభుత్వం చేస్తుడాడం హర్షించదగ్గ విషయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు,ఉపాధి కూలీలు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఫారం పాండ్ త్రవ్వుదాం వర్షపు నీటిని సంరక్షిద్దాం

**చింతలపూడి మార్చి 22 సూర్య న్యూస్** మండలం లో ప్రగడవరం పంచాయతీ, మెట్టగూడెం గ్రామంలో ఈరోజు ఫారం పాండ్ (ఇంకుడు గుంతల) కార్యక్రమం, చక్రపు



వెంకటలక్ష్మి పొలం లో ఈ కార్య క్రమం ఎన్డీఏ కూటమి నాయకు లతో విజయవంతం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో గ్రామ పార్టీ అధ్యక్షులు చిన్నబాబు, ఎక్స్ ఎంపీటీసీ రాజారెడ్డి మాట్లాడుతూ ఈ ఇంకుడు గుంతల వల్ల రైతుల పొలంలో నీటి ఎద్దడి జరిగినప్పుడు అలాగే పశువులకు, పక్షులకు, వేసవికాలంలో నీళ్ల త్రాగుటకు, క్రిమి సంహారక మందులను పిచికారి చేయుటకు, కూరగాయల సాగుకు, బాగా ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు మరియు ఫీల్డ్ అసిస్టెంట్ లు, రైతులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నగరంలో మంత్రి నారాయణ సుడిగాలి పర్యటన

## ప్లే, జిమ్ ఎక్విప్మెంట్ పరిశీలించిన మంత్రి.

**నెల్లూరు మార్చి 22 సూర్య న్యూస్ :** గత వైసిపి ప్రభుత్వం రాష్ట్రాన్ని లూటీ చేసి ఖజానా ఖాళీ చేసి వెళ్ళింది అని రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ అన్నారు. ప్రజా వేదిక కూల్చివేతతో రాష్ట్రంలో దుర్మార్గపు పాలన సాగించారన్నారు10 లక్షల కోట్లు అప్పులను రాష్ట్రానికి మిగిల్చిన ఘనత జగన్ మోహన్ రెడ్డికే దక్కుతుంది అని తెలిపారు. ఐదేళ్ల వైసిపి హయాంలో కుంటుపడిన పాలనను రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరిపాలన దక్షతతో గాడిలో పెట్టే పనిలో ఉన్నారు అని చెప్పారు. రాష్ట్రానికి పూర్వ వైభవం తేవాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యం. రాబోయే రోజుల్లో నెల్లూరు నగరాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తాం అని మంత్రి నారాయణ చెప్పారు. శనివారం తెల్లవారుజామున 5 గంటల నుంచే రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ నగరంలోని 9,8,7,6 డివిజన్లో పర్యటించి అధికారులను పరుగులు పెట్టించారు. పాఠశాలలు, క్రీడా మైదానాలలో జరుగుతున్న ఆధునికరణ పనులను పరిశీలించారు. ముందుగా 9,8,7,6 డివిజన్ పరిధిలోని అంబేద్కర్ పార్కు, ఎఫ్ సి ఐ కాలనీ పార్కు, చిన్న బాలయ్య నగర్ నగర పాలక సంస్థ ఉన్నత పాఠశాల, బివిఎస్ స్కూలు, ఆర్ ఎస్ ఆర్ ఉన్నత పాఠశాల, నవ పేట బివిఎస్ గర్ల్స్ హై స్కూల్, పప్పుల వీధి వైవి ఎంసి హై స్కూల్ తదితర ప్రాంతాల్లోనీ పాఠశాలలో క్రీడా మైదానాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను మంత్రి పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ 2014-19 కాలంలో తాను మంత్రిగా ఉన్నప్పుడు నగరంలోని అన్ని ప్రాంతాల్లో పార్కులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

గతంలో నెల్లూరులో గాంధీ బొమ్మ వద్ద స్వతంత్ర పార్క్ మాత్రమే ఉండేదన్నారు. తర్వాతి కాలంలో చిల్డ్రన్స్ పార్క్



వచ్చిందన్నారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో తాను మంత్రిగా2014-19 మధ్యకాలంలో అనేక పార్కులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రతి లేఔట్ లో ఒక పార్కు ఉండే విధంగా చర్యలు చేపట్టామన్నారు. గత ప్రభుత్వం ఈ ఐదేళ్లలో వాటన్నిటిని పూర్తిగా నిర్వీర్యం చేసిందన్నారు. ప్రస్తుతం వాటిని పునరుద్ధరిస్తున్నామని పార్కుల్లో పిల్లల కోసం ఆట పరికరాలు పెద్ద వాళ్ల కోసం వ్యాయామ పరికరాలను ఏర్పాటుచేస్తున్నామన్నారు. 2014-19లో అప్పటి కేంద్ర మంత్రి వెంకయ్య నాయుడు చొరవతో రూ.1100 కోట్ల హడ్కో నిధులను తీసుకొచ్చి నెల్లూరు నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ తోపాటు మంచి నీరు ఏర్పాట్లను ప్రారంభించడం జరిగిందన్నారు. అందుకు సంబంధించి 90% పనులు పూర్తయ్యాయని, ప్రభుత్వం మారడంతో ఎక్కడి పనులు అక్కడే ఆగిపోయాయన్నారు, గడిచిన ఐదేళ్లలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ గాని మంచినీటి వసతిని గురించి గాని వైసిపి ప్రభుత్వం పట్టించుకున్న పాపాన పోలేదన్నారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు చొరవతో ఆగి పోయిన పనులను తిరిగి పున ప్రారంభిస్తున్నామని అందుకు అవసరమైన



రూ.165 కోట్ల హడ్కో నిధులను కేంద్ర ప్రభుత్వంతో చర్చించి తీసుకురావడం జరిగిందని నెల్లూరు నగరంలో ఆగిపోయిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ తాగునీరు ప్రాజెక్టు పనులు పూర్తి చేస్తామని మంత్రి నారాయణ స్పష్టం చేశారు. 2019లో ఎండల తీవ్రత దృష్టిలో ఉంచుకొని ఏసీ బస్సు షెల్టర్ లను ఏర్పాటు చేయడం జరిగిందని మా మీద కక్షతో అప్పటి వైసిపి ప్రభుత్వం వాటిని నిర్వీర్యం చేసిందన్నారు. గ్రీన్ కార్పొరేషన్ ద్వారా రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీల పరిధిలో పార్కులతో పాటు రోడ్డు డివైడర్ల మధ్యలో గ్రీనరీని ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ కమిషనర్ సూర్య తేజ అసిస్టెంట్ కమిషనర్ నందన్ హెల్త్ ఆఫీసర్ చైతన్య, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తాళ్లపాక అనురాధ, మాజీ జెడ్పిటిసి విజేత రెడ్డి, తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు, మామిడాల మధు, కువ్వారపు బాలాజీ, గురుబ్రహ్మం గుప్తా, పలువురు అధికారులు పాల్గొన్నారు.

## నీటి కుంటల తవ్వకాలను పరిశీలించిన కలెక్టర్

**మహానంది మార్చి 22 సూర్య న్యూస్** మండల పరిధిలో ని గాజులపల్లి గ్రామపంచాయతీ పరిధి ఆంజనేయపురం గ్రామ సమీపంలోని రైతుల పొలాలలో నీటి కుంటల తవ్వకాలను



నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి పరిశీలించారు. శనివారం ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా, జాతీయ ఉపాధి హామీ పథ కంలో భాగంగా, నీటి కుంటల తవ్వకాల పనులను పరిశీలించారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ.. జిల్లాలో 3000 ఫారం పాంట్స్ కుంటలను త్రోవాలని,నంద్యాల జిల్లా వ్యాప్తంగా భూగర్భ జలాలు 3 మీటర్ల లోతు నుండి 25 మీటర్ల లోతు వరకు నీరు నిల్వలు ఉన్నాయి అని 20 నుండి 25 మీటర్ల లోతులో నీటి నిల్వలు ఉన్న గ్రామాలలో కచ్చితంగా రైతులు నీటి కుంటలను ఏర్పాటు చేసుకోవాలి కోరారు. కలెక్టర్ వెంట డ్రామా పీడీ వెంకటసుబ్బయ్య, ఎంపీడీవో మహబూబ్ దౌలా, ఈఓఆర్డి నాగేంద్రుడు, ఏపీవో మనోహర్, పంచాయతీ కార్యదర్శి మహమ్మద్ ఇర్ఫాన్, తదితరులు పాల్గొన్నారు

### నో కాస్ట్ -లో కాస్ట్ మూడవవరోజు
# శిక్షణా తరగతులు

**చౌడేపల్లి మార్చి 22సూర్య న్యూస్:** మండలం లోని అన్ని అంగన్ వాడి కార్యకర్తలకు మండల పరిషత్ పాఠశాల చౌడేపల్లి నందు పోషన్ బీ - పడాయి భీ అనే కార్యక్రమం



పైన మూడు రోజుల శిక్షణాతరగతులను ప్రారంభించారు. ఈ నవచేతన కార్యక్రమం లో బిడ్డ పుట్టినప్పటి నుండి మూడు సంవత్సరముల పిల్లలకు ఎటువంటి అభివృద్ధి కార్యక్రమం జరుగుతాయో తెలియజేశారు. ఆదర్శశీల కార్యక్రమం క్రింద మూడు సంవత్సరాల నుండి ఆరుసంవత్సరాల పిల్లలు అంగన్ వాడి కి రావడానికి కాస్ట్ మరియు నో కాస్ట్ తో మెటీరియల్ తయారుచేసుకోవచ్చునని తెలియజేశారు. సున్నా నుండి ఆరు సంవత్సరముల పిల్లలకు గ్రోత్ మానిటరింగ్ ఎలా చేయాలో తెలిపారు. కేంద్రప్రవేశ పెట్టిన నూతన విధానం విడియో ద్వారా అంగన్ వాడి కార్యకర్తలకు తెలియజేశారు. ఫ్లకార్డులు ద్వారా భోదన విధానం తెలియజేశారు. అలాగే నో కాస్ట్- లో కాస్ట్ బడ్జెట్ విధానం లో భోదన వివరాలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో సూపర్ వైజర్లు సులోచన,రమాదేవి పాల్గొన్నారు.

## మండుతున్న ఎండల నేపథ్యంలో కాంట్రాక్ట్ కార్మికుల
# పని వేళలు మార్చాలి

**ఎస్ఓటుజిఎంకు వినతి పత్రం అందించిన ఐఎఫ్టియు**

**మణుగూరు మార్చి 22 సూర్య న్యూస్:** మండుతున్న ఎండల నేపథ్యంలో సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల పని వేళలో మార్పు చేయాలని సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్



(ఐఎఫ్టియు) ఆధ్వర్యంలో శనివారం ఏరియా ఎస్ఓటు జిఎం డి శ్యామ్ సుందర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏరియా నాయ కులు ఆంగోత్ మంగీలాల్ మాట్లాడుతూ వేసవికాలం రాకముందే మార్చి నెలలోనే భానుడు తమ ప్రతాపాన్ని చూపిస్తున్నాడని, అత్యధిక ఉష్ణోగ్రతల నేపథ్యంలో ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా సింగరేణి వివిధ విభాగాల కాంట్రాక్ట్ కార్మికులు ఎర్రటి ఎండలో పనిచేస్తున్నారన్నారు. ఉదయం ఆరు గంటల నుండి షిఫ్ట్ ప్రారంభం అయ్యేవిధంగా తగు చర్యలు చేపట్టాలని కోరారు. అదేవిధంగా మజ్జిగ, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందజేసే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఊహించని విధంగా వడదెబ్బకు గురయ్యే కాంటాక్ట్ కార్మికులకు, ఓబి వర్కర్లకు తగు వైద్య చికిత్స అందే విధంగా సింగరేణి వైద్య విభాగం ఆధ్వర్యంలో తగు ముందస్తు ప్రథమ చికిత్స ఏర్పాట్లు చేయడంతో పాటు సేఫ్టీ మేనేజ్మెంట్ ప్లాన్ లో భాగంగా సింగరేణి వైద్యులతో కాంట్రాక్ట్ వర్కర్లు అందరికీ ముందస్తు ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన సింగరేణి యాజమాన్యాన్ని కోరారు.

## ప్రభుత్వ రాయితీతో వ్యవసాయ పనిముట్లకు దరఖాస్తులు స్వీకరణ

**హిందూపురం మార్చి 22 సూర్య న్యూస్:** ప్రభుత్వ వ్యవసాయ శాఖ సౌజన్యంతో రాయితీతో( సబ్సిడీ) మంజూరు చేసే వ్యవసాయ పనిముట్లకు దరఖాస్తులు చేసుకో వాలని హిందూపురం రూరల్ అగ్రికల్చర్ ఆఫీసర్ సురేంద్రనాయక్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా రూరల్ కు సంబంధించిన వ్యవసాయ రైతులకు ట్రాక్టర్ కు సంబంధించిన 23 యూనిట్లు.పవర్ స్ప్రేర్లు 17. పవర్ రీడర్1.బ్యాటరీ స్ప్రేర్7 యూనిట్లు మంజూరు కావడం జరిగిందన్నారు. అర్హత గల రైతులు ఆయా గ్రామాల్లోని రైతు సేవా కేంద్రాలలో దరఖాస్తుల సమర్పించాలని కోరారు.



# ప్రపంచ జల దినోత్సవం

**గుంతకల్లు మార్చి 22 సూర్య న్యూస్ :** స్థానిక ఎస్.కే.పి ప్రభుత్వ డిగ్రీ కళాశాల గుంతకల్లు లో ప్రపంచ జల దినోత్సవం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య వక్త కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ.లక్ష్మయ్య మాట్లాడుతూ నీటి యొక్క ప్రాముఖ్యతను, అవసరాలను విద్యార్థులకు తెలియజేశారు. మానవాళికి ప్రకృతి జీవనాధారానికి నీరు చాలా అవసరం అని సూచించారు. 2025 ప్రపంచ జల దినోత్సవం థీమ్ "హిమాని నదాల సంరక్షణ" కనుక భూతాపాన్ని తగ్గించి హిమానీనదాలను సంరక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని విద్యార్థులకు సూచించారు. ప్రతి విద్యార్థి తన వంతు బాధ్యతగా ఒక్కో మొక్క నాటి వాటిని పెంచే బాధ్యత తీసుకోవాలని విద్యార్థులకు తెలియజేశారు. వైస్ ప్రిన్సిపాల్ రవిశంకర్ శర్మ మాట్లాడుతూ ప్రకృతిలో 71 శాతం నీరు 29% భూమి ఉంది. హిమానీనదాలు కరిగి అనేక దీవులు సముద్రంలో మునిగిపోతున్నాయి. కనుక అందరూ భూతాపాన్ని తగ్గించి హిమాని నదులను సంరక్షించుకోవాలని విద్యార్థులకు సూచించారు. హిస్టరీ అధ్యాపకులు డాక్టర్ కే.

గోపి నాయక్ మాట్లాడుతూ మన నాగరికతలు అన్ని నీటి ఒడ్డున వెలిశాయి. అనేక యుద్ధాలు నీటి కోసం జరిగాయి,




జరుగుతున్నాయి, జరుగుతాయి అని నీటి యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలియజేశారు. ప్రపంచ జల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎన్సిసి విద్యార్థులందరూ ర్యాలీగా వెళ్లి నీటిని వృధా చేయవద్దు, మొక్కలు నాటి పెంచండి. ప్రతి నీటి బొట్టు ను సంరక్షిద్దాం. అనే నినాదాలు చేస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు. గుంతకల్లు

పట్టణానికి నీటి కొరత తీరుస్తున్న సమ్మర్ స్టోరేజ్ ట్యాంకును పరిశుభ్రంగా ఉంచాలని తమ వంతు బాధ్యతగా ఎన్సిసి




విద్యార్థులు ప్లాస్టిక్ కాగితాలను తీసేసి శుభ్రపరచడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్సిసి అధికారి లెఫ్టినెంట్ సి బాలకృష్ణ, అధ్యాపకులు వాణిశ్రీ, జాకీర్ హుస్సేన్, రాఘవేంద్ర, శివకుమార్, హుస్సేనయ్య, డాక్టర్ ఎస్. పావని, ఎస్. దేవి చైతన్య ఫిజికల్ డైరెక్టర్ కే. సురేష్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

# ఎస్సీ వర్గీకరణ చారిత్రక ఘట్టం

**హిందూపురం మార్చి 22సూర్య న్యూస్** రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎస్సీ వర్గాలకు విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాలలో కల్పించిన 15 శాతం



రిజర్వేషన్ ఫలాలు ఎస్సీ లోని 59 ఉప కులాలకు సమానంగ దక్కాలంటే ఎస్సీ వర్గీకరణతోనే సాధ్యమని మందకృష్ణ మాదిగ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ని స్థాపించి, 30 సంవత్సరాలు సుదీర్ఘ ఉద్యమాలు, పోరాటాలు చేసిన ఫలితంగానే ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సాధ్యమైయి%శీ%దని వక్తులు కొనియాడారు. ఎమ్మార్పీఎస్ మూడు దశబ్దాదల నుండి నిర్విరామంగ ఉద్యమాలను, త్యాగలను, గుర్తించిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రత్యేక చొరవచూపడం వల్ల, ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చేసే అధికారం రాష్ట్రలకు అప్పగిస్తూన్నట్లు సుప్రీం కోర్ట్ ధర్మసానం చీఫ్ జస్టిస్ చంద్రచూడ్ నేతృత్వం లో తీర్మానిచారు. తీర్పు వెలువడిన 2 నెలలలోనే ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలతో రిటైర్డ్ ఐఏఎస్ రాజీవ్ రంజన్ మిశ్రా ద్వారా ఏక సభ్య కమిషన్ ఏర్పాటు చేసారు. కమిషన్ సభ్యులు రాష్ట్రం మొత్తం పర్యటించి ప్రజల అభిప్రాయాలును సేకరించి మిశ్రా అధ్యక్షతన ప్రభుత్వానికి నివేదిక అందచేసారు. నివేదికలో మెజారిటీ సభ్యులు ఎస్సీ వర్గీకరణ జరిగితేనే 59 ఉప కులాలకు రిజర్వేషన్లో సమ న్యాయం జరుగుతుందని అభిప్రాయం పడ్డారు. మెజారిటీ ప్రజల అభిప్రాయాని పరిగణలోకి తీసుకొన్న రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ లో ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా ఏక గ్రీవంగా తీర్మానించడం జరిగింది. దశబ్దాల ఎస్సీ వర్గీకరణ కళను నెరవేర్చి భవిషత్తు తరాల బంగారు భవితకు బాటలు వేసిన సందర్భంగా, హిందూపురం పట్టణంలోని అంబేద్కర్ కూడలి లో తాలూక ఎమ్మార్పీఎస్ ,ఎంఈఎఫ్ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోడీ, ముఖ్య మంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి వర్యులు కొణిదల పవన్ చిత్ర పటాలకు పాలభిషేకం చేసి, కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియ చేసారు. తధానంతరం ఎమ్మార్పీఎస్, ఎంఈఎఫ్ నాయకులు బాణసంచా పేల్చి, మిఠాయిలు పంచుకొని, సంబరాలు జరుపుకొన్నారు. ఈ కార్యక్రమం లో ఎమ్మార్పీఎస్ తాలూక అధ్యక్షులు సతీష్ కుమార్, ఆంజినేయులు, రామకృష్ణ, ఆర్టీసీ బాబయ్య, విశ్రాంతి మండల విద్యాధికారి పెన్నయ్య, నాయకులు నాగార్జున, సుమో శీనా, మహేంద్ర, టైలర్ గంగాధర్, ఎం ఇ ఎఫ్ నాయకులు రాము, శివ కుమార్, ఆదినారాయణ, అంజినమూర్తి, టైలర్ గంగాధర్, సింగిరెడ్డి పల్లి నాగరాజు, విక్కీ, చిరంజీవి, బుల్లెట్ రవి, మోహన్ బాబు, శంకర, సైకిల్ షాప్ అంజి, మేళాపురం నాగన్న, మూర్తి, కొట్నూర్ లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

## యువత మత్తు పదార్థాలకు
# బానిస కావొద్దు

**డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ పాటుపడాలి:బత్తుల వెంకటేశ్వర రెడ్డి**

**పినపాక మండలం తెలంగాణ జన సమితి పార్టీ అధ్యక్షులు**


**పినపాక మార్చి 22 సూర్య న్యూస్** భారతదేశ భవిష్యత్తు యువత పైన ఉందని యువత మాదకద్రవ్యాలు గంజాయి లాంటి మతపదార్థాలకు బానిసలు కావొద్దు అని మాదక



ద్రవ్యాల దుర్వినియోగం లేని సమాజ స్థాపనకు కృషి చేయాలని పినపాక మండలం తెలంగాణ జన సమితి పార్టీ మండల అధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర రెడ్డి శనివారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారతదేశంలో డ్రగ్స్ దుర్వినియోగం ఒక పెరుగుతున్న సమస్యగా మారిందని, ఇది వ్యక్తులకే కాకుండా కుటుంబాలు సమాజాన్ని కూడా ప్రభావితం చేస్తున్న దని అన్నారు. యువత ముఖ్యంగా డ్రగ్స్ వాడటం వలన తీవ్రమైన అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటూ మానసిక స్థిరత్వం కోల్పోవడమే కాకుండా నేరాల పెరుగుదలకు కారణమవుతున్నారని అన్నారు. మాదకద్రవ్యాలకు అలవాటు పడకుండా దూరంగా ఉన్నప్పుడే మంచి పౌరులుగా ఎదుగుతారని పేర్కొన్నారు. ఎక్కువగా గంజాయి మత్తులో పడి జీవితాలను పాడు చేసుకుంటున్నారని, క్షణికానందం కోసం నిండు జీవితాన్ని బలి చేసుకోవద్దని ఒకసారి అలవాటు పడితే అది వ్యసనంగా మారుతుంది అని, మత్తుకు బానిసలు కావద్దని, ఈ సందర్భంగా యువతకు సూచించారు.

## శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి నిత్యాన్న ప్రసాద వితరణలో పట్టణ వేద
## హాస్పిటల్ డాక్టర్ జయవర్ధన్ రెడ్డి,జాష్ణవి దంపతులు

**గుంతకల్లు మార్చి 22 సూర్య న్యూస్ :** శ్రీ లక్ష్మీనారాయణ స్వామి రాతి దేవస్థానం నందు స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి మొలగవెల్లి గ్రామం ఆలూరు మండలం, కర్నూలు





జిల్లా శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి భజన బృందం వారిచే అధ్యక్ష కార్యదర్శులు ధనంజ య సంజీవయ్య 20 మంది సభ్యులు పాల్గొనడం జరిగినది. అనంతరం తలారి పరుశురాముడు మాట్లాడుతూ నిత్యాన్న ప్రసాద వితరణ 777 వ రోజు భాగంగా పట్టణ వేద హాస్పిటల్ ఫౌండర్ ప్రముఖ డాక్టర్ జయవర్ధన్ రెడ్డి జాష్ణవి దంపతుల పెద్ద కూతురు ఉమాశ్రీ పుట్టినరోజు సందర్భంగా ఈరోజు అన్న ప్రసాదం వారి కుటుంబ సభ్యులు చేతుల మీదుగా అన్న ప్రసాదం జరిగినది. ఆలయ అభివృద్ధికి వారి సహకారం గా 10.116/ రూ ఇవ్వడం జరిగింది. మరియు రుద్రమ్మ శంకర గౌడ్ అన్న ప్రసాద వితరణకు నగదు ఇవ్వడం జరిగినది. సహాయ సహకారాలు అందిస్తున్న భక్తులందరికీ ధన్యవాదాలు తెలియజేస్తూ శ్రీశ్రీ లక్ష్మీనారాయణ స్వామి వారి దివ్య ఆశీస్సులు అందరికీ ఎల్లవేళలా ఉంటాయని ఉండాలని మనసారా స్వామి అమ్మవారిని కోరుకుంటూ ప్రతి ఒక్కరూ పిల్లల పుట్టినరోజులు పెళ్లి రోజులు నూతన ఉద్యోగాలు మన ఇంటిలో ఏమైనా శు భకార్యాలు ఉన్నచో నిత్య అన్న ప్రసాదములో వందల మందికి మీ కుటుంబ సభ్యులు చేతుల మీదుగా అన్న ప్రసాదం చేసుకొనవచ్చును. ఈ కార్యక్రమంలో తలారి శకుంతలమ్మ ,మల్లికార్జున స్వామి, శివ ,రత్న, శశికళ ,నారాయణ అయ్యప్ప సేవకులు తదితరులు పాల్గొన్నారు.

## జాబ్ మేళా కు విశేష స్పందన

**హలహర్వి మార్చి 22 సూర్య న్యూస్ :** జాబ్ మేళాకు విశేష స్పందన లభించిందిని జిల్లా స్కిల్ డెవలప్మెంట్ అధికారి ఎల్ ఆనంద్ రాజ్ కుమార్,ప్రిన్సిపల్ వి రమాదేవి పేర్కొన్నారు. శనివారం



ప్రభుత్వం జూనియర్ కళాశాలలో నైపుణ్యాభివృద్ధి మరియు శిక్షణ శాఖ,ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారి ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతీ,యువకుల కొరకు జాబ్ మేళా నిర్వహించారు. ఈ జాబ్ మేళా నందు వైయస్ కే ఇన్ఫోటెక్ ప్రైవేట్ లిమిటెడ్,గ్రీన్ టెక్ ఇండస్ట్రీస్,యంగ్ ఇండియా ప్రతినిధులు ఉద్యోగాల కొరకు ఇంటర్వ్యూ లు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దాదాపుగా 68 మంది నిరుద్యోగ యువతీ,యువకులు పాల్గొన్నారు. వీరిలో 44 మంది ఉద్యోగాలకు ఎంపిక అయ్యారు. ఈ కార్యక్రమంలో స్కిల్ హబ్ కోఆర్డినేటర్ వీరేష్,స్కిల్ హబ్ ట్రైనర్ మన్సూర్ అలీ,ప్రభుత్వ జూనియర్ కళాశాల సిబ్బంది,నైపుణ్యాభివృద్ధి మరియు శిక్షణ శాఖ సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ అహోబిల మఠం పీఠాధిపతి వారికి తిరుమల దేవుని సత్కారం

**ఆళ్లగడ్డ మార్చి 22 సూర్య న్యూస్** శ్రీ అహోబిల క్షేత్రానికి తిరుమల దేవాలయానికి అవి నా బావ సంబంధం ఉంది 108 దివ్య దేశాలలో ఆంధ్రదేశంలో ఉన్న రెండే రెండు దివ్య దేశాలు ఇవి తిరుమల శ్రీనివాసుడు అహోబిల లక్ష్మీనరసింహాని ఆరాధకుడు అహోబిలేశ్వరుడిచే త్రిదండ సన్యాసములు పొందిన ఆదివారం శతగోప యతి తిరుమలకు సోపాన మార్గమును నిర్మించి స్వామివారికి నందనవనమును ఏర్పాటు చేశారు తిరుమల ఆలయ కవి అన్నమయ్య అహోబిల మఠం స్థాపనచార్యులైన ఆదివన్ శతగోప యతికి శిష్యులు ఇలా ఎన్నో విశేషాలు గల అహోబిల తిరుమల క్షేత్రాల సంబంధం నేడు సహకారమైనది శ్రీ అహోబిలం లక్ష్మీనరసింహస్వామి దేవాలయ పరంపర ధర్మకర్త శ్రీ ఆదివాన్ శతగోప యతికి 46వ తరమైన మహోబిల మఠం ప్రస్తుత పీఠాధిపతి శ్రీ వన్ శతగోప శ్రీ రంగనాథ యతీంద్ర మహాదేశికులు శనివారం రోజు ఉదయం తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని అహోబిలం శిష్యులతో కూడి మంగళాశాసనం చేశారు ఆలయం వద్దకు చేరుకున్న



పీఠాధిపతి వారికి తిరుమల ఆలయ సంప్రదాయం ప్రకారం టిటిడి కార్యనిర్వహణాధికారి సమక్షంలో అర్చకులు మొదట యుక్తక పాల్ స్వాగతం పలికారు ఈ సందర్భంగా స్వామివారి సాతారీని పంచముద్రగ్మకంగా పీఠాధిపతి వారికి సమర్పించారు అనంతరం పీఠాధిపతి వారు మహాద్వారం గుండా ఆలయంలోకి ప్రవేశించి ధ్వజస్తంభం వద్ద నమస్కరించారు అనంతరం సన్నిధిలోకి ప్రవేశించారు కుల శేఖర గొప్పది వద్ద శ్రీ పీఠాధిపతి వారికి శేష వస్త్రం బహుకరించారు అనంతరం శ్రీ అహోబిలం మఠం శిష్యులు శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని తమ ఆచార్యుల సమక్షంలో దర్శించుకున్నారు అనంతరం శ్రీ అహోబిల మఠం పీఠాధిపతి వారిని టీటీడీ అధికారులు చిత్ర గజ తురగాది సంస్థ రాజోపచారములతో అహోబిలం మఠానికి తీసుకొని వచ్చారు అహోబిలం మఠం వద్ద టీటీడీ ఈవో శ్రీ శ్యామలరావు శ్రీ అహోబిల మఠం పీఠాధిపతుల వారి ఆశీస్సులు అందుకున్నారు. ఈ నెల 26న తిరుమలలో జరిగే అన్నమాచర్య వర్ధంతి మహోత్సవంలో శ్రీ అహోబిలం మఠం పీఠాధిపతి వారు ముఖ్య అధ్యక్షులుగా పాల్గొంటారు.

## సప్తగిరి కళాశాలలో...
# ఎంబీఏ,ఎంసీఏ మేనేజ్మెంట్ పేస్టివల్

**హిందూపురం మార్చి 22సూర్య న్యూస్** స్థానిక పట్టణ పరిధిలోని సప్తగిరి ఎంబీఏ,ఎంసీఏ కళాశాలలో ప్రిన్సిపల్ నారాయణరెడ్డి ఆధ్వర్యంలో మేనేజ్మెంట్ ఫెస్టివల్ జరిగింది. ఈ




కార్యక్రమంలో డిఎస్పి మహేష్, హిందూపురం మున్సిపల్ చైర్మన్ రమేష్ కుమార్, బాలాజీ ఎడ్యుకేషనల్ సొసైటీ స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో డీ ఎస్ పి మహేష్ మాట్లాడుతూ, విద్యార్థి జీవితం క్రమశిక్షణతో కూడి ఉండాలన్నారు. క్రమశిక్షణతోనే చక్కటి విద్యాభ్యాసం అలవడుతుందన్నారు విద్యాభ్యాసన సమయంలో ఇతర విషయాలపై మనసు మళ్లించరాదన్నారు. అప్పుడే ప్రతి విద్యార్థి సమాజంలో ఉన్నత వ్యక్తిగా జీవిస్తారన్నారు. చైర్మన్ రమేష్ కుమార్ మాట్లాడుతూ, ప్రతి విద్యార్థి తన భవిష్యత్తును గుర్తించుకొని విద్యను అభ్యసించాలన్నారు. ఉన్నతమైన ఆశయాలతో విద్యను అభ్యసించిన రోజున సమాజంలో ఉత్తమ పౌరుడుగా గుర్తింపబడతారన్నారు. ప్రతి విద్యార్థి దేశాభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. బాలాజీ ఎడ్యుకేషనల్ సొసైటీ ప్రత్యేక అధికారి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, ఎంబీఏ,ఎంసీఏ కోర్సు లు జీవిత గమ్యాన్ని నిర్దేశిస్తాయన్నారు. ఈ కోర్సుల్లో చదువుతో పాటు మెళుకువలను నేర్చుకోవాలన్నారు. ఎంబీఏ, ఎంసీఏ కోర్సులు పూర్తి చేసుకున్న విద్యార్థులు కొన్ని మెలకువలు పాటిస్తే ఉద్యోగ అవకాశాలు మన వద్దకే వస్తాయన్నారు. మీ తరువాతి వారికి ఆదర్శప్రాయంగా నిలవాలని సూచించారు. ఎంబీఏ,ఎంసీఏ ఉత్తీర్ణులైన తర్వాత ఏదో ఒక ఉద్యోగంలో చేరి భవిష్యత్ ప్రణాళికను రూపొందించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సప్తగిరి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనాథ్ రెడ్డి,కళాశాల పాలనాధికారి గంగిరెడ్డి, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ

**పలుచోట్ల చలివేంద్రాలు ఏర్పాటు**

**గుంతకల్లు మార్చి 22 సూర్య న్యూస్ :** ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ఆదేశాల మేరకు గుంతకల్లు పట్టణం లోని 25 వ వార్డు కౌన్సిలర్ అరుణ సమక్షంలో 10 లక్షల రూపాయలతో






సిసి రోడ్డు నిర్మాణం కోసం గుంతకల్లు నియోజకవర్గం ఎమ్మెల్యే గుమ్మనూరుజయరాం సోదరుడు గుమ్మనూరు నారాయణస్వామి పూజచేశారు. అలాగే గుంతకలు3 పట్టణం లోని పలుచోట్ల చలివేంద్రాలను ప్రారంభించారు. కసాపురం రోడ్డు లోని వాల్మీకి సర్కిల్ 18 వ వార్డు మాజీ కౌన్సిలర్ తలారి సరోజమ్మ ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ప్రారంభించి అలాగె ట్రావెల్స్ బంగ్లా సర్కిల్ , మార్కెట్ యార్డు ఏర్పాటు చేసిన చలివేంద్రాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ భవాని,తెలుగుదేశం పార్టీ లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి మరియు మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ బి.ఎస్.కృష్ణారెడ్డి పట్టణ అధ్యక్షులు బండారు ఆనంద్, మున్సిపల్ కమిషనర్ నయీమ్ అహ్మద్,తలారి మస్తానప్ప చిప్పగిరి ప్రతాప్, వార్డ్ ఇంచార్జ్ నందీశ్వర్, కౌన్సిలర్ ప్రభాకర్,కౌన్సిలర్ కృపాకర్ ,మాజీ కౌన్సిలర్ అంజి , బెస్త శివశంకర్, సతీష్,అరుణ్, కళ్యాణ్ బాబు హనుమంతు , పెంచలపాడు వెంకటేశ్వర్లు మరియు కూటమి ప్రభుత్వ నాయకులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బార్ అసోసియేషన్ సహాయ కార్యదర్శి
# రవిమోహన్ కు సన్మానం


**డోన్ మార్చి 22 సూర్య న్యూస్** బార్ అసోసియేషన్ సహాయ కార్యదర్శి గా ఏకగ్రీవంగా ఎన్నికైన జె. రవి మోహన్ ను సీపీఐ నాయకులు సన్మానించారు. డోన్ బార్ అసోసియేషన్



ఎన్నికల్లో సహాయ కార్యదర్శి గా రవి మోహన్ నామినేషన్ వేశారు. అయితే ఆపదవికి ఇతరులు నామినేషన్ వేయలేదు. దీంతో ఆయన ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు...శనివారం సీపీఐ న్యాయవదులు,నంద్యాల జిల్లా కార్యదర్శి, న్యాయవాది ఎన్. రంగనాయుడు, కౌన్సిలర్, న్యాయ వాది పి. సుంకయ్య,సీపీఐ మండల, పట్టణ కార్యదర్శులు బి.నారాయణ, యం. రాముడు, మాజీ మండల కార్యదర్శి పులిశేఖర్, న్యాయవాదులు డివి రంగారెడ్డి, శేష శయన రావు,ఆర్, రాముడు,మద్దయ్య యాదవ్,యం. శ్రీనివాసులు, కావీశ్వరుడు జి. మద్దిలేటి తదితరులు సన్మానించారు. ఈసందర్భంగా రంగనాయుడు మాట్లాడుతూ రవిమోహన్ కుటుంబం సీపీఐ పార్టీ లో కొనసాగుతుందన్నారు. విద్యార్థి దశ నుండి ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ లో జిల్లా స్థాయిలో పనిచేశారన్నారు. ప్రస్తుతం సీపీఐ కృష్ణగిరి మండల సహాయ కార్యదర్శిగా, బి. బొంతి రాళ్ల సర్పంచ్ గా ఉన్నారన్నారు. ఒక వైపు న్యాయవాది వృత్తిలో....మరో వైపు రాజకీయాల్లో చురుగ్గా ఉన్నాడని కొనియాడారు. రాబోవు కాలంలో మరిన్ని పదువులు పొందాలని ఆకాంక్షించారు.

## షిరిడీ సాయినాధుని ఆశీస్సులు ప్రజలందరికీ కలగాలి

**రామాపురం మార్చి 22 సూర్య న్యూస్ :** శోభాయమానంగా షిరిడీ సాయి ఆలయ వార్షికోత్సవ పూజలు జరుగుచుండడం అభినందనీయమని మాజీ ఎంఎల్ఏ గడికోట




మోహన్ రెడ్డి అన్నారు. రాయచోటి పట్టణం ఎస్ ఎన్ కాలనీ లో వెలసిన షిరిడీ సాయి బాబా ఆలయ 25 వ వార్షికోత్సవ పూ జల్లో శనివారం మోహన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సం దర్భంగా ఏర్పాటు చేసిన హెూమాలలో పాల్గొన్నారు. షిరిడీ సాయినాధుని దర్శిం చి ప్రత్యేక పూజలు నిర్వ హించారు. ఆలయ వార్షికోత్సవం సందర్భంగా వైభవోపేతంగా, భక్తి శ్రద్ధలతో హెూమా లు, పూజలు నిర్వహించడం అభినందనీయమన్నారు. షిరిడీ సాయి నాధుని ఆశీస్సులు ప్రజలందరికీ కలగాలని, వర్షాలు సంవృద్ధిగా కురవాలని మోహన్ రెడ్డి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ డా బయారెడ్డి, కమిటీ సభ్యులు, లయన్ నాగేశ్వర్ రావు,సూరం వెంకట సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాధించటానికి శ్రామిక శక్తితో పాటు
# యాంత్రిక శక్తి అవసరం

**మణుగూరు ఏరియాను సందర్శించిన డైరెక్టర్ కొప్పుల వెంకటేశ్వర్లు**

**మణుగూరు మార్చి 22 సూర్య న్యూస్:** మణుగూరు ఏరియా నుండి ఏటా పెరుగుతున్న బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాధించటానికి శ్రామిక శక్తితో పాటు యాంత్రిక శక్తి కూడా ఎంతో అవసరమని డైరెక్టర్ (పిఅండ్ పి) (పిఏ అండ్ డబ్ల్యూ) కొప్పుల వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం మణుగూరు ఏరియాలో డైరెక్టర్ కొప్పుల వెంకటేశ్వర్లు పర్యటన చేశారు. అనంతరం జియం కార్యాలయంలో జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్, సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. రక్షణతో కూడిన ఉత్పత్తి, ఉత్పాదకత, రవాణా చేయాలని 2024-25 సంవత్సరపు వార్షిక బొగ్గు ఉత్పత్తి లక్ష్యమైన 72 మిలియన్ టన్నుల ఉత్పత్తికి కృషి చేయాలని, వేసవికాలంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నూతనంగా డైరెక్టర్ (పిఅండ్ పి) పదవి బాధ్యతలు స్వీకరించిన ఆయన మొదటిసారిగా మణుగూరు ఏరియాలో విచ్చేయగా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ ఘన స్వాగతం పలికారు. వివిధ విభాగాతిపతులతో కలిసి శాలువాతో సన్మానించారు.





అనంతరం డైరెక్టర్, జియం లతో కలిసి ఓసి-2 గనిని వ్యూ పాయింట్ ద్వారా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మణుగూరు ఏరియా నుండి అధికోత్పత్తి కి అవసరమైన అన్నీ రకాల వనరులను యాజమాన్యం వెంటనే ఆమోదం తెలుపుతుందన్నారు. సింగరేణి మొత్తంలో అధికోత్పత్తి సాధనలో ఆగ్ర భాగంగా నిలిచిన మణుగూరు ఏరియా 2024-25 సంవత్సరపు ఏరియా నిర్దేశిత వార్షిక లక్ష్యమైన 126.5 లక్షల టన్నుల టార్గెట్ ను చేరుకొనుటకు అధికారులు, కార్మికులు, సూపర్ వైజర్లు సమిష్టి కృషితో అధికోత్పత్తికి పాటు పడాలన్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరములో తేదీ 22.03.2025 నాటికే 100 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి సాదించడం ఎంతో అభినందనీయమన్నారు. సమిష్టి కృషితో ఈ ఘనతకు కారకులైన పికేఓసి-2 ఉద్యోగులకు, సూపర్ వైజర్లకు, అధికారులకు, యూనియన్ల ప్రతినిధులకు డైరెక్టర్ అభినంధనలు తెలిపారు. ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తూ రానున్న రోజులలో మరిన్ని రికార్డులను అధిగమించి నిర్దేశించిన ఉత్పత్తి, ఉత్పాదక లక్ష్యాలను నాణ్యతా ప్రమాణాలతో, రక్షణతో సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్వో టు జియం డి శ్యామ్ సుందర్, ఏరియా ఇంజనీర్ ఆర్ శ్రీనివాస్, ఏజెంట్ కొండాపురం వీరభద్ర రావు, ప్రాజెక్ట్ అధికారి పికేఓసి టి. లక్ష్మీపతి గౌడ్, ప్రాజెక్టు అధికారి మణుగూరు ఓసి శ్రీనివాస చారి, డిజిఎం(పర్సనల్) ఎస్ రమేశ్, డిజిఎం (ఐఈడి) కె వెంకటరావు, డిజిఎం(ఎఫ్అండ్ఏ) ఎం. అనురాధా, డా. శేషగిరి, డిజిఎం(కేసిహెచ్పి) మధన్ నాయక్, డిజిఎం(పర్చేస్) శ్రీనివాస మూర్తి, ప్రాజెక్ట్ ఇంజనీర్ పికేఓసి వీరభద్రుడు, మేనేజర్ మణుగూరు ఓసి బైరెడ్డి వెంకటేశ్వర్లు, ఏరియా సెక్యూరిటీ అధికారి కె శ్రీనివాస్, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

సూర్య



## మీసేవ సర్వీసుల పునరుద్ధరణ చేయడం శుభ పరిణామం

: ఆర్కే మీసేవ రామకృష్ణ



సి.బెళగల్ మార్చి 22 సూర్య న్యూస్ మండలంలోని ఆర్కే మీసేవ నిర్వాహకుడు రామకృష్ణ, శాసనసభ అసెంబ్లీ సమావేశాలలో ఐటి మరియు విద్యాశాఖ మంత్రి వర్యులు నారా లోకేష్ మీసేవల సర్వీసులను పునరుద్ధరణ చేయడం వలన మీసేవ నిర్వాహకులకు శుభ పరిణామమని, గతంలో మీసేవ సర్వీసులను తొలగించి సచివాలయులకు బదిలీ చేయడం వలన ఆర్థికంగా చాలా ఇబ్బందులు పడ్డామని,సర్వీసులను పునరుద్ధరణ చేయడం వలన కూటమి ప్రభుత్వంపై సంతోషాన్ని వ్యక్తం చేశాడు.

## ప్రజలకు కనీసఅవసరాలు కూడా తీర్చలేని ప్రభుత్వాలు ఎందుకు..?

**ధర్మవరం మార్చి 22 సూర్య న్యూస్** ధర్మవరం మున్సిపాలిటీ పరిధిలోని స్థానిక వైస్సార్ కాలనీ లో నెలకొన్న సమస్యలపై శనివారం వార్డు పర్యటన చేసి స్థానిక ప్రజలను అడిగి



తెలుసుకున్న సి పి ఎం పార్టీ నాయకులు ఆలకుంట మారుతీ, సీనియర్ నాయకులు ఎస్ ఎచ్ బాషా, టీ,అయూబ్ ఖాన్, గుంపుహరి, ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఈ కాలనీ ఏర్పడి ఇరవై సంవత్సరాలైన ఇంతవరకు ప్రజలకు కనీస అవసరాలైన రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, వీధిలైట్లు పదిరోజులకి ఒక సారి కూడారాని త్రాగునీరు, అయినా మున్సిపాలిటీ అధికారులు గానీ, ప్రజా ప్రతినిధులకు గాని, పట్టించుకోకపోవడం గమనార్హంఅని ఇక్కడి ప్రజలు తమ ఆవేదనను తెలియజేసారన్నారు. ఏ పనికి అయినా నీరు ప్రధాన అవసరం అని, అటువంటిది నీరు సక్రమంగా సరఫరా చేయక పోతే, కాలనీవాసులు ఎక్కడకెళ్ళి తెచ్చుకోవాలని అంటున్నారు, మున్సిపల్ కమీషనర్ ఈకాలనీలో సమస్యలపై తక్షణమే ఇక్కడ పర్యటించి వీరికి ఒక పరిష్కార మార్గం చూపాలని కోరారు, ఇక రోడ్లు అయితే ఎక్కడ వేయలేదని, అందువలన గుంతలుపడి అస్తవ్యస్తంగా మారిపోవడంతో రాత్రిపూట ఈ కాలనీ లోపలికి ఆటోవాళ్ళు రావాలన్న, ద్విచక్ర వాహనాల్లో రావాలన్నా జంకుతున్నారు, అందులోను కాలనీ మొత్తానికి ఒక్కటే డ్రైనేజీ ఉండడం వల్ల ఇళ్ల ముందే మురుగు నీరు నిల్వ ఉండి పోయిందన్నారు, ఇలా పరిసరాలు అపరిశుభ్రంగా ఉండడం వల్ల, రోగాలు ప్రబలి ఇక్కడి పిల్లలు వృద్దులు అందరూ ఆసుపత్రుల చుట్టూ తిరుగాల్సి వస్తున్నదని వాపోయారు. ఈ విదంగా ఉంటే పాములు, విషపురుగులు అదికంగా ఉంటాయని ఇటువంటి చోట రాత్రి వేళల్లో బయటకి రావాలంటేనే బయపడి జీవనం సాగిస్తున్నారని, అందువలన తక్షణమే ప్రజా ప్రతినిధులు, అధికారులు ఈ వైస్సార్ కాలనీ లో నెలకొన్న సమస్యలని పరిష్కరించాలని, లేని పక్షంలో సి పి ఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రజలతో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు ఖాదర్ బాషా, హైదర్ వలి, వెంకటస్వామి, మహబూబ్ పీరా తదితరులు పాల్గొన్నారు.

## మహాజన నేత మంద కృష్ణ చిత్రపటానికి క్షీరాభిషేఖం చేసిన ఎమ్మార్పీఎస్ నేతలు

**మణుగూరు మార్చి 22 సూర్య న్యూస్:** మున్సిపాలిటీ పరిధిలోని విఠల్ రావు నగర్ సెంటర్లలో మంద కృష్ణ మాదిగ చిత్రపటానికి ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ నేతల ఆధ్వర్యంలో



శుక్రవారం రాత్రి క్షిరాభిషేఖం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎస్సి వర్గీకరణ కోసం మూడు దశాబ్దాలుగా అలుపెరుగని పోరాటాలు చేసి 59 కులాలకు సమన్యాయం చేసిన మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎమ్మార్పీఎస్) వ్యవస్థాపకులు, పద్మశ్రీ అవార్డు గ్రహీత, మహాజన నేత మంద కృష్ణ మాదిగ మరో అభినవ అంబేద్కర్ అని కొనియాడారు. రాబోయే రోజుల్లో మంద కృష్ణ అన్న ఎటువంటి కార్యక్రమాలకు పిలుపునిచ్చిన అందరం కలిసికట్టుగా ముందుండి విజయవంతం చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సింగరేణి రిటైర్డ్ కార్మికుడు కాజీపేట కృష్ణ, మాట్ల బాబురావు, దీపాక నర్సయ్య, సిద్దేల హుస్సేన్, బోయిళ్ల వెంకటేశ్వర్లు, మంద కృష్ణ, మంద కోటేశ్వరరావు, మిద్దెపాక మురళి, నెమెళ్ళ వెంకటేష్, మాట్ల రఘుపతి, సిరికొండ రవి, మున్నూరు కాపు సంఘం నేత తీగల కొమరయ్య స్వామి, రజక సంఘం నేతలు గుడికందుల కుమారస్వామి, ముక్కెర రాజేష్, ముదిరాజ్ సంఘం నేత సురేష్, యాదవ సంఘం నేత శివరామకృష్ణ, ఎమ్మార్పీఎస్ మహిళ నాయకురాలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఆయుష్మాన్ భారత్ పథకం కింద ఉచిత కంటి ఆపరేషన్లు


**మణుగూరు మార్చి 22 సూర్య న్యూస్:** పినపాక నియోజకవర్గంలో కంటి సమస్యలతో బాధపడుతున్న, ఇంకా కంటి ఆపరేషన్లు చేయించుకోవాలనుకునేవారు ఈ నెల 24న



సోమవారం ఏరియా హాస్పిటల్ మణుగూరుకు వచ్చి కంటి పరీక్షలు చేయించుకోవాలని ఆప్తాల్మిక్ అధికారి జి. సంజీవరావు శనివారం ప్రకటన లో తెలిపారు. తెలంగాణ ప్రభుత్వమే ఆయుష్మాన్ భారత్ పథకం కింద ఉచిత కంటి ఆపరేషన్లు చేపిస్తుందని, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి భద్రాచలం వారి అనుమతి లేని కంటి ఆసుపత్రులలో ఆపరేషన్లు చేయించుకోవద్దని సూచించారు. సింగరేణి వారి సహకారంతో ఒక వారంలో కంటి ఆపరేషన్ల కొరకు ఉచిత ప్రయాణం ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలియజేశారు.

## ధర్మవరం నియోజకవర్గం టీడీపీ ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ ఆదేశాల 18 వార్డు పర్యటన

**ధర్మవరం మార్చి 22 సూర్య న్యూస్** పట్టణం లో టీడీపీ ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ ఆదేశాల మేరకు 18వ వార్డు పర్యటన గాంధీనగర్ వార్డు ప్రజలు అభిప్రాయాలు



సేకరణ అందులో భాగంగా సందు లో రాత్రి పూట ఇబ్బంది కారంగా ఉంది.మా సందులో దొంగలు వస్తున్నారు మాకు ఎలాగైనా దయచేసి రెండు లైట్లను వేపించండి 18 వ వార్డు ప్రజలు కోరారు వెంటనే వార్డు ఇంచార్జ్ స్పందిస్తూ కత్తుల బాబ్జి స్వంత ఖర్చు తో మున్సిపల్ లైట్ మ్యాన్ అనిల్ సహకారం తీసుకొని అయన నాకు వెన్నంట ఉండి నేను దగ్గర ఉండి వేపించిన 18వ వార్డు టీడీపీ ఇంచార్జ్ కత్తుల బాబ్జి ఈ కార్యక్రమం లో పాల్గొన్న టీడీపీ కమిటీ నెంబర్స్ స్టోర్ డీలర్ నాగరాజు, పసవాలా నల్లప్ప, మిడతల ఆంజనేయులు, కూరబ బాలయ్య పాల్గొన్నారు.

# ఆయకట్ట రస్తాను బాగు చేయాలి: సిపిఎం

**ఆదోని మార్చి(రూరల్ ) 22సూర్య న్యూస్ :** మండల పరిధిలో ని హానవాలు గ్రామంలో సిపిఎం పార్టీ చేపట్టిన ప్రజా చైతన్య యాత్రలో భాగంగా గ్రామంలో గ్రామ ప్రజలను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యవర్గ సభ్యులు బి వీరారెడ్డి జే రామాంజనేయులు మండల కమిటీ సభ్యుడు భాష లు మాట్లాడుతూ గత 20 సంవత్సరాలు క్రితం మట్టి వేసి రెడీ చేసినటువంటి ఆ యొక్క దారిని ఇప్పటివరకు బాగు చేయకపోవడం చాలా దురదృష్టకరం ఆ రోడ్డు వెంబడి సుమారు 350 ఎకరాల వరకు ఉన్నాయి ఆయకట్టి దారి వెంబడి పండించిన పంటను తీసుకురావడానికి అదేవిధంగా పంటకు అవసరమయ్యే ఎరువులు వ్యవసాయానికి సంబంధించినటువంటి పరికరాలు తీసుకోవడానికి చాలా ఇబ్బందికరంగా ఉందని అన్న పోయే సమయంలో ఆటో ట్రాక్టర్లు బోల్తా పడిన సందర్భాలు కూడా ఉన్నాయి. బాగు చేయాలని సిపిఎం పార్టీగా ఎన్నోసార్లు అధికారులు దృష్టికి తీసుకువచ్చిన పట్టించుకునే పరిస్థితి లేదు కాబట్టి ఖచ్చితంగా




ప్రభుత్వం పాలకులు దీనిపై శ్రద్ధ వహించి ఆయకట్టు దారి బాగు చేయాలని, అదేవిధంగా గ్రామంలో సిసి రోడ్లు డ్రైనేజీలు కొన్ని ఏరియాలలో మంచినీటి సమస్య వంటి సమస్యలు అనేకం ఉన్నాయి ఇప్పటికైనా ప్రభుత్వం గొప్పలు చెప్పుకోవడం పోయి ఈ యొక్క సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని సిపిఎం పార్టీగా మేము డిమాండ్ చేస్తూ ఉన్నాము, అదేవిధంగా ఎన్నికల గా ఉంటే ముందు ఇస్తామని చెప్పినా సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయాలని, మండలంలోని అన్ని గ్రామాలలో మంచినీటి సమస్య 10 నుంచి 15 రోజులకు ఒకసారి వస్తున్నాయి వేసవికాలంలో ఈ విధంగా ఉంటే ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు, రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు అలాగే నిరుద్యోగ యువత ఉపాధి అవకాశాలు లేక ఇబ్బందులు పడుతున్నారు, ఉపాధి కూలీలు వేతనాలు రాక ఇబ్బందులు పడుతున్నారు ,ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి సమస్యలను పరిష్కరించాలని సిపిఎం పార్టీగా డిమాండ్ చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు రహీం, దస్తగిరి భాషా గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఏప్రిల్ 4న నూతన యాదవ సంఘం కమిటీ ఎన్నిక

**కాలమ్మ గుడి వద్ద యాదవ కులస్తులు అందరూ హాజరు కావాలని**

**సోమందేపల్లి మండల యాదవ కులస్తులు పిలుపునిచ్చారు**

**సోమందేపల్లి మార్చి 22 సూర్య న్యూస్** రాజకీయంగా ఆర్థికంగా విద్యాపరంగా అన్ని రకాలుగా ఇనుపబడిన యాదవ కులస్తుల ఐక్యత కోసం కుల అభివృద్ధి కోసం ఏప్రిల్ 4



ను నూతన యాదవ సంఘం కమిటీ ఎన్నిక ఉంటుందని యాదవ్ సంఘం నాయకులు పేర్కొన్నారు. శనివారం స్థానిక పాత ఊరిలోని కాలమ్మ గుడి వద్ద యాదవ కులస్తులు సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2008న వేణు మాధవ యాదవ వెల్ఫేర్ సొసైటీ సంఘం నామకరణంతో సంఘం ఏర్పాటు చేసుకున్నామని అయితే గతంలో చేర్పులు మార్పులతో కమిటీ ముందుకు సాగుతోందని గత రెండు సంవత్సరాల క్రితం కమిటీ ఎన్నుకోవడం జరిగిందని ప్రస్తుతం ఆ కమిటీని రద్దు పరచుకుంటూ నూతన కమిటీ ఎన్నికకు చర్చించుకున్నట్లు తెలిపారు. ఏప్రిల్ 4న నూతన వేణు మాధవ వెల్ఫేర్ సొసైటీ సంఘం ఎన్నిక జరుగుతుందని యాదవ సంఘం నాయకులు తెలియజేశారు. ఈ సమావేశానికి మండలంలోని ప్రతి ఒక్క యాదవ కులస్తుడు హాజరుకావాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు జి మహేష్ యాదవ్, జిపి నరసింహ యాదవ్,శివశంకర్ యాదవ్, హరికృష్ణ యాదవ్, ఏజీ నరసింహులు యాదవ్ ,శ్రీనివాస్ యాదవ్, ఉపేంద్ర యాదవ్, రమేష్ యాదవ్, నాగరాజ్ యాదవ్, రాజగోపాల్ యాదవ్, గోపాల్ యాదవ్, మైలారి యాదవ్,ఈశ్వరప్ప యాదవ్, అంజి యాదవ్, ఓబులేష్ యాదవ్, మురళి యాదవ్ ,ఈశ్వరప్ప యాదవ్, భద్రి యాదవ్, నరేష్ కుమార్ యాదవ్, గోపాల్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## ఏ-2 సునీల్ యాదవ్‌కూ... ప్రాణభయమే..!



**రామాపురం మార్చి 22 సూర్య న్యూస్ :** వైఎస్ వివేకా హత్య కేసులో సాక్షులుగా ఉన్న వారికే కాదు నిందితులుగా ఉన్న వారికి కూడా ప్రాణభయం వెంటాడుతోంది. వివేకాను గొడ్డలితో నరికిన వ్యక్తిగా సీబీఐ చార్జిషీట్‌లో పేర్కొన్న సునీల్ యాదవ్ కడప ఎస్పీని కలిసి తనను వైసీపీ వాళ్లు బెదిరిస్తున్నారని రక్షణ కల్పించాలని కోరారు. సునీల్ యాదవ్ బెయిల్ మీద బయటకు వచ్చిన తర్వాత వైసీపీ క్యాంప్ కు వ్యతిరేకంగా మాట్లాడుతున్నారు. వివేకా హత్య వెనుక ఉన్నది అందరూ చెప్పుకుంటున్న వాళ్లే అన్నట్లుగా మాట్లాడుతున్నారు. కొన్ని మీడియా చానళ్లకు ఇంటర్వ్యూలు కూడా ఇచ్చారు. దస్తగిరి తరహాలో సునీల్ మాట్లాడుతూండటం సంచలనంగా మారింది. ఈ క్రమంలో ఆయనకూ బెదిరింపులు వస్తున్నాయని ఎస్పీకి ఫిర్యాదు చేశారు. ఇప్పటికే సునీల్ యాదవ్ ఇంటి పోలీసులు పికెటింగ్ ఏర్పాటు చేశారు. రక్షణ కల్పించే అంశాన్ని పరిశీలిస్తున్నారు. మరో వైపు హత్య అనే సినిమాపై కూడా ఎస్పీకి సునీల్ యాదవ్ ఫిర్యాదు చేశారు. ఇందులో తన తల్లిని అసభ్యంగా..క్రూరంగా చూపించారని.. మండిపడ్డారు. ఈ సినిమాను తీయించింది వైసీపీ నేతలేనని.. హత్యలో ఎనిమిది మంది పాల్గొంటే.. నలుగురే పాల్గొన్నట్లుగా చూపించారన్నారు. ఈ సినిమాను నిలిపివేయించాలని.. చర్యలు తీసుకోవాలని కోరారు. ఇప్పటికే అప్రూవర్ గా మారిన దస్తగిరి ప్రాణ భయం ఉందని చెప్పడంతో ఆయనకు భద్రత పెంచారు. వరుసగా సాక్షులు మరణిస్తూండటం.. మరో వైపు కేసు విచారణ ముందుకు సాగకపోవడంతో సాక్షులు, పాత్రధారులైన నిందితులు భయపడుతున్నారు. అసలు సూత్రధారులు సాక్ష్యాల్లేకుండా చేసేందుకు ఏం చేసేందుకైనా వెనుకాడరని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## హృదయాలను రమ్మింపజేసిన సత్యహరిచంద్ర పౌరాణిక నాటకం

**పామిడిమార్చి 22 సూర్య న్యూస్ :** పట్టణంలోని పంచాయతీ కార్యాలయం ఆవరణంలో శుక్రవారం రాత్రి ఉచితముగా ప్రదర్శించిన సత్యహరిచంద్ర అను రంగస్థలం పౌరాణిక నాటకం



ప్రజలను హృదయాలను ఎంతో ఆకట్టుకొని రమ్మింప జేసింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సృజనాత్మక సమితి మరి యు భాషా సాంస్కృతిక శాఖ వారి సహాయ సహకారము లతో స్థానిక స్వరరాగ నాటక కళాసమితి ఉచిత శిక్షణా లయం వారిచే సత్య హరిశ్చంద్ర పౌరాణిక నాటకం జన రంజికంగా ప్రదర్శించారు. కళాకారులందరూ పోటాపోటీగా వారి వారి నటన చాతుర్యం,మదుల గానముల చేత నాటకాన్ని రక్తి కట్టించారు. శాంతి భద్రతలకు లోటు జరగకుండా సిఐ యుగంధర్ పరిరక్షణ కల్పించారు. నరహరి దేవరాజు రమణమూర్తి ఆంటోని నారాయణరెడ్డి ఫుంజా.కృష్ణారావు బెస్తసుబ్రహ్మణ్యం,నరేంద్ర, అనిత కుమారి, నాగమణితదితర కళాకారులు నటించగా, ఆంజనేయ బాబు ఆనంద్ ప్రభాకర్ శివకృష్ణ సంగీత వాయిద్యములు అందించారు.

### కె.టి.ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో

## ప్రపంచ నీటి దినోత్సవం వేడుకలు

**రాయదుర్గం మార్చి 22 సూర్య న్యూస్** స్థానిక కే.టీ.ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో భౌతిక శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ప్రపంచ నీటి దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా






కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ కే.లక్ష్మీనారాయణ మాట్లాడుతూ, మనం మానవ మనుగడకు సంబంధించిన విషయాన్ని చర్చించుకుంటున్నామని, మనిషి రోజుకు పదుల సంఖ్యలో లీటర్ల నీటిని వాడుతాడని నీటిని ఉపయోగించకుండా మనం ఏమి చేయలేమన్న విషయాన్ని తెలుసుకొని నీటిని సక్రమంగా వినియోగించాలని అన్నారు. నీటితో సంబంధం లేని జీవితం ఉండదని నీటిని వృధా చేయకూడదని తెలిపారు. సైన్స్ అధ్యాపకులు నీటి ప్రాధాన్యతకు సంబంధించి తమ భావాలను వ్యక్తం చేస్తూ నీటి ద్వారానే జీవి ఉద్భవించిందని, అది లేకపోతే జీవం లేదని, కనుక నీటి నిర్వహణ, నీటి వినియోగ విధానం తెలుసుకొని, నీరు నిలువ ఉంచే బాధ్యత యువత తీసుకోవాలని, ముందు తరాల వారికి కలుషితం లేని మంచి నీటిని అందించే విధంగా యువత తమ వంతు పాత్రను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భౌతిక శాస్త్ర అధ్యాపకులు జి సి వి ప్రసాద్ దొడ్డ నాగప్ప, వృక్ష శాస్త్ర అధ్యాపకుడు విజయ్ కుమార్, అధ్యాపకులు కోదండరాములు, మల్లికార్జున ఆర్ విజయ్ కుమార్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## పోతిన చిన్నానగర్ సి సి రోడ్డు నిర్మాణ కార్మికులకు పసందైన విందు

**తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బొమ్మసాని సుబ్బారావుకి ఎంతో రుణపడి ఉన్నాం**

**సాయి అమరావతి, విఘ్నేష్ హైట్స్, అస్త్ర అపార్ట్మెంట్ ప్రతినిధులు**

**విజయవాడ మార్చి 22 సూర్య న్యూస్ :** తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బొమ్మసాని సుబ్బారావు కి తామెంతో రుణపడి ఉన్నామని సాయి అమరావతి హైట్స్,విఘ్నేష్ హైట్స్,అస్త్ర అపార్ట్మెంట్ ప్రతినిధులు అన్నారు. బొమ్మసాని తమకు రాష్ట్ర సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో



ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నారని, తొలుత వీధి దీపాలు, తరువాత సి సి రోడ్లు, హామీలు అమలు చేశారని వారు హర్షం వ్యక్తం చేశారు. అలాగే కృష్ణా నది నీటితో తమ దాహార్తిని తీరుస్తానని,అలాగే ఆహ్లాదకరమైన పార్కు నిర్మిస్తామనే హామీలు కూడా కార్యరూపం దాల్చుతారనే ఆశాభావాన్ని పోతిన చిన్నా నగర్ వాసులు వ్యక్తం చేశారు. మిల్క్ ఫ్యాక్టరీ సమీపంలో ఉన్న సి వి ఆర్ ఫ్లై ఓవర్ బ్రిడ్జి పశ్చిమాన వున్న పోతిన చిన్నా నగర్ లో రూ 44 లక్షల 35 వేల వ్యయంతో చేపట్టిన సి సి రోడ్డు నిర్మాణం పనులు శరవేగంగా జరిగి శనివారం నాటితో పూర్తి ఐయ్యాయి. ఈ సందర్భంగా మండుటెండల్లో నిర్విరామంగా పని చేసిన రోడ్డు నిర్మాణ కార్మికులకు శనివారం మధ్యాహ్నం పసందైన విందు భోజనం వడ్డించారు. బొమ్మసాని సుబ్బారావు ప్రతినిధిగా హాజరైన కాంట్రాక్టర్ జాస్తి సాంబశివరావు చేతులు మీదుగా ఈ విందు భోజనం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సాయి అమరావతి హైట్స్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు వాండ్రాసి సూర్య ప్రకాశరావు, ఇమ్మంది ఉమా శంకర్, ఉపాధ్యక్షులు కనిశెట్టి రమేష్, కోశాధికారి కావూరి లలిత కుమారి, అస్త్ర అపార్ట్మెంట్ ప్రతినిధులు యేమినేని వెంకట రమణ,గూడేల రమణ,స్థానిక బిల్డర్స్ బాడిశ రవి,నంబూరి శ్రీహరి, విఘ్నేష్ హైట్స్ అసోసియేషన్ అధ్యక్షురాలు విమలా కిరణ్మయి, కార్యదర్శి కాతా లక్ష్మీ నారాయణరావు, కోశాధికారి తమ్మిన చరణ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# వైయస్సార్ కాలనీకి సురక్షిత మంచినీరు అందించాలి : సిపిఎం

**చింతలపూడి మార్చి 22 సూర్య న్యూస్** పట్టణంలో 2007 వ సంవత్సరంలో ప్రారంభించబడిన వైయస్సార్ కాలనీ 18, సంవత్సరాల గడుస్తున్న కాలనీవాసులకు త్రాగడానికి సురక్షిత మంచినీటి సరఫరా అందించకపోవడం సోచనియం అని సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి ఎస్ సూర్య కుమార్ వాపోయారు. కాలనీ నిర్మితమై దశాబ్దాలు గడిచి మూడు రాజకీయ పార్టీలు పరిపాలన చేసిన కాలనీవాసులకు మంచినీరు అందించలేక పోవడం పాలకుల చేతకాని తనమని, కాలనీవాసులు ఎంతో కాలం నుండి మంచినీరు, రోడ్లకై పోరాటం చేస్తున్నా పాలకుల నిమ్మకు నిరెత్తినట్లు ఉన్నారని, మాగోడు పెడచెవిన పెట్టారని సిపిఎం పార్టీ ప్రజా చైతన్య యాత్రల సందర్భంగా కాలనీవాసులు చెప్పారు. వై ఎస్ ఆర్ పేరుతో ఉన్న ఈ కాలనీకి వైయస్సార్ ప్రభుత్వంలో కూడా అభివృద్ధి పరచలేదని కాలనీవాసులు



తెలియజేశారు. ఈ ప్రభుత్వమైనా మా గోడు వినిపించుకుని సురక్షిత మంచినీటి పైప్ లైన్లు వేయాలని ఎమ్మెల్యే ని కోరుతున్నామని చైతన్య యాత్ర బృందానికి తెలియజేశారు. సిపిఎం పార్టీ ప్రజా చైతన్య యాత్రలో దృష్టికి వచ్చినటువంటి ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లే భాగంగా ఈరోజు సిపిఎం బృందం మున్సిపల్ కమిషనర్ డాక్టర్ పావని ని కలిసి వినతులతో కూడిన మెమోరాండాన్ని అందజేశారు. ఈ కార్యక్రమానికి సిపిఎం పార్టీ మండల కన్వీనర్ పి. పాండురంగారావు, రామిశెట్టి సత్యనారాయణ, మహిళా సంఘం నాయకులు ఎం వరలక్ష్మి దేవి, కె.అనురాధ, ఆర్ ధర్మారావు పాల్గొన్నారు.

### మూస క్లినిక్ ఆర్ఎంపీ డాక్టర్ వైద్యం వికటించి

# మూడేళ్ల చిన్నారి మృతి

**రాయదుర్గం నియోజకవర్గం సిపిఐ సిపిఎం ఏఐవైఎఫ్ ఎస్ఎఫ్ఐ**

**రాయదుర్గం మార్చి 22 సూర్య న్యూస్** మృతికి కారకులైన ఆర్.ఎం.పి డాక్టర్ పై విచారణ చేపట్టి క్రిమినల్ కేసులు నమోదు చేయాలి రాయదుర్గం పట్టణంలో



ఆర్.ఎం.పి డాక్టర్ల యొక్క లైసెన్స్ వారి కేంద్రాలను తనిఖీ చేసి అర్హులు ఎవరు అనర్హులు ఎవరు గుర్తించి చర్యలు తీసుకోవాలనీ రాయదుర్గం అర్బన్ సిఐ జయ నాయక్ సార్ గారికి వినతిపత్రం అందజేయడం జరిగింది సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మల్లికార్జున ఏఐవైఎఫ్ అనంతపురం జిల్లా అధ్యక్షులు కోట్రేష్ సిపిఐ తాలూక కార్యవర్గ సభ్యులు నరసింహులు ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు శివ రాయదుర్గం తాలుక గుమ్మగట్ట మండలం గలగల గ్రామానికి చెందిన మూడేళ్ల చిన్నారి జ్వరం రావడంతో తల్లిదండ్రులు ముసా క్లినిక్ లో వైద్యం చేయించారు అక్కడ బ్లడ్ టెస్ట్ చేసిన అనంతరం టైఫాయిడ్ జ్వరమని సెలైన్ ఇంజక్షన్లు వేయడంతో చిన్నారి అక్కడికక్కడే మృతి చెందింది ఆ చిన్నారికి తలకి జ్వరం ఎక్కువైనాయి అన్నీ గవర్నమెంట్ హాస్పిటల్ కి వెళ్లాలని సూచిస్తే అప్పటికే ఆ చిన్నారి మృతి చెందిందని ప్రభుత్వ వైద్యులు వారికి తెలియజేశారు. బోరున విలపిస్తూ మూసాక్లినిక్ వద్ద ఆందోళన చేపట్టారు. వారికి మద్దతు నీస్తు సిపిఐ సిపిఎం ఏఐవైఎఫ్ ఎస్ఎఫ్ఐ గా క్లినిక్ ఎదుట నిన్న రాత్రి ధర్నా నిర్వహించడం జరిగింది. అదేవిధంగా రాయదుర్గం నియోజకవర్గ వ్యాప్తంగా రాయదుర్గం గుమ్మగట్ట కనేకల్ హీరేహళ్ మండలాల్లో కొన్ని నెలల నుంచి ప్రజలు చిన్నపిల్లలు మహిళలు ఆర్ఎంపీ డాక్టర్ల వైద్యం వల్ల ప్రాణాలు కోల్పోతున్నారు వీటి పైన విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము. ఆర్ఎంపీ డాక్టర్లు సెలైన్లు పెట్టడం ఇంజక్షన్స్ వేయడం పరిమితికి మించి వైద్యం చేయడం లాంటి పనులు చేయకూడదని పలుమార్లు వారికి చెప్పిన వారే ఒక ఎంబిబిఎస్ డాక్టర్ గా అన్ని రకాల వైద్యాలు వారి క్లినిక్ లోనే చేసి ప్రజల ప్రాణాలకు కారకులవుతున్నారు. వారికి మెడిసిన్ ఎక్కడి నుంచి వస్తుంది ఎవరు సప్లై చేస్తున్నారు దాని పైన కూడా విచారణ చేపట్టండి. ఆర్ఎంపీలను వైద్యంపై కట్టడి చేయాలి ప్రభుత్వ హాస్పిటల్ కు లేదా ఎంబిబిఎస్ చేసినటువంటి వైద్యుల దగ్గరికి ప్రజలని వెళ్లేలా అవగాహన పరచాలని పోలీసు వారిని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏఐవైఎఫ్ రాయదుర్గం తాలూక అధ్యక్షులు కుమార్ జిల్లా సమితి సభ్యులు నాగయ్య శంకర్ సురేష్ మారేష్ ఎస్ఎఫ్ఐ నాయకులు వలి తదితరులు పాల్గొన్నారు.

## వెంకన్న దర్శనానికి పోటెత్తిన భక్తులు

**జగ్గయ్యపేట మార్చి22 సూర్య న్యూస్** మండలంలోని తిరుమలగిరి గ్రామంలో వేంచేసిఉన్న వల్మికోద్భవ శ్రీ వెంకటేశ్వరస్వామి దర్శనానికి శనివారం భక్తులు



పోటెత్తారు.ఫాల్గుణ మాసం ఆఖరి శనివారం కావడంతో చుట్టు పక్కల భక్తులే కాకుండా ఇతర జిల్లాలు,తెలంగాణ రాష్ట్రం నుంచి సైతం భక్తులు స్వామి వారి దర్శనానికి బారులు తీరారు.భక్తులు మొక్కుబడులుగా మొక్కుకున్న భక్తులు వారు పండించిన పంటలలో ధాన్యాన్ని,పాలును పలు పంటల దిగుబడులను తమ మొక్కుబడుల మేరకు స్వామి వారికి అందించారు.ఆలయ అధికారులు భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేసారు.విచ్చేసిన భక్తులకు ఉచిత అన్నదాన విభాగంలో అన్న ప్రసాదం అందనేశారు.

## ప్రమాదవాశాత్తు గడ్డివాము దగ్ధం



**ఆలూరు మర్చి 22 సూర్య న్యూస్ :** మండలపరిధిలోని అరికేర తాండ వద్ద శనివారం గడ్డివము దగ్ధమైంది గ్రామానికి చెందిన రైతు తన పొలంలో పశువులకు మేతగా నిల్వ ఉంచిన గడ్డివాము ప్రమాదవశాత్తు అగ్నికి ఆహుతి గమనించినస్థానికులు మంటలను ఆర్పేందుకు ప్రయత్నించ్చారు దాదాపు 50 వేల రూపాయలు వరకు నష్టం వాటిల్లినట్లు రైతు ఆవేదన వేక్తం చేశారు ప్రభుత్వం ఆదుకోవాలని ప్రజలు కోరారు.

## ఎంపీడీవో తేజోష్ణ చేతుల మీదుగా భూమి పూజ

**పామిడి మార్చి 22 సూర్య న్యూస్** ఎన్డీఏ కూటమి అధికారంలోకి వస్తే రైతు కి ఉపయోగపడే విధంగా ఉండాలని ఫారం పాండ్ గుంతలను ఏర్పాటు చేస్తామన్నారు



శనివారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పామిడి మండలం సొర కాయల పేట గ్రామమునందు తేజోష్ణా, చేతులు మీదుగా కారం ఫారం పాండ్,గుంతులకు భూమి పూజ చేశారు. ఎంపీడీవో తేజోష్ణ తదితరులు మాట్లాడుతూ ఈ గుంతలను ఉపాధి హామీ కూలీలు పాల్గొని ఎవరికి ఉపయోగపడే విధంగా ఉంటే ప్రతి ఒక్కరూ ఫారం పాండ్ గుంతలకు అర్హులని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ సిబ్బంది స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### నేడు 1 కోటి 19.50 లక్షల పనులనులకు అభివృద్ధి శ్రీకారం చుట్టనున్న

## రాష్ట్ర బీసీ సంక్షేమ & చేనేత జోలి శాఖ మంత్రి కవితమ్మ

**సోమందేపల్లి మార్చి 22 సూర్య న్యూస్** మండల కేంద్రంలో పూర్తయిన సిసి రోడ్లు మంత్రి సవితమ్మ చేతుల మీదుగా ప్రారంభోత్సవం, సిసి రోడ్లు ప్రారంభోత్సవంలో భాగంగా



ఉదయం 09 :00 గంటలకు సోమందే పల్లి మండల కేంద్రంలోని స్నేహలత నగర్ నందు 30.50లక్షల నిధులతో పూర్తి చేసిన సిసి రోడ్డు,10 :00 గంటల కు ద్వార కామాయి నగర్ నందు 29 :00 లక్షల తో పూర్తి చేసిన సిసి రోడ్%డ% డ్రైనేజ్, 11:00 గంటలకు సప్తగిరి కాలనీ మరియు సాయి నగర్ నందు 40 లక్షల నిధులతో, చేసిన సిసి రోడ్ మరియు డ్రైనేజీ ను ప్రారంభిస్తారు.ఉదయం 12:00 కి సోమందేపల్లి మండల కేంద్రం గీతానగర్ లో 20 లక్షల నిధులతో సీసీ రోడ్డు వేయడానికి శంకుస్థాపన చేస్తారు. అదేవిధంగా నల్గొండరాయనపల్లి లో సీసీ రోడ్డును ప్రారంభిస్తారు. సీసీ రొడ్లు, డ్రైనేజి అభివృద్ధి పనులకు మొత్తం 1 కోటి 19.50 లక్షల నిధులతో శ్రీకారం మంత్రి సవితమ్మ చేతుల మీదుగా ప్రారంభం చేస్తారని,పెనుకొండ మంత్రి కార్యాలయం వారు,సోమందేపల్లి మండల కన్వీనర్ సిద్దలింగప్ప, తెలిపారు.


# బోయ వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేరిస్తే సహించేది లేదు

**అఖిల భారత బంజారా సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎస్ ఆంజనేయులు నాయక్**

**శ్రీ సత్యసాయి బ్యూరో మార్చి 22 సూర్య న్యూస్** రాష్ట్రంలో అన్ని రంగాలలో అభివృద్ధి చెందిన బోయ వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలని డిమాండ్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీలోనే కాకుండా ఢిల్లీ పార్లమెంట్లో కూడా అనేక సందర్భాలలో ప్రస్తావిస్తున్నటువంటి విషయం అందరికీ తెలిసినదే,అయితే అనేకమంది మన బంజారా విద్యావంతులు మరియు మేధావులు ఈ విషయాన్ని సీరియస్ గా తీసుకోకుండా కేవలం వాట్సాప్ లలోను,ప్రింట్ మీడియా ద్వారా ఖండించడం జరుగుతున్నదే తప్ప ఈ విషయాన్ని సీరియస్ గా తీసుకొని ఒక కన్స్ట్రక్టివ్ మెథడ్ లో ఎవరును ఆలోచించడం లేదు.పార్లమెంట్ లోనే కాకుండా అసెంబ్లీలోనూ అలాగే ప్రధాన రాజకీయ పార్టీలలో పోలీస్ బ్యూరో సభ్యులుగా ఉన్న బోయ వాల్మీకులు వాళ్ల సమయాన్ని వృధా చేసుకోకుండా ప్రతి నిమిషమును అవకాశంగా భావించుకొని వాళ్ల గళాన్ని విప్పుతూ ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకొస్తున్న విషయం అందరికీ తెలిసినదే.అయితే మన బంజారాల నుంచే కాకుండా ఇతర గిరిజన సామాజిక వర్గం నుంచి కూడా ముఖ్యంగా మైదాన ప్రాంతం నుంచి ఒక్క గిరిజన ఎమ్మెల్యే గాని ఎంపీ గాని లేకపోవుటచే మన వాణిని మన బాణిని వినిపించే వాళ్ళు ఎవరూ లేకపోవుటచే బోయ వాల్మీకుల వర్గము వారు ఏది చెబితే అదే నిజము కాబోలు అని ప్రధాన రాజకీయ పార్టీలు నమ్మి నిజమైన గిరిజనులకి అన్యాయం చేస్తూ మనకి వ్యతిరేకమైనటువంటి నిర్ణయం కూడా తీసుకునే అవకాశం కూడా లేకపోలేదు.అసలు బోయ వాల్మీకుల వాళ్ళని ఎస్టీ జాబితాలో చేర్చాలనే ప్రతిపాదన తీసుకురావటంలో ముఖ్య ఉద్దేశం వాళ్ళ జనాభా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సుమారు 40 లక్షలకి పైబడి ఉన్నారనేది బయటి ప్రచారం దానికి మీడియా కూడా సహకరిస్తున్నది.అదే అసలు సిసలైన గిరిజనుల జనాభా ఎంతమంది ఉన్నారో ఎవరికి తెలవదు.ఒక్కొక్క మీడియా ఒక్కొక్క విధంగా చెబుతున్నారు. ప్రభుత్వం వాళ్ల దగ్గర మన గిరిజన జనాభా గురించి పక్కా రికార్డ్స్ కూడా లేవు. ఒకవేళ ఏమైన ఉంటే 2011వ సంవత్సరం కంటే మునుపు ఉన్న జనాభా లెక్కలు తీస్తారు కానీ మన నేటి గిరిజన జనాభా ఎంత ఉన్నదో చెప్పే నాథుడే లేరు.అందుచేత మనవాణిని బాణిని ఒక బలమైన సంఘము ద్వారా కొన్ని ఆధారాలతో నిరూపిస్తూ బోయ వాల్మీకుల యొక్క స్థితిగతులను అలాగే బోయ వాల్మీకుల వాళ్ళు రాజకీయంగా ఆర్థిక సామాజికంగా మనకంటే ఎంత బలమైన వాళ్ళో ఆధారాలతో తెలపటం తో పాటు బోయ వాల్మీకులను ఎస్టి జాబితాలో చేరిస్తే అసలైన గిరిజనులకి జరిగేటటువంటి నష్టం ఏ విధంగా ఉంటుందో కూడా సవివరంగా వివరిస్తూ లెటర్ ప్రిపేర్ చేసుకొని ప్రధానమైన రాజకీయ పార్టీల నాయకులకు కలిసి వివరించవలసిన అవసరం ఎంతైనా



ఉన్నది.అందులో భాగంగానే అన్ని జిల్లా కమిటీలతో పాటు వివిధ తాండ మరియు మండల కమిటీలకు మెసేజ్ పంపిస్తూ మీ మీ జిల్లాలలో ఎన్ని మండలాలు ఉన్నాయి,ఉన్న మండలాలలో ఎన్ని తాండాలు ఉన్నాయి,జనాభా వివరాలతో పక్కా సమాచారం ఇవ్వమని అనేకమార్లు వాట్సప్ ద్వారా చెప్పడం జరిగినది.అనేకమందికి ఫోన్ చేసి కూడా చెప్పడం జరిగినది అయినను లాభం లేదు,ఎవరును ఈ విషయం మీద స్పందించలేదు.మరి సమయం లేక స్పందించడం లేదో లేక ఈ సమాచారం ఎంత సీరియస్సో తెలియక స్పందించలేదో అర్థం కావడం లేదు.జరిగినదేమో జరిగినది కనీసం ఇప్పటికైనను మీ జిల్లాలో ఉన్న మండలాలు అలాగే మండలాల్లో ఉన్న తండాల లిస్ట్ తోపాటు మన బంజారాల జనాభా వివరాలు తెలుపవలసిందిగా కోరుచున్నాను, ఎందుకంటే ఏపీ స్టేట్ లో అసెంబ్లీల సంఖ్యను లెక్కించే టప్పుడు ఎస్సీ కమ్యూనిటీ విషయంలో జిల్లాని యూనిట్ గా తీసుకొని పరిగణిస్తుండగా ఎస్టీ కమ్యూనిటీ విషయంలో రాష్ట్రాన్ని యూనిట్ గా తీసుకొని పరిగణింపబడుటచే ఆంధ్రప్రదేశ్లోని మైదాన ప్రాంతం నుంచి ఒక్క సింగిల్ ఎమ్మెల్యే గాని లేక ఎంపీ గాని ఎస్టి వాళ్లకి రిజర్వ్ కాలేదు.దానివలన మైదాన ప్రాంతంలో ఉండేటటువంటి గిరిజనుల సమస్యలను ప్రస్తావించడానికి రాజకీయ ప్రతినిధులు లేకపోవుటచే అనేక సమస్యలు మరుగునపడుతున్నాయి. మీరిచ్చేటటువంటి జనాభా వివరాలను బేస్ చేసుకుని ఒక చక్కటి లీడర్ ప్రిపేర్ చేసి స్టేట్ గవర్నమెంట్ తరపున ప్రపోజల్స్ పంపిస్తే కేంద్ర ప్రభుత్వం వారు కూడా ఆలోచించి రాబోయే రోజులలో డీలిమిటేషన్ యాక్ట్ ని సవరించి గిరిజన జనాభా దామాష ప్రకారం ఎస్సీ వాళ్లకి ఏ విధంగా అయితే జిల్లాని యూనిట్ గా తీసుకొని పరిగణిస్తున్నారో అదేవిధంగా ఎస్టీల విషయంలో కూడా రాష్ట్రాన్ని యూనిట్ గా కాకుండా జిల్లాని యూనిట్ గా తీసుకొని ఎమ్మెల్యే మరియు ఎంపీల రిజర్వ్ స్థానాన్ని లెక్కించే అవకాశం ఏర్పడుతుంది.ఇంకొక




ప్రధాన విషయం ఏమనగా 500 పైబడిన గిరిజన జనాభా గల తాండాలను ప్రత్యేక పంచాయతీ చేసే విషయంలో కూడా గిరిజనులకి చాలా అన్యాయం జరిగిన విషయం అందరికీ తెలిసినదే,ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 500 పైబడిన గిరిజన జనాభా కలిగిన తండాలు దాదాపు ఒక 1000( వెయ్యి ) పైచిలుకు ఉన్నను కేవలం 100% గిరిజన జనాభా కలిగినటువంటి తండాలను మాత్రమే అంటే 67 తండాలను మాత్రమే ప్రత్యేక పెంచాయితీ గా డిక్లేర్ చేయడం జరిగినది. ఈ నిర్ణయం చాలా విడ్డురమైనదని,ఇటువంటి నిబంధనల వలన ఒక తాండాలో 500 పైబడిన గిరిజన జనాభా ఉన్నను కేవలం ఒకరు లేక ఇద్దరు ఇతర అగ్ర కులానికి సంబంధించిన వాళ్ళు ఉన్నారనే నెపము తోటి ఆయా తండాలను ప్రత్యేక ఎస్టీ పంచాయతీలు గా గుర్తించకుండా జనరల్ పంచాయతీగా పరిగణిస్తే ఆయా తండాలలో దాదాపు 99% ఎస్టి గిరిజన జనాభా వున్నను అగ్రవర్ణాల వారు మిగిలిన కేవలం ఒక శాతము 1 శాతం ఉన్నను అక్కడ పెత్తనం,హవా అంతయును అగ్రవర్ణాల వారే పెత్తనం చలాఇస్తూ శాంక్షన్ అయ్యే ప్రభుత్వ నిధులు కూడా తండాల అభివృద్ధికి కాకుండా వాళ్లకు ఇష్టం వచ్చినట్లు ఖర్చు చేస్తూ తండాలకి అన్యాయం చేస్తున్న విషయం అందరికీ తెలిసినదే,దీనికంతటికి ముఖ్య కారణం మన గిరిజన జనాభా ఎంత ఉన్నదో ప్రభుత్వాలు దగ్గర పక్కా సమాచారం లేకపోవటమే,కనుక ప్రభుత్వం వారు కులగణన ఎటు చేయరు.కనీసం మన జిల్లా మరియు మండల కమిటీలు ముందుకు వచ్చి మన జనాభా ఎంత ఉన్నదో తాండల వారీగా మండలాల వారీగా జిల్లాల వారీగా ఎంత ఉన్నారో వివరాలు సేకరించి రాష్ట్ర కమిటీకి వెంటనే పంపగలరని, అఖిల భారత బంజారా సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎస్ ఆంజనేయులు,తెలిపారు.

## ప్రతీ నీటి బొట్టునూ పరిరక్షించుకుందాం

**: ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య**

**జగ్గయ్యపేట మార్చి22 సూర్య న్యూస్** నీటితోనే మానవ జాతి మనుగడని, ప్రతి నీటిబొట్టునూ పరిరక్షించుకోవాలని స్థానిక ఎమ్మెల్యే శ్రీరాం రాజ గోపాల్(తాతయ్య)




అన్నారు. ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా జగ్గయ్యపేట మండలం బండి పాలెం గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న పంట కుంటలు తవ్వుదాం – భూగర్భ జలాలు పెంచుదాం అనే కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పాల్గొని రైతులు మరియు ఉపాధి కూలీలతో కలిసి పొలంలో పంట కుంటల త్వవకం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర మొత్తం మీద 1,55 వేల పంట కుంటల నిర్మాణాన్ని ఉప ముఖ్యమంత్రి పంచాయతీ రాజ్ మరియు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం మంత్రి పవన్ కళ్యాణ్ మార్గదర్శనంలో నీటి నిలువ నీటి సంరక్షణ పనులను ప్రారంభిస్తున్నామని అన్నారు.ప్రతి రైతు పొలంలోనూ ఒక పాండ్ తీయించుకుంటే భూగర్భ జలాలు పెరుగుతాయి అని అన్నారు. బోర్లకు నిరంతరాయంగా నీరు అందుబాటులో ఉంటుంది, వ్యవసాయ పనులు మెరుగ్గా నిర్వహించుకోవచ్చునని అన్నారు..మారిన వాతావరణ పరిస్థితుల దృష్ట్యా నీటి పరిరక్షణ చాలా కీలకంగా మారింది. పడిన ప్రతి వర్షపు నీటి బిందువును ఒడిసిపెట్టి సద్వినియోగం చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడ్డాయి. అందుకు ఉపాధి హామీ పథకం ద్వారా కుంటలు ఏర్పాటు చేసుకోవాలని,తద్వారా కూలీలకు పని కల్పించడంతోపాటు రైతులకు దిగుబడులు పెంచగలుగుతామని అన్నారు.ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కట్టా వెంకట నరసింహారావు, గ్రామ సర్పంచ్ నెమలి ఎలిశమ్మ మరియు గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### అంగన్వాడి కార్యకర్తలకు ముగిసిన

## పోషణ్ భీ పడాయి భీ శిక్షణ కార్యక్రమం

**డోన్ మార్చి 22 సూర్య న్యూస్** పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాల మండలంలోని 94 మంది అంగన్వాడి కార్యకర్తలకు ఐసిఎస్ ప్రాజెక్ట్ తరపున పోషన్ భీ పడాయి భీ శిక్షణ కార్యక్రమాన్ని మూడు రోజులపాటు నిర్వహించినట్లు సిడిపిఓ శంషాబాద్ బేగం తెలిపారు.ఈ శిక్షణ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ పద్మావతి, శోభ రాణి పరమేశ్వరమ్మ లు మాట్లాడుతూ అంగన్వాడి కార్యకర్తలకు మూడు రోజులపాటు ఇచ్చిన శిక్షణ కార్యక్రమంలో వారు 0–3 సంవత్సరాల పిల్లలకు నవకేతన నందు పిల్లల యొక్క అభివృద్ధి కార్యక్రమాలు ఏ విధంగా నిర్వహించారు తల్లులకు పిల్లల పట్ల ప్రేరణ కార్యక్రమాలు ఏ విధంగా నిర్వహించాలి వాటి యొక్క ఉద్దేశం దాని





ప్రాధాన్యతను ఎలా వివరించాలి అలాగే 3–6 సంవత్సరాల పిల్లలకు ఆదర్శ శాల కార్యక్రమాలలో ఈసీసీఈ కార్యక్రమాలు ఆటపాటల ద్వారా అంగన్వాడీ కేంద్రాలలో విద్యని బోధించడం వీటిలో 140 కార్యక్రమాలు ఏ విధంగా నిర్వహించాలి అని అంగన్వాడి సెంటర్లకు వచ్చే పిల్లలకు తల్లులకు పిల్లల ఎదుగుదలను వారి మెదడు వారి మానసిక స్థితులను ఎలా పెంపొందించుకోవాలో పలు సూచనలను వారికి తెలియజేశారు.

# మణుగూరు ఏరియా మనుగడ కాపాడాలి

**నిర్వాసితులకు మెరుగైన ప్యాకేజీ ప్రకటించాలి**

**మణుగూరు మార్చి 22 సూర్య న్యూస్:** మణుగూరు ఏరియా మనుగడకై మణుగూరు ఓసి విస్తరణకు అడ్డంకులు తొలగించి, నిర్వాసితులకు మెరుగైన ప్యాకేజీ ప్రకటించాలని, సింగరేణి పరిరక్షణకు కొత్త గనులు ప్రారంభించాలని ఐఎఫ్టియు ఆధ్వర్యంలో పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, సహకారం, ఆయన సమక్షంలో హైదరాబాద్ సింగరేణి భవన్ లో సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ బలరాంకు, జిఎం కో–ఆర్డినేషన్ సయ్యద్ మెహబూబ్ సుభానిలకు శనివారం వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి యస్ డి నా సర్ పాషా మాట్లాడుతూ యాభై సంవత్సరాల చరిత్ర కలిగిన మణుగూరు ఏరియా కొత్త బొగ్గు గనులు ప్రారంభించకపోవడం ఉన్న గనులకు విస్తరణ అనుమతులలో జాప్యం వెరసి మణుగూరు ఏరియా మనుగడనే ప్రశ్నార్థకంలో పడిందన్నారు. కొత్త గనులు ప్రారంభిస్తే మణుగూరుకు పూర్వ వైభవం సంతరించు కోవడంతో పాటు మణుగూరు ఏరియా డిపెండెంట్ లకు



కూడా ఇక్కడే పోస్టింగ్ ఇవ్వవచ్చని ఆయన అన్నారు. కోల్ ట్రాన్స్ పోర్ట్ రంగంలో కూడా పరిస్థితి మెరుగుపడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. తెలంగాణ రాష్ట్రానికి వెన్నెముక దక్షిణాది పరిశ్రమలకు ఆయువుపట్టు సింగరేణి పరిరక్షణకు మరికొన్ని కొత్తగా ప్రారంభించాలని ఉన్న గనులకు విస్తరణ అనుమతులు సాధించాలని ఆయన ఎండిని విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. ఎండి సానుకూలంగా స్పందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా సింగరేణి కాంటాక్ట్ కార్మికుల వేతన పెంపుకు చర్యలు చేపట్టాలని కోరుతూ హైదరాబాద్ సింగరేణి భవన్ లో కలిసిన రాష్ట్ర ప్రభుత్వ కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ (ఐ ఎన్ టి యు సి) రాష్ట్ర నాయకులు బి జనప్రసాద్ కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు జిల్లా నాయకులు మిడిదొడ్ల నాగేశ్వరరావు, మణుగూరు ఏరియా లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ సభ్యులు ఎం సురేందర్ రెడ్డి, పి జయపాల్ రెడ్డి, అడపా స్వామి (తాతబ్బాయి) తూపూడి గోవిందు తదితరులు పాల్గొన్నారు.

సూర్య
ఆదివారం 23 మార్చి, 2025

# మహిళలు భద్రతకు టీమ్స్ శక్తి యాప్ రక్షణ కవచం

**ప్రతీ ఒక్క మహిళ ఫోన్లో నిక్షిప్తం చేసుకుని ఆపద సమయంలో పోలీసు వారి తక్షణ సహాయం పొందాలి జిల్లా ఎస్పీ**

**కాకినాడ బ్యూరో మార్చి 22 సూర్య న్యూస్** జిల్లా పోలీస్ కార్యాలయం నందు శక్తి టీమ్స్ శక్తి యాప్ లను కాకినాడ జిల్లా ఎస్పీ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ






మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మహిళలు, బాలికలు భద్రత కొరకు శక్తి టీమ్స్, శక్తి యాప్ లను ప్రవేశపెట్టింది. ఈ యాప్ ప్రధానంగా మహిళలపై జరిగే వేధింపులు, అత్యాచారాలు, మరియు ఇతర హింసాత్మక సంఘటనలను నివారించటానికి ఎంతగానో ఉపయోగపడుతుంది. కాకినాడ జిల్లాలో ప్రతీ ఒక్క మహిళ, గృహిణిలు విద్యార్థినిలు, బాలికలు మీ యొక్క ఫోన్లు నందు ఈ శక్తి యాప్ ను నిక్షిప్తం చేసుకుని ఆపద సమయంలో పోలీసు వారి తక్షణ సహాయం సహకారం పొందగలరని కాకినాడ జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్, తెలిపారు. కాకినాడ జిల్లాలో 4 బృందాలుగా శక్తి టీమ్స్ పని చేస్తాయని వీటిలో కాకినాడ సబ్ డివిజన్ పరిధిలో-3 ,పెద్దాపురం సబ్ డివిజన్ పరిధిలో -1 పనిచేస్తాయని తెలిపారు. ప్రతి బృందానికి మహిళా సబ్ ఇన్స్పెక్టర్ ఇన్చార్జిగా ఉండి పర్యవేక్షిస్తారని తెలిపారు. స్కూల్స్ , కళాశాలలు విడిచి పెట్టే సమయంలో మహిళలు,బాలికలు ఉదయం వాకింగ్ సమయంలో మహిళల బాలికలకు భద్రత మరియు రక్షణ కల్పిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో శక్తి యాప్ కు సంబంధించి "శక్తి యాప్" లోగోను ట్రైని ఏఎస్పీ కుమారి సుస్మిత, ట్రైనీ డిఎస్పీ కుమారి జీవన, జిల్లా ఎస్పీ జి బిందుమాధవ్ కి అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలో శక్తి బృందాలకు కేటాయించిన 30 శక్తి పెట్రోలింగ్ వాహనాలను జిల్లా ఎస్పీ జండా ఊపు ప్రారంభించారు. ఈ శక్తి బృందాలు మహిళా మరియు బాలికల రక్షణ మరియు భద్రత విషయంలో అవసరమైతే బాడీవార్న్ కెమెరాస్ ఉపయోగిస్తారని తెలిపారు. ప్రజలు ఎక్కువగా చేరే ప్రాంతాలలో మహిళలు మరియు బాలికలు రక్షణ మరియు భద్రత కల్పించే విధంగా " డ్రోన్" వినియోగిస్తామని తెలిపారు. ఈ శక్తి బృందాలు మహిళా మరియు బాలికల రక్షణ విషయంలో బాధ్యతలు నిర్వహించే క్రమంలో అవసరమైతే దగ్గరలో గల పోలీస్ స్టేషన్ నందు సహాయం తీసుకోవాలని తెలిపారు. మహిళా మరియు బాలికల ఎక్కువగా చేరే ప్రాంతాలలో మహిళలకు సంబంధించి చట్టాలను వాళ్లు రక్షణ కొరకు ఏర్పాటు చేయబడిన హెల్ప్ లైన్ నెంబర్లను, డ్రగ్స్, సైబర్ నేరాలు వంటి వాటిపై తెలియపరచి పిల్లలకు గుడ్ టచ్ -బ్యాడ్ టచ్ వంటి వాటిపై అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ శక్తి యాప్ మహిళలు బాలికలు వాళ్ల ఫోన్లలో ఎక్కువగా నిక్షిప్తం (డౌన్లోడ్) చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఏఆర్. శ్రీనివాసరావు, కాకినాడ ఎస్డీపివో మనీష్ దేవరాజ్ పాటిల్, పెద్దాపురం డిఎస్పీ శ్రీ హరి రాజు, ట్రైనీ ఏఎస్పీ కుమారి. సుస్మిత ట్రైనీ డిఎస్పీ కుమారి.జీవన, ఇన్స్పెక్టర్ మహిళా పోలీస్ స్టేషన్ రామచంద్రరావు, కాకినాడ పట్టణ ఇన్స్పెక్టర్లు, మహిళా సబ్ ఇన్స్పెక్టర్లు లలితాదేవి, లక్ష్మీకాంతం, దుర్గాదేవి మరియు మహిళ ఎస్సైలు, పీసీలు మరియు అంగన్వాడీలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమము పి.రామచంద్రరావు, ఇన్స్పెక్టర్, మహిళా పోలీస్ స్టేషన్ కాకినాడ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది.

# లక్ష్మీదేవి మృతదేహానికి నివాళులర్పించి మండల టిడిపి నాయకులు

**వేంపల్లి మార్చి 22సూర్య న్యూస్:** వేంపల్లి లో దళితవాడకు చెందిన తెదేపా నాయకుడు కలమల్ల గిరి తల్లి లక్ష్మీదేవి మృతి చెందింది. ఈ విషయం తెలుసుకున్న మండల తెదేపా



పరిశీలకుడు అజ్జుగుట్టు రఘునాథరెడ్డి, టిడిపి మండల కన్వీనర్ సింగారెడ్డి రామ ముని రెడ్డి, మండల టిడిపి ఉపాధ్యక్షుడు పసుపులేటి వీరభద్ర, అలి రెడ్డి పల్లె, తెదేపా నాయకుడు ఏమిరెడ్డి బాలకృష్ణారెడ్డి, వేమకుమార్, దళిత నాయకుడు ఈశ్వరయ్య ఈరోజు ఎస్సీ కాలనీ కి వెళ్లి లక్ష్మీదేవి మృతదేహానికి నివాళులర్పించి సంతాపం తెలిపారు. పార్టీ తరఫున అండగా ఉంటామని హామీ ఇచ్చారు తెదేపా నాయకుడు కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

# బాపూజీ వృద్ధుల ఆశ్రమం నందు.. న్యాయ విజ్ఞాన సదస్సు

**నెల్లూరు మార్చి 22 సూర్య న్యూస్.** జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ సి. యామిని ఆదేశాల ప్రకారం జిల్లా న్యాయ సేవ





అధికార సంస్థ కార్యదర్శి మరి యు సీనియర్ సివిల్ జడ్జ్ కే వాణి ఆధ్వ ర్యంలో ఈరోజు నెల్లూరు రూరల్ మండలం నా రాయ ణరెడ్డిపేట బాపూజీ వృద్ధుల ఆశ్రమం నందు న్యాయ విజ్ఞాన సదస్సు కలిగింది .ఈ సదస్సులో జిల్లా రైల్వే జడ్జి పి వినోద్ వృద్ధులను ఉద్దేశించి తల్లిదండ్రులను కుటుంబంలోని ఇతర వయోవృద్ధులను వృద్యాప్యంలో నిర్లక్ష్యం చేయడం హేయకరమైన విషయం బిడ్డలను పెంచి విద్యాబుద్ధులకు చెప్పించి ప్రయోజకులను చేసిన తల్లిదండ్రులను వృద్ధులను నిర్లక్ష్యం చేయరాదు చాలామంది నిర్లక్ష్యం చేయటం ఇంటి నుండి బయటకు గెంటి వేయడం జరుగుతుంది అని తెలిపారు. వృద్ధాప్యంలో ఇలాంటి వారి రక్షణ కోసం 2007 సంవత్సరంలో తల్లిదండ్రుల సీనియర్ సిటిజెన్ల పోషణ సంక్షేమ చట్టం అమలులోకి వచ్చింది అని చెప్పారు.. తల్లిదండ్రుల పోషణ భారం వారి బిడ్డలు మనుమలు, మనుమరాలు లేదా వారి నుండి ఆస్తులను పొందే అవకాశం ఉన్న బంధువులందరికీ తెలిపారు. ఈ కార్యక్రమంలో సూళ్లూరుపేట జూనియర్ సివిల్ జడ్జి ఎస్ అనిల్ కుమార్ అలాగే ఎస్ అనూష కావలి జూనియర్ సివిల్ జడ్జ్ విక్రమ సింహ ,రావు ,పారా లీగల్ వాలంటరీ పెంచలమ్మ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైల మల్లన్న సన్నిధిలో భక్తజనం







**శ్రీశైలం(దేవస్థానం) మార్చి 22 సూర్య న్యూస్** అష్టదశ జ్యోతిర్లింగ క్షేత్రమైన శ్రీశైల మహాపుణ్యక్షేత్రంలో భక్తుల రద్దీతో క్యూలైన్లన్నీ కిక్కిరిసిపోయాయి. భక్తులతో శ్రీగిరి క్షేత్రమంత జనసందోహంతో నిండుకుంది. కన్నడ భక్తులు పెద్ద సంఖ్యాలో శ్రీశైలంకు పాదయాత్రతో చేరుకుంటున్నారు. అదే విధంగా శ్రీశైలంకు చేరుకున్న భక్తులు ఎంతో భక్తిశ్రద్దలతో ముందుగా తమ మ్రొక్కులను తీర్చుకు నేందుకు పాతళగంగలో పుణ్యస్నానాలు అచరించి తలనీలాలు సమర్పిస్తూ తదుపరి శ్రీస్వామిఅమ్మవార్ల దర్శనం కొరకు క్యూలైన్ల వద్దకు చేరుకుంటున్నారు. కాగా మల్లన్న దర్శనభాగ్యం కొరకు భక్తుల సంఖ్యా పెరగడంతో ఆలయంలోని క్యూలైన్లన్ని నిండిపోయాయి. ఈ క్రమంలోనే దర్శనభాగ్యం కోరకు వచ్చిన భక్తులకు దేవస్థానం అదికారులు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లను చేసారు. అదే విధంగా భక్తుల ఏర్పాట్లపై దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఎం. శ్రీనివాసరావు ఆదికారుల నుండి ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పరిశీలించడం జరుగుతుంది. కాగా భక్తుల రద్దీతో పురవీధులన్ని సందడి చేస్తున్నాయి.

# జలబద్రతతోనే భవిత సురక్షితం

**మానవాళి మనుగడకు నీరే ప్రాణాధారం**

**జలవనరుల రంగ నిపుణులు ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు**

**విజయవాడ మార్చి 22 సూర్య న్యూస్ :** ప్రపంచ జల దినోత్సవం 2025 సందర్భంగా ఈరోజు ఉదయం విజయవాడ లోని సాగు నీటి వినియోగ దారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర కార్యాలయం నుంచి నీటి ప్రాముఖ్యత - ప్రజల భాగస్వామ్యం తదితర



విషయాలమీద జలవనరుల రంగ నిపుణులు , ఇంజినీర్ ,సాగు నీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు, నాగార్జున సాగర్ ఎడమ కాలువల వైస్ చైర్మన్ ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు పూర్తి వివరాలతో ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ జల దినోత్సవం 2025 ఈ ఏడాది అంశం "హిమనీ నదుల సంరక్షణ, మంచి నీటి వనరుల రక్షణ, వాతావరణ మార్పులు ప్రభావాన్ని అరికట్టే చర్యలపై చర్చ" అని నీటి నిల్వ, పొదుపు, వినియోగం, పరిరక్షణలో ఈప్పటికైనా మన దృక్పథం, ఆలోచనా సరళి మారాలి అన్నారు. నీరు ఇంకెంత మాత్రము ఉచితంగా దొరికే అపరిమితమైన సహజవనరు కాదనే సత్యాన్ని ప్రజలు గుర్తించాలి. ఈరోజు మనము చేసే నీటి ఆదా రేపటికి నిధి అని పౌరులు గుర్తించాలి, వ్యవసాయ రంగంలో సమర్ధ నీటి వినియోగాన్ని ప్రోత్సహించి నీటి వృధాను అరికట్టడానికి రైతులందరూ కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. మనకు అందుబాటులో ఉన్న నీటిలో 97% సముద్ర జలాలు గా ఉంటుందని, రెండు శాతం మంచు రూపంలో ఉంటుందని, మిగిలిన ఒక్క శాతం మాత్రమే మనకు అందుబాటులో ఉంటుందని, దానికోసమే మనము నిరంతరము పోరాటం చేసుకుంటామని, నేలపై పడే ప్రతి వాన చినుకును ఒడిసిపట్టి , ఇంకుడు గుంటలు, బోర్ల రీఛార్జ్ చాంబర్లు, పంట కుంటలు ద్వారా వర్షపునీటిని ఇంకింపచేసి భూగర్భ జలాల పరిరక్షణ కు ప్రజలందరూ కృషిచేయాలని జలము లేనిదే జీవము లేదని జనులంతా నీటి విలువ తెలుసుకుని సాగితే భవిష్యత్తులో నీటి కష్టాలు, కొరత ,జల గండాలకు చోటు ఉండదన్నారు. నీటి ప్రాధాన్యాన్ని గుర్తించిన పలు రాష్ట్ర ప్రభుత్వాలు చెరువుల పునరుద్దరణ, ఇంటింటా ఇంకుడు గుంతలు నిర్మాణం చేపట్టాయి అని, అయితే ప్రభుత్వాల చర్యలతో పాటు ప్రజల భాగస్వామ్యం తోడైతేనే మెరుగైన ఫలితాలు సద్యమవుతాయి అని అన్నారు. వాన నీటిని సేకరించటం నిల్వ చేసుకోవటం పై ప్రభుత్వాలు ప్రజలకు మరింతగా అవగాహన కల్పించాలని,అందరూ కలిసి పొదుపు,ఆదా,సమర్ధ వినియోగ సూత్రాలు పాటిస్తేనే నేటి, రేపటి తరానికి నీటి బరోసా లభిస్తుంది అన్నారు. మానవాళి తమ మనుగడ కోసం, తమ జీవన శైలినీ మార్చుకోవలసిన అవసరాన్ని గుర్తించాలని ప్రపంచ జలదినోత్సవ సందర్భంగా హిమనీనదుల సంరక్షణ కోసం అందరూ ప్రతిజ్ఞ చేయాలని అన్నారు. ఈ జల ప్రాముఖ్యతను గుర్తించిన గత తెలుగుదేశం ప్రభుత్వం 2014-2019 లో నాటి ముఖ్యమంత్రి ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దశ దిశ నిర్దేశంతో నీరు- ప్రగతి కార్యక్రమం లో భాగంగా ప్రైమరీ సెక్టార్ మిషన్ లో జలవనరుల శాఖ గ్రామీణాభివృద్ధి శాఖ, అటవీ శాఖ ల ద్వారా 18 వేల కోట్ల నిధులు కేటాయించి ప్రత్యేకంగా నీరు- చెట్టు లో చెరువుల పూడిక తీత, చెక్ డా ముల నిర్మాణం పంట కుంటల నిర్మాణం తదితర నీటి సంరక్షణ లు చేపట్టడం వల్ల రాష్ట్ర వ్యాప్తంగా 7 లక్షల ఎకరాల ఆయకట్టు అదనంగా స్థిరేకరించపడిందని 90 టి.ఎమ్.సి. ల భూగర్భ జలాలు అదనంగా అందుబాటు లోకి వచ్చాయని గుర్తు చేశారు. ప్రస్తుత ఎన్.డి.ఏ. ప్రభుత్వం లో కూడా బుడ్జెట్ లో నిధులు కేటాయించి వివిధ జల సంరక్షణ పనులకు కార్యాచరణ రూపొందించడం జరిగింది అని అన్నారు.

# త్వరలో అందరికీ న్యాయం జరుగుతుంది

**పవన్ కుమార్ గౌడ్, అనిల్ కుమార్ గౌడ్**

**పామిడి మార్చి 21 సూర్య న్యూస్** పట్టణం లో ఉన్నటువంటి టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ ఎం.హెచ్ లక్ష్మీనారాయణ గృహమునందు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలతో పార్టీలో కష్టపడిన



వారికి త్వరలో అందరికీ న్యాయం జరుగుతుంది ఎందుకంటే మంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ ఆదేశాల మేరకు ప్రతి ఒక్కరికి పార్టీలో కష్టపడిన వారికి న్యాయం జరిగేలా చూడాలని ఉద్దేశంతోనే ప్రతి ఒక ఎమ్మెల్యేకు మంత్రులకు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పార్టీ కోసం ఎంతోమంది విమానాలు పడి అందరూ కృషి చేశారు అందుకోసమే మీరందరికి న్యాయం చేయాలని తెలియజేసిన ఈ కార్యక్రమంలో ఐ టి డి పి జిల్లా అధ్యక్షుడు పులికొండ యాదవ్, పట్టణ కన్వీనర్ రామకృష్ణ, కురుమచంద్ర తదితరులు పాల్గొన్నారు.

## స్పెషల్ బ్రాంచ్ ఏఎస్ఐ లక్ష్మణ స్వామికి ఉత్తమ సేవా పథకం

**జగ్గయ్యపేట మార్చి22 సూర్య న్యూస్** జగ్గయ్యపేట డీఎస్పీ యూనిట్లో పనిచేస్తున్న అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ యలవర్తి లక్ష్మణ స్వామిని ఉగాది పర్వదినం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం



ఉత్తమ సేవా పథకం అవార్డుకు ఎంపిక చేసింది. ఆయన స్వస్థలం కృష్ణా జిల్లా కలిదిండి గ్రామం మంచితనం, కలుపుగోలుతనం, వృత్తిలో అంకితభావంతో ప్రసిద్ధులైన ఆయన, ప్రజలతో పాటు పోలీస్ శాఖలో సహచరులకూ ఆదర్శంగా నిలిచారు. ఆయన విధి పట్ల చూపిన నిబద్ధత, న్యాయపరమైన తపన ఆయనను పోలీస్ వ్యవస్థలో రోల్ మోడల్గా నిలబెట్టింది. అనేకమంది అభిమానుల్ని చేసింది. సంచలనాత్మక ఆయేషా మీరా హత్యకేసు ఛేదనలో ఆయన కీలకంగా వ్యవహరించారు. ఈ కేసు ద్వారా ఆయనలోని పరిశోధనాత్మక నైపుణ్యాలు మరియు నిర్భయత రాష్ట్ర వ్యాప్తంగా ప్రశంసలు పొందాయి. ఈ గౌరవానికి ఎంపిక కావడం పట్ల స్థానికులు, అధికారులు, శ్రేయోభిలాషులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## నీటిని పొదుపు చేయండి - రాబోయే తరాలకు జలాన్ని అందించండి

**ఆలూరు (రూరల్) మార్చి 22 సూర్య న్యూస్:** నీటిని పొదుపు చేసి రాబోయే తరానికి జలాన్ని అందించాలని డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె జ్ఞానేశ్వర్ అన్నారు. ఈ సందర్భంగా శనివారం



ప్రపంచ జల దినోత్సవం పురస్కరించుకొని స్థానిక డిగ్రీ కళాశాలలో ఆయన మాట్లాడుతూ ప్రపంచం నీటికోసం యుద్ధాలు చేసుకునే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు. మనకి కనిపించని దూరాల్లో ఉన్న మంచుకొండలే అసలు మన జీవానికి మూలమనీ,అవి కరిగిపోతే నీటి కొరతతో పాటు వరదల జీభత్సం ఎక్కువగా ఉంటుందని అన్నారు. అందుకే గ్లాసియర్ను రక్షించుకోవడం కన్నింటికంటే ముఖ్యమన్నారు. అందుకే ఈ ఏడాది ప్రపంచ నీటి దినోత్సవానికి "గ్లేసియర్ పరిరక్షణ" అనే థీమ్ ను ప్రభుత్వం ఇచ్చిందన్నారు. ఇది నిజానికి ఒక్క నినాదం కాదు, ప్రపంచానికి భారీ హెచ్చరిక అని అవి భూమికి ఊపిరిలాంటి మూలాలన్నారు. వాటిని కాపాడటమే జీవం కాపాడటానికి వేసే ముందడుగుగా ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ఆర్.సుశీల, కె.మాధవి,బి.లక్ష్మీ నరసమ్మ, బి.రాఘవేంద్ర,ఎ.ముద్దప్ప, భోధనేతర సిబ్బంది సీనియర్ అసిస్టెంట్ రోషన్,రికార్డ్ అసిసెంట్ జి.శేఖర్,ప్రణయ్, విద్యార్థినీ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం సేకరణలో రైతుల పట్ల ఎటువంటి వివక్ష చూపవద్దు

**విడవలూరు ధాన్య సేకరణ కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ...ప్రతి రైతుకు గిట్టుబాటు ధర కల్పించేందుకు కృషి చేస్తా**

**ధాన్య సేకరణకు సంబంధించిన ముఖ్యమంత్రి, పౌరసరఫరా శాఖా మంత్రుల దృష్టికి తెచ్చాను.**

**ధాన్యం రవాణా చేసుకునేందుకు లారీల కొరత లేకుండా చూడండి- ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి**







**విడవలూరు మార్చి 22 సూర్య న్యూస్** తెలుగుదేశం ప్రభుత్వం రైతులకు అండగా వుంటుందన్నారు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి విడవలూరు మండల కేంద్రంలోని ప్రాధమిక సహకార సంఘ ఆధ్వర్యంలో ధాన్య సేకరణ కేంద్రాన్ని ఆమె ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ధాన్యం అమ్ముకోవడంలో రైతులు ఎదుర్కుంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం ప్రకటించిన కనీస గిట్టుబాటు ధరగా 19 వేల 720 రూపాయలు అందుతున్నాయా లేదా అని వివరాలను రైతులను అడిగి తెలుసుకున్నారు. పెద్ద రైతుల నుంచి ధాన్య సేకరణకు మొగ్గు చూపుతున్న అధికారులు చిన్న, సన్నకారు రైతులను పట్టించుకోవడం లేదన్న రైతుల ఆవేదనపై స్పందించారు. ధాన్యం సేకరణలో రైతుల పట్ల ఎటువంటి వివక్ష చూపవద్దని అధికారులను ఆదేశించారు. ధాన్యం మిల్లులకు తరలించేందుకు లారీల కొరత గురించి రైతులు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి దృష్టికి తేవడంతో వెంటనే జాయింట్ కలెక్టర్తో ఫోన్లో మాట్లాడారు. ఇప్పటికే 32 మిల్లర్లతో ధాన్య సేకరణకు సంబంధించి ఒప్పందం కుదిరి వుందని అవసరమైతే ప్రకాశం, బాపట్ల పరిధిలోని మిల్లర్లను ధాన్య సేకరణ చేసేలా అధికారులు సమాయత్తం చేస్తున్నారన్నారు. రైతులకు న్యాయం చేసే దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, పౌరసరఫరాల శాఖా మంత్రి నాదెండ్ల మనోహర్ తో చర్చించిన విషయాన్ని రైతులకు వివరించారు. గిట్టుబాటు ధరపై సంతృప్తి వ్యక్తం చేసిన ఆమె ఎక్కడైనా అధికారులు సహకరించకపోతే తన దృష్టికి తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో పెన్నా డెల్టా ఛైర్మన్ జెట్టి రాజగోపాల్ రెడ్డి, టిడిపి నాయకులు చెముకుల కృష్ణ చైతన్య, బెజవాడ వంశీకృష్ణా రెడ్డి, పాశం శ్రీహరి రెడ్డి,అడపాల శ్రీధర్ రెడ్డి, మాతూరు శ్రీనివాసులు రెడ్డి, చెముకుల శ్రీనివాసులు, పురంధర్ రెడ్డి, ఆవులు వాసు,సత్తివోలు సత్యం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

# అగ్నికిఆహుతైన టీడీపీ కార్యకర్త



**రామపురం మార్చి 22 సూర్య న్యూస్:** మండలం లో నల్లగుట్టపల్లె గ్రామం బి సి కాలనికి చెందిన గంప చిన్న సుబ్బయ్య కుమారుడు గంప చిన్న సుబ్బయ్య పంట చెనుకి నిప్పు అంటుకున్న సందర్భంలో శుక్రవారం మధ్యాహ్నం అగ్గిని ఆర్పే ప్రయత్నంలో అగ్నికి ఆహుతై సజీవదహనం అయ్యాడు.

# ప్రత్యేకాధికారి అకస్మిక పర్యటన

**చౌడేపల్లి 22 మార్చి సూర్య న్యూస్:** ప్రభుత్వ సంక్షేమ పథకాలు సక్రమంగా అందించడానికి ప్రభుత్వం ప్రత్యేక అధికారులను నియమించినది.చౌడేపల్లి ప్రత్యేక



అధికారి నరేంద్ర కుమార్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఆర్.డబ్యూ.యస్),ఈ రోజు చౌడేపల్ని మండలం లోగల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,అంగన్ వాడి సెంటర్,మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల,సచివాలయం చారాల, గ్రామీణ వైద్యశాలచారాల, దుర్గ సముద్రం ,దాదేపల్లి అంగన్ వాడి సెంటర్లు,సాంఘిక సంక్షేమ వసతి గృహం చౌడేపల్లి ని సందర్శించడం జరిగింది.ఈ సందర్బంగా ఆయన విద్యార్థుల నైపుణ్యాభివృద్ధిని పరిశీలించడం,వాళ్ళతోసంభాషించడం,పాఠశాలలోఏవైనాసమస్యలున్నాయేమోఅడిగితెలుసుకున్నారు.ఈ కార్యక్రమం లో మండలఒ రిషత్ అభివృద్ధి అధికారిణి లీలా మాధురి,సిబ్బంది పాల్గొన్నారు.

## చల్లా బాబును కలసిన

# మైనారిటీ నాయకులు



**చౌడేపల్లి మార్చి 22సూర్య న్యూస్ :** పుంగనూరు నియోజక వర్గ ఇంచార్జ్ చల్లా రామచంద్రా రెడ్డి ని చౌడేపల్లి మండల కాగితి పంచాయతీ,పెద్దూరు కు చెందిన మైనారిటీ నాయకులు మర్యాద పూర్వకముగా కలిశారు.ఈ కార్యక్రమం లో వారివెంట బోయకొండ సుబ్బు పాల్గొన్నారు.ఈ సందర్బంగా చల్లా బాబు మైనారిటీ నాయకులతో ముచ్చటించి,ప్రభుత్వ సంక్షేమ ఫథకాలు అందరికీ అందుతున్నాయా అనే విషయం ఆరా తీశారు.మైనారిటీ నాయకులు రంజాన్ పండుగకు ఆయన్ను సాదరంగా ఆహ్వానించారు.


## వైసీపీ కార్యకర్త చాకలి ఆనంద్

# మాతృమూర్తి అశ్వతమ్మ మృతి

**అశ్వతమ్మ సదేహానికి నివాళులర్పించిన జడ్పిటిసి డి.సి**

**అశోక్,వైస్ ఎంపీపీ వెంకట నారాయణ రెడ్డి**

**సోమందేపల్లి మార్చి 22 సూర్య న్యూస్** మండల కేంద్రంలోని పాత ఊరు వైసీపీ కార్యకర్త చాకలి ఆనంద్, మాతృమూర్తి మరణించడం జరిగింది.విషయం తెలుసుకొన్న



సోమందేపల్లి మండల జడ్పిటిసి డి.సి అశోక్,చాకలి అస్వత్తమ్మ పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సోమందేపల్లి మండల మండల వైస్ ఎంపీపీ వెంకటనారాయణ రెడ్డి,పట్టణ కన్వీనర్ గోవిందమ్మ శ్రీనివాసులు, సోమందేపల్లి పట్టణ ఉపాధ్యక్షులు మాధన మంజునాథ్, వైసీపీ నాయకులు ట్రాక్టర్ శ్రీరాములు,ఆదిమూర్తి రాయల్, ఆదినారాయణ రెడ్డి, చంద్ర నాయక్, చాకలి రంగనాథ్,వైసీపీ నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# గుర్తుతెలియని మహిళ శవం

**ధర్మవరం మార్చి 22 సూర్య న్యూస్** రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో రేగాటిపల్లి గ్రామ శివారు నుండి కేతిరెడ్డి కాలనీ కి వెళ్ళు తారు రోడ్ కి ఎడమ వైపున రేగాటిపల్లి గ్రామానికి



చెందిన తిమ్మన్నగారి నాగిరెడ్డి బీడు పొలం లో గుర్తు తెలియని మహిళ తల గుండు చేయించుకొని ఉండి వయసు సుమారు 35-40 సంవత్సరాలు కల మృతదేహం గుర్తు పట్టలేని స్థితిలో పడి ఉండినది. మృతురాలు శరీరం పై చిలుకపచ్చ రంగులో లవ్ సింబల్ డిజైన్ లు కలిగిన పాచి రంగు చీర, పాచి కలరు జాకెట్, లైట్ పింక్ కలర్ లంగా, నల్లపూసల దండ, ఒక జత పింక్ రంగు చెప్పులు ఉండినవి. చీర కొంగు కు తాళం చెవులు ముడివేయబడి ఉండినది. మృతురాలి వివరాలు తెలిసినచో ఈ దిగువ తెలిపిన ఫోన్ నంబర్ కు ఫోన్ చేయవలసినదిగా తెల్పడమైనది. ధర్మవరం రూరల్ ఎస్సై : 944079

## వేములపాడు వి.కే.వెంకట్రామిరెడ్డి ద్వితీయ వర్ధంతి సందర్భంగా

# మెగా రక్త దాన శిబిరం

**రక్త దానం అనేది దరిదాపుగా ప్రాణ దానం లాంటిది వి.కే ప్రదీప్ రెడ్డి**

**యాడికి మార్చి 22 సూర్య న్యూస్** మండలంలోని వేములపాడు గ్రామంలో మార్చి 24వ తేదీ సోమవారం మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని , దివంగత వి.కే



వెంకట్రామిరెడ్డి ద్వితీయ వర్ధంతి సందర్భంగా ఏర్పాటు చేసినమెగా రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయండి అని సిపిఐ మండల కార్యదర్శి జూటూరు మహమ్మద్ రఫీ ఒక ప్రకటనలో తెలిపారు. ఇంకా ఆయన మాట్లాడుతూ ప్రతిరోజూ రక్తం అవసరం ఉండి ఎంతో మంది ఇబ్బందులకు గురౌతున్నారని, తలసేమియా, గర్భిణులు, ప్రమాదాల్లో గాయపడిన వారు రక్తం కోసం పాట్లు పడుతున్నారన్నారు. రక్తదానం చేయడం వల్ల ఎంతో మంది ప్రాణాలను కాపాడవచ్చని వీకే ప్రదీప్ రెడ్డి తెలిపారు.ఈ రక్తదాన కార్యక్రమానికి వి.కే అభిమానులు, సిపిఐ నాయకులు, కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు.

# డైరీ పార్లర్ ను ప్రారంభించిన ఎమ్మెల్సీ పర్వతరెడ్డి ,రంగా రెడ్డి

**నెల్లూరు మార్చి 22 సూర్య న్యూస్** నెల్లూరు చిన్న బజార్ సెంటర్ ఓల్డ్ ఏసీ మార్కెట్ కాంప్లెక్స్ లో నూతన డైరీ పార్లర్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగా రెడ్డి తో కలిసి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు సిటీ ఇంచార్జ్ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై కార్పొరేటర్ జయలక్ష్మి నూతన డైరీ పార్లర్ ను ప్రారంభించారు.ఈ సందర్భంగా పార్లర్ లో జరిగిన పూజా కార్యక్రమాల్లో పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి పాల్గొని డైరీ పార్లర్ వ్యాపారం దిగ్విజయంగా సాగాలని ఆకాంక్షించారు.ఈ సందర్బంగా అక్కడకు విచ్చేసిన వైసిపి నేతలను ప్రతి ఒక్కరిని పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి పేరుపేరునా పలకరించి వారితో ఆప్యాయంగా మాట్లాడారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు వేలూరు ఉమా మహేష్, ఉటుకూరు నాగార్జున, నీలి రాఘవరావు, కామాక్షి దేవి, గుంజి జయలక్ష్మి, వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు మజ్జిగ జయ కృష్ణారెడ్డి,



మాజీ ఏఎంసీ చైర్మన్ పెర్నెటి కోటేశ్వర రెడ్డి, యువజన విభాగం నాయకులు కిషన్, వైసిపి నాయకులు మహేష్ యాదవ్, బాలకృష్ణారెడ్డి, సింగంశెట్టి అశోక్, మీరా మొహిద్దీన్



స్థానిక వై సి పి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమ కోసమే రిసర్వేలు

**: తాసిల్దార్ శ్రీధర్ మూర్తి**


**పామిడి మార్చి 22 సూర్య న్యూస్** మండలంలో రిసర్వే గ్రామసభ కార్యక్రమం రిసర్వే ఫేజ్ 2 లో భాగంగా పామిడి మండలం నందు తదుపరి రీసర్వే కొరకు అక్కజంపల్లి మరియు




గజరాంపల్లి గ్రామాలు ఎంపిక చేయబడ్డాయి. అఃదులో భాగంగా శనివారం గజరాంపల్లి గ్రామం నందలి రైతులకు అవగాహన కొరకు స్థానిక శివాలయం నందు గ్రామసభ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అనంతపురం నుంచి అసిస్టెంట్ డైరెక్టర్, సర్వే మరియు ల్యాండ్ రికార్డ్స్, శ్రీ రూప్లా నాయక్ హాజరయ్యారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ రీ సర్వే కార్యక్రమం చేపట్టడం జరిగినదని, మొత్తం విస్తీర్ణం 2500 ఎకరాలుగా గల గజరాంపల్లి గ్రామం రీ సర్వే కొరకు ఎంపిక కాబడినదని, గ్రామస్తులందరూ పూర్తిస్థాయిలో సహకరించి తమ పొలాలను సర్వే చేయించుకొని నిర్ణీత సమయంలోగా గ్రామం నందు రి సర్వే 100% సంతృప్తికరంగా కంప్లీట్ అయ్యేటట్టు చూడవలసిందిగా రైతులకు విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా రైతులు రీసర్వే పట్ల తమకున్న సందేహాలను, అనుమానాలను అడిగి నివృత్తి చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రక్తదానం...నిలుపు ప్రాణం

**గుంతకల్లు మార్చి 22 సూర్య న్యూస్ :** మీరు ఎందరికో ఎన్నో బహుమతులు ఇచ్చి ఉంటారు కానీ ఎవరికైనా జీవితాన్ని బహుమతిగా ఇచ్చారా రక్తదానం అనేది నిజంగా ఒక




వ్యక్తి అవసరంలో ఉన్న ఇతరులకు ఇవ్వగల నిస్వార్థ బహుమతి. కేవలం 45-60 నిమిషాల్లో, అర్హత కలిగిన వ్యక్తి ఒక యూనిట్ రక్తాన్ని దానం చేయవచ్చు, దీనిని నాలుగు వ్యక్తిగత భాగాలుగా విభజించవచ్చు, ఇది బహుళ ప్రాణాలను కాపాడుతుంది. గుంతకల్లు పట్టణంలోని సాయి కృష్ణ హాస్పిటల్ నందు ఆరు సంవత్సరాల బాబు కు ఓ పాజిటివ్ రక్తం అవసరం కాగా గుంతకల్లు లెజెండ్ బ్లడ్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు రంజాన్ ని సంప్రదించగా రక్తదాత ఓ పాజిటివ్ తోసిఫ్ కి సమాచారం ఇవ్వగా వెంటనే స్పందించి రక్తదానం చేయడానికి గోపి బ్లడ్ బ్యాంకు కి వచ్చి రక్తదానం చేశాడు. రక్తదానం చేయడానికి వచ్చిన ఓ పాజిటివ్ తోసిఫ్ కి మా లెజెండ్ బ్లడ్ ఆర్గనైజేషన్ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈరోజుతో తోసిప్ ఐదో వసారి రక్తదానం చేశారు.

# ప్యాపిలిలో వడగండ్ల వాన




**ప్యాపిలి మార్చి 22 సూర్య న్యూస్ :** పట్టణంలో శనివారం భారీ వడగండ్ల వాన కురిసింది. గత వారం రోజులుగా అధిక ఉష్ణోగ్రతలు ఉన్న తరుణంలో ఒక్కసారిగా ఈదురు గాలులతో భారీ వర్షం పడడంతో ప్రజలు కాసింత ఉపశమనాన్ని పొందారు. పిల్లలు వానకు తడుస్తూ కేరింతలు కొట్టారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి సేవలో

# జనసేన నేత ఉదయభాను

**ఎన్టీఆర్ బ్యూరో మార్చి22 సూర్య న్యూస్** విజయవాడ బందరు రోడ్ ఏ కన్వెన్షన్ నందు రోటరీ మిడ్ టౌన్ విజయవాడ వారి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన కలియుగ దైవం



తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఉదయాస్తమాన సేవలో ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ రోటరీ క్లబ్ మిడ్ టౌన్ విజయవాడ వారు నగర వాసుల కోసం సాక్షాత్తు తిరుమలలో జరిగే విధంగా శ్రీవారి ఉదయాస్తమాన సేవలను కన్నులారా వీక్షించేందుకు తిరుచానూరు నుండి విచ్చేసిన వేద పండితులు తిరుమల తరహాలోనే అన్ని సేవలు, వేద పండితుల మంత్రోచ్ఛారణలు మంగళ వాయిద్యాలు నడుమ సుప్రభాత సేవతో పాటు స్వామివారి కల్యాణోత్సవాన్ని నేత్రపర్వంగా నిర్వహించడం సంతోషంగా ఉందని తెలిపారు.ఈ అవకాశాన్ని విజయవాడలోని శ్రీ వారి భక్తులు దర్శించి సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు,అలాగే ఈ బృహత్తరమైన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న రోటరీ మిడ్ టౌన్ వారికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామికవేత్త బొమ్మదేవర వెంకట సుబ్బారావు,,జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి,మండలి రాజేష్, జనసేన పార్టీ విజయవాడ ప్రచార కమిటీ ప్రధాన కార్యదర్శి తిరుపతి సురేష్,జనసేన పార్టీ పశ్చిమ నియోజకవర్గం నాయకులు రంజిత్, వీరమహిళ నాయకురాలు తిరుపతి అనూష, రోటరీ క్లబ్ ప్రతినిధులు గుడిపాటి కిషోర్,యడ్ల పార్థసారథి తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం విధానాలపై...

# మండిపడ్డ సమన్వయకర్త దీపిక

**హిందూపురం మార్చి 22 సూర్య న్యూస్** హాజ్ యాత్రపై కూటమి ప్రభుత్వం అవలంబిస్తున్న విదాలాలపై వై సి పి సమన్వయ కర్త దీపిక మండి పడ్డారు.ఈ సందర్భంగా దీపికమ్మ




శనివారం మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వంలో అనంతపురం ఉమ్మడి జిల్లాకు 2500 మందికి హాజ్ యాత్రకు అనుమతులు ఇస్తుంటే కూటమి ప్రభుత్వం ప్రస్తుతం 97 మందికి మాత్రమే హాజ్ యాత్రకు అనుమతినివ్వడం చంద్రబాబుకు మైనార్టీలపై ఉన్న కపట ప్రేమకు నిదర్శనమని అన్నారు.హజ్ యాత్రికులకు పడుతున్న అదనపు భారాన్ని రాష్ట్ర ప్రభుత్వం భరించేలా ఒకే ఒక్క రోజులో జీవో ఇచ్చిన ఘనత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిది యని గుర్తు చేసుకున్నారు.ఎన్నికల్లో ఈవీఎంలతో గెలిచిన తనకు ప్రజలతో పనేంటని మైనార్టీ సోదరులకు చంద్రబాబు అన్యాయం చేస్తున్నాడని హజ్ యాత్ర ఎంబర్ కేషన్ పాయింట్ ను రాష్ట్రంలో లేకుండా చేయాలని కూటమి ప్రభుత్వం చేస్తోంది దీన్ని వైసిపి తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వివిధ కార్యక్రమాలలో కేయుడిఎ చైర్మన్...

# టిడిపి ఇన్చార్జ్ రూపానంద రెడ్డి


**రైల్వే కోడూరు మార్చి 22 సూర్య న్యూస్:** పెనగలూరు మండలం అనంతంపల్లి గ్రామంలో బాధితుని



నివాసానికే వెళ్లి సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ చేసిన టీడీపీ పార్టీ ఇంచార్జ్ కెయుడిఏ చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి అనంతరం నీటి వనరుల సంరక్షణకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని ముక్కా రూపానంద రెడ్డి అన్నారు. అంతర్జాతీయ జల దినోత్సవం సందర్భంగా మార్చి 22, శనివారం నాడు పెనగలూరు మండలంలోని పొందలూరు గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో భాగంగా రైతులు పంట పొలాల్లో నిర్మించ తలపెట్టిన నీటి కుంటకు రైల్వేకోడూరు నియోజకవర్గ టీడీపీ పార్టీ ఇంఛార్జ్ చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి భూమిపూజ చేశారు



నీటికుంట భూమి పూజకు ముఖ్య అతిథిగా పాల్గొనేందుకు విచ్చేసిన ముక్కా రూపానందరెడ్డి కి స్థానిక కూటమి నాయకులు కార్యకర్తలు ప్రజలు ఆయనకు ఘనస్వాగతం పలికారు పెనగలూరు మండలం అనంతంపల్లి గ్రామానికి చెందిన కస్తూరి శ్రీదేవి కి సీఎం సహాయ నిధి కింద మంజూరైన 44,448 వేల రూపాయలను చెక్కు రూపంలో వారి నివాసానికి స్వయంగా వెళ్లి బాధితురాలికి అందజేసిన రైల్వేకోడూరు నియోజకవర్గ టీడీపీ పార్టీ ఇంఛార్జ్ కే యు డి ఎ చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి చేతుల మీదుగా అందజేయడం జరిగింది దారి మధ్య మార్గంలో స్కూల్



పిల్లలను చూసి కారు ఆపి వారి సమస్యలు అడిగి తెలుసుకుని విద్యాభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు ఈ కార్యక్రమంలో జనసేన రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర పిసిఎన్ బ్రదర్స్ పగడాల చంద్ర వెంకటేష్ మాజీ చిట్వేల్ మండల తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ బొప్పాయి గుండా నాయుడు రాజగుంట గుత్తి నరసింహ స్థానిక కూటమి నాయకులు కార్యకర్తలు గ్రామ రైతులు పాల్గొన్నారు.


సూర్య
ఆదివారం 23 మార్చి, 2025

### ఉప ముఖ్యమంత్రి వర్యుల ఆదేశాల మేరకు వికలాంగత్వంతో బాధపడుతున్న

# ముగ్గురు పిల్లలకు తక్షణ ఆర్థిక సహాయం

**ఒక్కొక్కరికి రూ.50 వేలు చొప్పున ఆర్థిక సహాయం అందచేసిన జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**

**కర్నూలు మార్చి 22 సూర్య న్యూస్ :** ఉప ముఖ్యమంత్రి వర్యుల ఆదేశాల మేరకు వికలాంగత్వంతో బాధపడుతున్న ముగ్గురు పిల్లలకు తక్షణ ఆర్థిక సహాయం అందచేశారు.. ఒక్కొక్కరికి రూ.50 వేలు చొప్పున ఆర్థిక సహాయం జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అందచేశారు. శనివారం ఓర్వకల్లు మండలంలోని పూడిచెర్ల గ్రామ పరిధిలో ఫారం పాండ్ నిర్మాణ పనులను ప్రారంభించి, బహిరంగ సభ నిర్వహించిన సమయంలో వికలాంగత్వంతో బాధపడుతున్న తమ పిల్లలను ఆదుకోవాలని, సాయం చేయాలని బాధిత కుటుంబాలు ఉపముఖ్య మంత్రికి





విన్నవించుకోగా, వారు వెంటనే స్పందించి, ఆర్థిక సహాయం చేయాలని జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా ను ఆదేశించారు.ఎమ్మిగనూరు మండలం, పరమాన్ దొడ్డి గ్రామ నివాసి గొల్ల లక్ష్మన్న, గొల్ల జయమ్మ దంపతుల కుమార్తె శ్రావణి పుట్టుకతో మానసిక వైకల్యంతో బాధ పడుతూ, 14 సంవత్సరాల వయస్సు వచ్చినా, మంచానికే పరిమితం అయి, బాలిక లో ఎదుగుదల లేక అనారోగ్యంతో ఉందని, చిన్న టీ కొట్టుతో జీవనం సాగిస్తున్నామని, ఆదుకోవాలని కోరి అర్జీ సమర్పించారు.ఓర్వకల్లు మండలం బైరాపురం గ్రామ నివాసి భాస్కర్, లక్ష్మి దంపతులకు ఉన్న నలుగురు పిల్లలలో జ్యోతి, చందు ఇద్దరూ పుట్టుకతో వికలాంగులని, ఆర్థిక సహాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు.ఈ రెండు కుటుంబాల పిల్లలను చూసి, చలించి, అనారోగ్యంతో ఉన్న పిల్లలను ఆదుకునేందుకు తక్షణ ఆర్థిక సహాయం చేయాలని ఉప ముఖ్యమంత్రి జిల్లా కలెక్టర్ ను ఆదేశించారు.. వారి ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ వెంటనే వారిని పిలిపించి ఒక్కొక్కరికి రూ. 50 వేల చొప్పున రెండు కుటుంబాలకు చెందిన ముగ్గురు పిల్లలకు చెక్కులను అందించారు.మా బాధలు విని వెంటనే ఆర్థిక సహాయాన్ని అందజేసిన ఉపముఖ్యమంత్రికి, జిల్లా కలెక్టర్ కు, రాష్ట్ర ప్రభుత్వానికి గొల్ల లక్ష్మన్న, భాస్కర్ దంపతులు కృతజ్ఞతలు తెలియజేశారు.

### ఫారం పాండ్ పనులకు భూమి పూజ చేసి పనులను

# ప్రారంభించిన ఉప ముఖ్యమంత్రి







**కర్నూలు మార్చి 22సూర్య న్యూస్ :** జిల్లా లోని ఓర్వకల్లు మండలం పూడిచెర్ల గ్రామం రైతు సూర రాజన్న కు చెందిన పొలంలో ఏర్పాటు చేయనున్న ఫారం పాండ్ పనులకు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. పూజా కార్యక్రమాన్ని నిర్వహించిన అనంతరం తలకు పాగా చుట్టి, గునపం తో మట్టిని త్రవ్వి, పారతో మట్టిని తీసి ఫారం పాండ్ పనులకు శ్రీకారం చుట్టారు.జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద రాష్ట్రవ్యాప్తంగా 1.55 లక్షల ఫార్మ్ పాండ్స్ లను నిర్మిస్తున్న సందర్భంగా కర్నూలు జిల్లాలో డిప్యూటీ సీఎం ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.. ఇందులో భాగంగా కర్నూలు జిల్లాలో 8500 ఫార్మ్ పాండ్స్ నిర్మించడం జరుగుతోంది..అక్కడే ఏర్పాటు చేసిన ఫోటో ప్రదర్శన ద్వారా ఫారం పాండ్ నిర్మాణ వివరాలను అధికారులు ఉప ముఖ్యమంత్రి కి వివరించారు ..అనంతరం ఇందుకు సంబంధించిన పైలాన్ ను ఉప ముఖ్యమంత్రి ఆవిష్కరించారు.

### ఐఏఎస్ అధికారులను అభినందించిన

# రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి

**కర్నూలు మార్చి 22సూర్య న్యూస్ :** జిల్లా లోని పర్యటన లో భాగంగా పూడిచెర్ల లో నిర్వహించిన బహిరంగ సభలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఐఏఎస్ అధికారులు శశి భూషణ్ కుమార్, కృష్ణ తేజ, రంజిత్ బాషా లను అభినందించారు..తమ ఆశయాలకనుగుణంగా పల్లె పండుగ, సీసీ రోడ్ల నిర్మాణం, ప్రస్తుతం ఫారం పాండ్ల నిర్మాణం వంటి ప్రభుత్వ కార్యక్రమాలు అమలు చేస్తున్నారని ప్రశంసించారు. పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి శశి భూషణ్ కుమార్ గురించి మాట్లాడుతూ భారతదేశం ఎంత గొప్పది, ఎంత



మమేకమైనది అనటానికిసీనియర్ ఐఏఎస్ అధికారి ముఖ్య కార్యదర్శి శశి భూషణ్ కుమార్ నిదర్శనం అని, బీహార్ లో పుట్టి, బీహార్ లో చదువుకొని ఆంధ్రప్రదేశ్ కి సేవలు చేస్తున్నారని ఉపముఖ్యమంత్రి వారిని ప్రశంసిస్తూ ధన్యవాదాలు తెలిపారు.ఆంధ్ర ప్రదేశ్ లో పుట్టి పెరిగి కేరళ రాష్ట్రంలో ఐఏఎస్ అధికారిగా పని చేస్తూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి సేవ చేయాలన్న ఉద్దేశ్యంతో పంచాయతీ రాజ్ కమిషనర్ గా పని చేస్తున్న ఐఏఎస్ అధికారి కృష్ణతేజ తన ఆశయాలకు అనుగుణంగా పని చేస్తున్నారని ఉప ముఖ్యమంత్రి ప్రశంసించారు.అదే విధంగా కర్నూలు జిల్లాలో సిసి రోడ్ల నిర్మాణంలో రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలిపారని డిప్యూటీ సీఎం కర్నూలు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా ను అభినందించారు.. పని చేసే అధికార యంత్రాంగం ఉన్నపుడే అభివృద్ధి సాధ్యం అని ఉప ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు.

# అక్రమ ఇసుక రవాణాను అరికట్టాలి

### మాఫియాకు సహకరిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలి

### స్థానిక అవసరాలకు ఉచితంగా ఇసుక ఇవ్వాలి...డిమాండ్ చేసిన మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు

**మణుగూరు మార్చి 22 సూర్య న్యూస్:** అధికార దాహంతో ఇసుక మాఫియా రోజు రోజుకు రెచ్చిపోతుందని మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు ఆరోపించారు. శనివారం పట్టణంలోని పూలమార్కెట్ సెంటర్ నుండి అంబేద్కర్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే రేగా మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని బూర్గంపాడు, కరకగూడెం, పినపాక, మణుగూరు, అశ్వాపురం మండలాల్లో కొందరు స్వార్ధపరులు అక్రమార్కుల చర్యల కారణంగా గోదావరి నది, వాగుల స్వరూపాన్ని కొల్పోతున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. దాన్ని అరికట్టాల్సిన అధికారులే పట్టనట్టు వ్యవహరించడం పలు అనుమానాలకు తావిస్తోందన్నారు. ముఖ్యంగా అక్రమ ఇసుక రవాణా ను అరికట్టాల్సిన రెవెన్యూ, పోలీసు శాఖ అధికారులే సహకరిస్తున్నారని ఆయన మండిపడ్డారు. మండల ప్రాంతాల్లో వాగులు వంకలు నుంచి పెద్ద ఎత్తున ఇసుక అక్రమ సాగుతున్నట్లు బహిరంగ ఆరోపణలు వస్తున్నాయన్నారు. గతంలో రాత్రివేళల్లో మాత్రమే కాకుండా, సొసైటీ ర్యాంపుల్లో కూడా అక్రమార్కులు అక్రమ రవాణా సాగిస్తున్నారని




ఆరోపించారు. బూర్గంపాడు, కరకగూడెం, పినపాక అశ్వాపురం మండలాల్లో అధికార పార్టీ నేతలు మరింత బరితెగించి ఉదయం వేళల్లోనే ట్రాక్టర్లను ఏర్పాటు చేసి ఇసుక తవ్వకాలు చేస్తున్న అధికారులు ఏమాత్రం పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. స్థానిక అవసరాల కోసం ఉచితంగా ఇసుకను సరఫరా చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఠంచనుగా అందుతున్న మామూళ్లతో అధికారులు అక్రమ ఇసుక రవాణా పై దృష్టి సారించడం లేదన్న ఆరోపణలు వస్తున్నాయన్నారు. అసలే అంతంత మాత్రంగా భూగర్భ జలాలు ఉండగా ఇసుక అక్రమ రవాణా కారణంగా భూగర్భ జలాలు మరింత అడుగంటిపోయే పరిస్థితులు నెలకొన్నాయన్నారు. సామాన్యులు ఇళ్ల నిర్మాణాలకు ఇసుక అవసరం వస్తే సవాలక్ష నిబంధనలు చెప్పే వారు అధికారులు, ఇసుక అక్రమ రవాణా దారుల విషయంలో మాత్రం నోరు మెదపకుండా చోద్యం చూస్తున్నారని దుయ్యబట్టారు. ఇప్పటికైనా అక్రమ రవాణా చేస్తున్న ఇసుక మాఫియా పై సంబంధిత అధికార యంత్రాంగం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి పోశం నరసింహారావు, బిఆర్ఎస్ నాయకులు కుర్రి నాగేశ్వరరావు, అడపా అప్పారావు, తాళ్లపల్లి యాదగిరి గౌడ్, వట్టం రాంబాబు, ముద్దంగుల కృష్ణ, కుంటా లక్ష్మణ్, రుద్ర వెంకట్, తాళ్లపల్లి రాహుల్ గౌడ్, షేక్ ఉద్దండు, జావేద్, నరసింహారావు, కలగూర శంకర్, తాత రమణ, తురక రామ కోటి, ముడివి వీరన్న నాయకులు, కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మహిళపై విచక్షణారహితంగా దాడి..!

**న్యాయం చేయాల్సిన పోలీసులు బాధితులను బెదిరింపులు..?**

**ఫిర్యాదు తీసుకొని రూరల్ పోలీసులు..?**

**జిల్లా ఎస్పీని కలుస్తామంటున్న బాధితులు.. మహిళ నీకు న్యాయం జరిగేనా...!**

**నెల్లూరు మార్చి 22సూర్య న్యూస్ :** ఎక్కడ స్త్రీలు పూజిస్తారు అక్కడ దేవతలు ఉంటారని సామెత నీరు కారుతుంది. పూజలు పక్కన పెడితే పూసాలు కదిలేలా దాడులు నిర్వహిస్తున్నారు.. అమ్మ పాలు తాగి అమ్మ రొమ్మును గుద్దినట్టు తయారైంది నేటి సమాజం.. తప్పు ఒకరిది నేరం ఒకరిది కానీ శిక్ష మరొకరికి అన్నట్టుగా పట్టణంలో ఇటీవల జరిగిన సంఘటన కళ్ళకు కట్టినట్టు అర్థమవుతుంది. వివరా





ల్లోకి వెళ్తే నెల్లూరు జిల్లా కావలి నియోజకవర్గం రూరల్ ప్రాంతమైన చెన్నాయి పాలెం లో క్యాసినో కోడిపందాలు, నిర్వహణలో పంపకాల మధ్య తేడాలు రావడంతో డైమండ్ డబ్బా బట్టబయలైంది.. చెన్నై పాలెం పంచాయితీ మజారా పాముగుంటపాలెం ఎస్సీ కాలనీ సమీపంలో భారీ కోడిపందాల స్థావరానికి తెర లేపారు క్యాసినో కోడిపందాలు డైమండ్ డబ్బా గుండా వంటివి ఒకే చోట ఏర్పాటు చేశారు. అంతా సవ్యంగా ఉంటే కోట్ల రూపాయలు చేతులు మారేవి కానీ నిర్వాహకుల పంపకాలలో తేడా వచ్చి నిర్వాహకు లలో ఒకరు ఉన్నతాధికారులకు సమాచారం ఇవ్వడంతో డామిడ్ కథ అడ్డం తిరిగింది.. ఈ విషయమై పోలీసులకు వైసీపీకి చెందిన వారు సమాచారం అందించి అంటారని అనుమానంతో సాయి రాములమ్మను అక్కడ స్థానిక టిడిపి నేతలు చావా బాధారు. వైసిపి కి చెందిన చావుటూరి శాంతమ్మ తుమ్మల సాయి రాములమ్మ అనువారికి గాయాలు కాగా కావలి ఏరియా ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతున్నారు. అయితే చావు టూరి శాంతమ్ వివరాలు అందిస్తూ గ్రామంలో కోడిపందాలు నిర్వహిస్తున్నారని ఆ నిర్వహణలో మేమే అడ్డుకున్నామని ఉద్దేశంతో టిడిపికి సంబంధించిన పరుచు సురేష్, మర్రి రవి, అరగల కృష్ణ ,బాలయ్య, పవన్, ఉట్టకాల వెంకటేశ్వర్లు, బ్రహ్మ తేజ, శ్రీను, అనువారు మూకమూడిగా తమ కుటుంబాలపై దాడి చేశారని తెలిపారు. అయితే అడ్డం వెళ్ళినందుకు తనపైన సాయి బాలాజీ, రాములమ్మ లను కూడా విచక్షణారహితంగా కొట్టారన్నారు. తన రెండు చేతులను మెలితిప్పి ఇరిచి వేశారని చెప్పారు. వదలమని ఎంత బతిమిలాడినా వదలలేదని తను తను రక్షించుకోవడానికి ఎంత ప్రయత్నం చేసిన అడ్డొచ్చిన వారిని తన్నుకుంటూ వెళ్లారని ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతున్న ఆమె కన్నీటి పర్యంతమయ్యారు... ఈ విషయమై కావలి రూరల్ పోలీసులకు ఫిర్యాదు ఇచ్చేందుకు వెళితే పోలీసులు కేసు లేదు ఏమి లేదు వెళ్లిపోండి ఇక్కడి నుంచి అంటూ తమను బెదిరించారని వాపోయింది... మాపై దాడి చేసిన వారు కేసు ఇస్తే వెంటనే కేసు తీసుకొని మా పైన కేసులు కట్టారని ఆవేదన వ్యక్తం చేసింది ఇక పోలీసుల పైన నమ్మకం లేదని జిల్లా ఎస్పీ ని కలిసి తమ ఆవేదాన్ని చెప్పుకుంటామంటూ ఆమె ఆమె కుటుంబ సభ్యులు మీడియాకు వివరించారు.

### బుర్రిలంక గ్రామంలో ఏకలవ్య

# విగ్రహ ఆవిష్కరణ

**రాజమహేంద్రవరం (సిటీ) మార్చి 22 సూర్య న్యూస్:** ఆంధ్ర ప్రదేశ్ ఎరుకల సంక్షేమ సంఘం నుండి. కడియం మండలం బుర్రిలంక గ్రామంలో శుక్రవారం ఏకలవ్య విగ్రహ






ఆవిష్కరణ జిల్లా ప్రెసిడెంట్ మానుపాటి రామకృష్ణ మరియు బుర్రిలంక గ్రామ ప్రెసిడెంట్ (ఎరుకల సంక్షేమ సంఘం) ఎలుబుడి వెంకటేశ్వర్లు జిల్లా క్రమశిక్షణ కమిటీ అధ్యక్షు వలపు ప్రసాద్ మానుపాటివెంకటేశ్వర్లు ఈ కార్యక్రమంలో బుర్రిలంక గ్రామ పెద్దలు గట్టి సుబ్బారావు జనసేన, వార రాము జనసేన, గాద వీర్రాజు జనసేన, మార్గాన్ని ఏడుకొండలు జనసేన, బండి నాగమణి తెలుగుదేశం పార్టీ నుంచి పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య విశిష్ట అతిథులుగా విగ్రహ ఆవిష్కరణ చేసిన వారు కొండారెడ్డి నరహరి వరప్రసాద్ విజయవాడ ప్రముఖ టిడిపి నాయకులు , మరియు జ్యోతి కుమారి మేడం డి టి డబ్ల్యూ (గిరిజన సంక్షేమ శాఖ) ఈ కార్యక్రమంలో గిరిజన అభివృద్ధి కోసం గిరిజనుల యొక్క ఐక్యత కోసం మాట్లాడడం జరిగినది అదేవిధంగా ఏకల వినియోగ జననం పట్టుదల కోసం కూడా పలువురు ప్రశంసించారు.

### ఎండను సైతం లెక్కచేయకుండా....

# భారీగా తరలివచ్చిన వెంకన్న భక్తులు

**పోగొట్టుకున్న నగదు అందజేసిన పోలీస్ కానిస్టేబుల్**

**శనివారం పెరుగుతున్న భక్తుల దృష్టిలో ఉంచుకొని ప్రత్యేక ఏర్పాట్లు నల్లం సూర్యచక్రధర్ డిప్యూటీ కమిషనర్**







**ఆత్రేయపురం మార్చి 21 సూర్య న్యూస్ :** ఎండలు సైతం లెక్కచేయకుండా భక్తులు భారీగా వాడపల్లి తరలివొస్తున్నారు. కోనసీమ తిరుమల తిరుపతి గా ప్రసిద్ధిగాంచిన వాడపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయానికి శనివారం భక్తులు భారీ సంఖ్యలో 50 వేల నుండి 70 వేల వరుకు తరలివచ్చారు. ఏడు శనివారాలు ఏడు ప్రదక్షిణాలు చేస్తే చాలు కోరిన కోర్కెలు తీరుతాయని భక్తుల నమ్ముతూ ఉంటారు. ఇలాంటి అద్భుత ఆలయానికి శనివారం భక్తులు భారీగా పెరుగుతూ వస్తున్నారు. ఆలయ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు నిర్వహిస్తున్నారు. తెల్లవారు జామున 3 గంటల నుండి భక్తులు భారీగా తరలివచ్చారు. ఆలయ అర్చక స్వాములు వేదమంత్రాలతో వెంకటేశ్వర స్వామిని మేలుకొలుపి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం ఆరతులు ఇచ్చి భక్తులకు స్వామివారి దర్శన భాగ్యం కలిగించారు. అలాగే ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధరావు మాట్లాడుతూ వేసవికాలం కాబట్టి స్వామివారిని దర్శించుకోవడానికి వస్తున్న భక్తులు రద్దీ దృష్టిలో ఉంచుకుని సమయపాలన పాటించి వేంకటేశ్వర స్వామి ని దర్శించుకోవాలని, కోరారు. అలాగే ఆలయంలో భక్తులకు కూలర్లను ఏర్పాటు చేశామన్నారు. చల్లని మజ్జిగ, మంచినీళ్లు భక్తులకు అందజేశామన్నారు. ఆలయం చుట్టూ ఏడు ప్రదర్శనాలు చేసే విషయంలో ఎండల తీవ్రత చూసుకొని చంటి పిల్లల తల్లులు, వృద్ధులు వికలాంగులు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. దొంగల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అలాగే వచ్చే నెల జరగబోయే వెంకటేశ్వర స్వామి వార్షికోత్సవాలకు ప్రత్యేక ఏర్పాట్లు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.అలాగే రావులపాలెం రూరల్ పర్యవేక్షణలో ఆత్రేయపురం ఎస్ఐ రాము వారి బందోబస్తుతో ఎప్పటికప్పుడు ఆలయ పరిసరాల్లో తిరుగుతూ దొంగల మీద ప్రత్యేకంగా నిఘా పెట్టారు. ఒక భక్తురాలు పోగొట్టుకున్న పర్సును వెతికి పోలీసులు అందజేశారు. కొత్తపేట డిఎస్పి సుంకర మురళి దేవస్థానంలో పర్యవేక్షించి భద్రత ఏర్పాట్లపై సిఐ విద్యాసాగర్ ని అడిగి తెలుసుకున్నారు. వారు మాట్లాడుతూ దొంగల పట్ల భక్తులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని నగదు విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అలాగే అపరిచితుల పట్ల ప్రత్యేకనగా పెట్టామన్నారు.